ఆదివారం
గత వారం రోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్

: fb.com/vaartha Digital

Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-4-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 75 పేజీలు: 10+4 వెల: 6.50

పంట నష్టంతో ఇరువురు రైతుల ఆత్మహత్య 2


4 నెలల్లో 85 వేల వీసాలు జారీ చేసిన చైనా 5

## సుప్రీం తదుపరి చీఫ్ జస్టిస్‌గా బిఆర్ గవాయి



### సిఫారసు చేసిన సిజెఐ సంజీవ్ ఖన్నా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి దేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రధాన న్యాయమూర్తిగా నియమితులవుతున్నారు. ప్రస్తుత న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా పదవీకాలం వచ్చేనెల 13వ తేదీతో పూర్తి కావస్తుండటంతో బిఆర్‌గవాయిపేరును ఖన్నా ప్రభుత్వానికి సిఫారసుచేసారు. దీనితో దేశ అత్యున్నత న్యాయస్థానానికి రెండవ దళిత ప్రధాన న్యాయమూర్తిగా గవాయి నియమితులవుతున్నారు. 1960 నవంబరు 24వ తేదీ జన్మించిన జస్టిస్ గవాయి కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉన్న కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి రామకృష్ణ సూర్యభాన్ గవాయి అంబేద్కర్‌భావజాలం >>2



## లక్షకు చేరువలో పసిడి..

10 గ్రాముల బంగారం రూ.98,100

రూ.1650 పెరుగుదల

సరికొత్త రికార్డ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** అంతర్జాతీయంగా బంగారానికి రోజురోజుకూ డిమాండ్ పెరుగుతోంది. అమెరికా చైనాలమధ్య వాణిజ్యయుద్ధం పతాకస్థాయికి చేరడంతో సురక్షిత పెట్టుబడిమార్గంగా బంగారాన్ని ఎంచుకుంటున్నారు. పెట్టుబడులు బులియన్‌రంగంలో పెరుగుతుండటంతో బంగారం ధరలకు రెక్కలు విచ్చుకున్నాయి. అంతర్జాతీయ ధరను అనుసరించి దేశీయంగాను దీని ధరకు రెక్కలు వస్తున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల మేలిమి పసిడి ఒక్కరోజులోనే రూ.1650 మేర పెరిగి 98,100 వరకూ చేరుకుంది. 99.5శాతం స్వచ్ఛత కలిగిన పసిడిసైతం రూ. 1650 మేర పెరిగి రూ.97,650కి చేరింది. బధవారం హైదరాబాద్ బులియన్ >>2



# సిఎస్ సహా అధికారులు జైలుకే!



### 100 ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలి

### సెలవుల్లో బుల్డోజర్లు దింపాల్సిన అవసరం ఏంటీ?

### తెలంగాణ సర్కార్‌పై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం

**తదుపరి విచారణ మే 15కు వాయిదా, అప్పటి వరకు స్టేటస్ కో**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్.ఏప్రిల్16:** కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. చెట్ల నరికివేతపై రేవంత్ సర్కార్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్లు కొట్టేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. సీఎస్‌ను కాపాడాలని అనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధ స్తారో చెప్పాలన్నారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక సిద్ధం చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు. అప్పటి వరకు స్టేటస్‌కోను విధించారు. కంచ గచ్చిబౌలి భూముల అంశంపై జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. చెట్లు కొట్టేసి ముందు అనుమతులు తీసుకున్నారా లేదా స్పష్టంగా చెప్పాలని విచారణలో జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారో లేదో చెప్పాలన్నారు. అయితే అనుమతులతోనే ఆ భూముల్లో జామాయిల్ తరహా చెట్లు, పొదలను తొలగించినట్లు ప్రభుత్వం తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి కోర్టుకు >>2

## నేటి నుంచి పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులు

### భూ సమస్యలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి: మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, ఏప్రిల్ 16 ,ప్రభాతవార్త:** భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా భూభారతి చట్టాన్నితీసుకు వచ్చామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడు తుందన్నారు. భూభారతి అవగాహన >>2

## జపాన్‌లో సిఎం బిజీబిజీ

### టోక్యో ఎయిర్‌పోర్ట్‌లో రేవంత్ బృందానికి ఘనస్వాగతం

### జపాన్‌లోని ఇండియన్ అంబాసిడర్‌తో విందు సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్.ఏప్రిల్16:** ఎనిమిది రోజుల పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ చేరుకున్నారు. మంగళవారం రాత్రి బెంగళూరు నుంచి బయలు దేరిన బృందం బుధవారం మధ్యాహ్నం టోక్యో ఎయిర్‌పోర్ట్‌లో దిగారు. విమానాశ్రయంలో అక్కడి అధికారులు ఆయనకు సాదరపూర్వక స్వాగతం పలికారు. కాగా ఆయన పర్యటన ఈ నెల 22 వరకు కొనసాగనుంది. ఈ పర్యటనలో భాగంగా టోక్యో, మోంట్ ఫుజి, ఒసాకా, >>2



టోక్యోలో ఇండియన్ అంబాసిడర్‌తో భేటీ అయిన సిఎం రేవంత్



## శాటిలైట్‌తో టోల్‌చార్జీలు!

### ఉపగ్రహాలతో నంబర్ ప్లేట్ ట్రాక్ చేస్తూ 'టోల్' వసూలు

**కొత్తవాహనాలకు రూ.30 వేలకు లైఫ్‌టైమ్ టోల్ పాస్‌లకు కసరత్తులు**

**రూ.3వేల ఫాస్ట్‌ట్యాగ్‌లతో వార్షిక పాస్‌లు**

**హైదరాబాద్,ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** టోల్ ప్లాజాల వద్ద రద్దీ, ప్రయాణ ఆటంకాలు లేకుండా దేశవ్యాప్తంగా తక్కువ ఆర్థిక భారంతో సులభతరంగా ప్రయాణించడానికి శాటిలైట్‌తో వెహికిల్ నెంబర్ ప్లేట్ ట్రాక్ చేసి టోల్ >>2

సీనియర్ ఐఎఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌కు పోలీసుల నోటీసులు 2





2008 హర్యానా భూ ఒప్పందంలో మనీలాండరింగ్ కేసులో విచారణ కోసం బుధవారం ఢిల్లీలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయానికి వచ్చిన వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా

## చీఫ్ జస్టిస్‌గా బిఆర్ గవాయి

>> ఉన్న రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు. మహారాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేసారు.1964 నుంచి 1998 వరకూ కూడా ఆయన ఆర్‌పిఐనుంచి లోక్‌సభకుఅమరావతి నియోజకవర్గంనుంచి ఎన్నికయ్యారు. బీహార్; సిక్కిం, కేరళ రాష్ట్రాల గవర్నర్‌గా కూడా పనిచేసారు. 2011లో కాంగ్రెస్ ఆధ్వర్యంలోనియుపిఎ అధికారంలోకి వచినపుడు. ఆయన సోదరుడు డాక్టర్ రాజేంద్ర గవాయి కూడా 2009లో రామ్‌దాస్ అఠవాలేతో కలిసి పనిచేసారు. అయితే ఇద్దరిమధ్య తేడాలు రావడంతో గవాయి కూటమి ఒకటి తెరపైకి వచ్చింది. కాంగ్రెస్‌తో పొత్తులు కుదుర్చుకుంది. ఇక జస్టిస్ గవాయి వరంగామాస్తే 1985లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. మహారాష్ట్రప్రభుత్వానికి ప్రభుత్వ ప్లీడర్‌గాకూడాపనిచేసారు. 2003 నవంబరు 14వ తేదీ బాంబే హైకోర్టు జడ్జిగా నియమితులయ్యారు.

16 ఏళ్లపాటు జడ్జిగా పనిచేసిన తర్వాత సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందారు. ఆయన పేరును అనాటిసిజెఐ రంజన్ గగోయ్ ఆధ్వర్యంలోని కొల్లీజియం 2019లో ప్రతిపాదించారు. ఇపుడు కొత్తగాసిజెఐగా బాధ్యతలుస్వీకరించే గవాయి మే 14నుంచి 2025 నవంబరు 24వరకూ మాత్రమే పనిచేస్తారు. తన పదవీకాలంలో జస్టిస్ గవాయి కీలకమైన తీర్పులు వెలువరించారు. రాజ్యాంగధర్మాసనంలో కూడా ప్రాతినిధ్యంవహించారు. 370వ అధికరణం రద్దు, జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దు వంటి వాటి తీర్పుల్లో భాగస్వామి అయ్యారు. 2023లో ఈడీ డైరెక్టర్ సంజయ్‌కుమార్‌మిశ్రాకు మూడోసారి పొడిగింపుపై ఇచ్చిన తీర్పు సలచలనం అయింది. 2023 జులై 31వ తేదీనాటికి దిగిపోవాలని ఖచ్చితమైన ఉత్తర్వులు జారీచేసారు. అలాగే పెద్దనోట్ల రద్దుపైనా దాఖలయిన తీర్పుఅప్పట్లో సంచలనం కలిగించింది.

## జపాన్‌లో సిఎం బిజీబిజీ

>> హిరోషిమాలో పర్యటించనున్నారు. ఇక ఈ పర్యటనలో ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో 2025లో పెవిలియన్‌ను ప్రారంభిస్తారు. ఈ ఎక్స్‌పోలో రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం, సాంకేతిక సహకారాన్ని పెంపొందించడం ప్రధాన లక్ష్యం. ఈ పర్యటన ఫలితాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ సందర్భంగా రేవంత్ బృందం వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక వేత్తలతో భేటి కానుంది. వారికి తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వ పరంగా ఇస్తున్న పలు రాయితీలను వివరించనున్నారు. కాగా, సాయంత్రం సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ డెలిగేషన్‌కు జపాన్‌లోని ఇండియన్ అంబాసిడర్ షిబూ జార్జ్ విందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డితో పాటు డిఎంకె ఎంపీ కనిమొలి కరుణానిధి, కాంగ్రెస్ ఎంపీ కె.రఘువీర్‌రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి,ప్రస్తుత ఎంపీ నెపోలియన్, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. టోక్యోలోని వంద సంవత్సరాల క్రితం నాటి భారత్ భవన్‌లో ఈ విందు ఏర్పాటు చేశారు.

## ఎమ్మెల్సీగా దాసోజు శ్రవణ్ ప్రమాణ స్వీకారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్.ఏప్రిల్16:** తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన దాసోజు శ్రవణ్‌తో శాసన మండలిలోని తన ఛాంబర్‌లో ప్రమాణస్వీకారం చేయించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్,బిఆర్‌యస్ పార్టీ నేతలు కేటీఆర్, హారీష్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, మహమూద్ అలీ, నిరంజన్ రెడ్డి, తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా.వి.నరసింహాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన తర్వాత దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడారు. పద్దెనిమిది యేండ్లు రాజకీయ కార్యకర్తగా ఉన్నా,ఎమ్మెల్సీగా అవకాశమిచ్చి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాకు రాజకీయ పునర్జన్మ ఇచ్చారని తెలిపారు.

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హారీష్‌రావు,ఎమ్మెల్సీ కవితలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీగా నాకు దక్కిన ఈ అవకాశాన్ని కేసీఆర్ మూడో సారి సీఎం అయ్యేందుకు వినియోగిస్తానని ప్రకటించారు. అంతకు ముందు గన్ పార్కు వద్దకు చేరుకున్న ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్... మాజీ మంత్రి టి.హారీష్ రావు,ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్,యాదవ రెడ్డి,ఎమ్మెల్యే ముఠా గోపాల్,పలువురు బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు.

## ఎస్‌ఎల్‌బిసి దుర్ఘటనపై సాంకేతిక కమిటీ

**హైదరాబాద్, ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం ప్రమాదంలో చనిపోయిన ఆరుగురు కార్మికుల దేహాలను వెలికితీసేందుకు ప్రత్యేకంగా ఒక సాంకేతిక నిపుణుల కమిటిని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది.శ్రీశైలం ఎడమగట్టు సొరంగంలో14వ కి.మి వద్ద భూమిపొరల్లో జాలు రావడంతో ఫిబ్రవరి 22న సొరంగం కుప్పకూలిపోయింది. దీనితో బురుదతో కూడిన వరద వెల్లువెత్తడంతో దాదాపు 200మీటర్లు సొరంగం తవ్వే బోర్‌వెల్ మిషన్ కూడా వెనక్కి నెట్టివేయబడింది. కార్మికులు అత్యధికభాగం సురక్షితంగా బయటకు వచ్చినా ఎనిమిది మంది మాత్రం అందులో చిక్కుకు పోయారు.తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్‌డిఎంఎ, ఎన్‌డిఆర్‌ఎఫ్,ఎన్‌హెచ్‌ఐడిసిఎల్, భారత సైన్యం,బిఆర్‌వో సాంకేతిక బృందం,జిఎస్‌ఐ,ఎన్ఆర్‌ఎస్‌ఏ ఎన్‌జిఆర్‌ఐ నేషనల్ సెంటర్ సెస్మిలాజీ సంస్థలతో సమన్వయం చేసుకొని రక్షకచర్యలు చేపట్టారు.

55రోజులుగా శ్రమిస్తున్నా ఇప్పటికి రెండు మృతదేహాలను సొరంగం నుంచి స్వాధీనం చేసుకొని బంధువులకు అప్పగించారు. మరో ఆరుగురు ఇంకా టన్నెల్‌లోనే చిక్కుకొని పోయారు. తెలంగాణ ప్రభుత్వం వెయ్యిటన్నుల బరువుకలిగిన టన్నెల బోరింగ్ మిషన్ విడిభాగాలుగా విడగొట్టి 800టన్నుల బరువుకలిగిన మెటిరియల్ ఇప్పటి వరకు సొరంగం నుంచి బయటకు తెచ్చారు.12వందల క్యూబిక్‌మీటర్ల శిథిలాలను కూడా సొరంగం నుంచి తొలగించి బయటకు పంపారు.ప్రస్తుతం ప్రమాదం జరిగిన 50 మీటర్లలో 20మీటర్లు అత్యంత ప్రమాదకరంగా ఉందని జిఎస్‌ఐ మార్చి 8న హెచ్చరించింది. దీనితో రెస్క్యూ ఆపరేషన్ చేయడానికి ఎన్‌డిఆర్‌ఎఫ్ 10వ బెటాలియన్ ఆంధ్రప్రదేశ్ కమాండెంట్, సిఎస్‌ఐఆర్ డైరెక్టర్ నేషనల్ జియో ఫిజికల్ రిసెర్చ్, జిఎస్‌ఐ డిప్యూటీ డైరెక్టర్,ఎన్‌సిఎస్‌డైరెక్టర్ బిఆర్‌ఓ కల్నల్ పరీక్షత్ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ తెలంగాణ, తెలంగాణ డిజాస్టర్,ఫైర్ డిజి, అడిషనల్‌డిజి సిడివో సిఇ, నాగర్‌కర్నూల్ కలెక్టర్,ఎస్‌ఎల్‌బిసి సిఇ,సొరంగ ఇతర నిష్ణాతుడిని కలిపి 12 మందితో కమిటీని ఏర్పాటు చేసింది.దీనికి గాను బుధవారం జివోఎంఎస్‌నెంబర్20ని ప్రభుత్వం విడుదలచేసింది.

## పంట నష్టంతో ఇరువురు రైతుల ఆత్మహత్య

**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** పంటలు సాగు కోసం తెచ్చిన అప్పులు తీరే మార్గం కనిపించక రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఇరువురు రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. రాష్ట్రంలోని భూపాలపల్లి, సిద్దిపేట జిల్లాల్లో ఈ సంఘటనలు చోటుచేసుకున్నాయి. భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలం జగ్గయ్యపేటకు చెందిన బోలవేని రాజయ్య (55) తనకున్న మూడెకరాల్లో పత్తి, మక్కజొన్న సాగు చేశారు. పంట పెట్టుబడి కోసం అప్పులు చేశారు. ఈ ఏడాది సరిగా పంటలు పండక, పండిన పంటకు సరైన గిట్టుబాటు ధర దక్కలేదు. దీంతోపాటు యాసంగిలో సాగునీరు అందక పంటలు ఎండిపోయాయి. పంట కోసం తెచ్చిన సుమారు రూ.5 లక్షలకుపైగా అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఇంట్లో పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. అలాగే సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం పోతారం(జె) గ్రామ పరిధిలోని తుర్కవానికుంటకు చెందిన రైతు బోడ శ్రీనివాస్‌రెడ్డి (40) గతంలో దుబాయ్‌కి వెళ్లి తిరిగి స్వగ్రామం వచ్చి వ్యవసాయం చేసుకుంటున్నారు. తనకున్న ఐదెకరాల్లో ఇటీవల నాలుగు బోర్లు వేసినా చుక్క నీరు రాలేదు. దీనికితోడు నీరందక వేసిన పంట ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. తిరిగి మళ్లీ దుబాయ్ వెళ్లేందుకు సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలానికి చెందిన ఓ ఏజెంట్‌కు రూ. 4 లక్షలు ఇచ్చారు. సదరు వ్యక్తి దుబాయ్‌కి పంపించకుండా కాలయాపన చేశాడు. చివరికి గల్ఫ్ ఏజెంట్ చేతిలో మోసపోయానని గ్రహించిన శ్రీనివాస్‌రెడ్డికి అప్పటికే సాగు కోసం చేసిన అప్పులతో పాటు సుమారు రూ. 15 లక్షల వరకు ఉన్న రుణ భారం భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్టు సూసైడ్ నోట్ రాసి బలవన్మరణానికి పాల్పడ్డారు.

## లక్షకు చేరువలో పసిడి..

>> మార్కెట్‌లో పదిగ్రాముల పసిడి ధరలు రూ.97,700రూపాయలుకాగా వెండిధరలు సైతం కిలోకు ఒక్కరోజులో రూ.1900 పెరిగి రూ.99,400కి చేరాయి. ముందురోజు కిలో వెండి రూ.97,500వద్ద ముగిసింది. అంతర్జాతీయంగాచూస్తేఇంట్రాడేలో గరిష్టంగా ఔన్స్ 3318 డాలర్లవద్ద గరిష్టాన్ని తాకింది. ప్రస్తుతం 3296డాలర్ల వద్ద కొనసాగుతోంది. అమెరికాచైనాలమధ్య ఇటీవలికాలంలో సుంకాలపరంగా తీవ్రస్థాయిలో ఘర్షణలు చెలరేగుతున్నాయి. పరస్పరం టారిఫ్‌లు విదించుకోవడంతో పాటు ఎగుమతుల పరంగాను ఆంక్షలు విధించుకుంటున్నాయి. ఈ అనిశ్చితులు కొనసాగుతున్నంతవరకూ బంగారానికి డిమాండ్ కొనసాగుతుందని అనలిస్టులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు డాలర్ సూచీ బలహీనపడటం, ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లు తగ్గించవచ్చన్న అంచనాలుసైతం బంగారంధరలు పెరగడానికి కారణమని పేర్కొంటున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 17-04-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.చవితి మ.3.21
అనూరాధ తె.5.55
వర్జ్యం మ.12.05-మ.1.50
దు.ఉ.10.03-10.53, 2) మ.3.04-3.54
శుభసమయం : ఉ.7.48-8.40
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు వుంటాయి. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**వృషభం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. పనులు నిదానంగా సాగుతాయి.

**మిథునం:** కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**కర్కాటకం:** ఆర్థిక ఇబ్బంది ఎదురై చికాకులు పెడతాయి. ప్రయోగాలలో తొందరపాటువద్దు.

**సింహం:** అనుకోని అతిధుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. రుణాలు తీరతాయి.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యల నుండి గట్టెక్కుతారు. భూవివాదాలు తీరి లబ్ధిపొందుతారు. ధనలాభం.

**తుల :** పాత మిత్రుల నుండి శుభవార్తలు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఖర్చులు పెరుగుతాయి. వాహనయోగం.

**ధనుస్సు:** అనుకోని అవకాశాలు లభిస్తాయి.వీటిని సద్వినియోగం చేసుకోండి. సన్నిహితుల నుండి శుభవార్తలు.

**మకరం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. విలువైన పత్రాలు జాగ్రత్త.

**కుంభం :** కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు. అనుకోని విధంగా ధన, వస్తు లాభాలు పొందుతారు.

**మీనం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# శ్రవణ్ రావును మరోసారి విచారించిన సిట్

## ఫోన్ ట్యాపింగ్ కేసు:

**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరవ నిందితుడుగా వున్న మీడియా అధినేత శ్రవణ్ రావును నాలుగవ సారి సిట్ అధికారుల ఎదుట హాజరయ్యారు. ఇంతకు ముందు మూడుసార్లు శ్రవణ్ రావును విచారించిన సిట్ అధికారులు బుధవారం ఐదున్నర గంటల పాటు విచా రించారు. జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో ఫోన్ ట్యాపింగ్ కేసును విచారించే నిమిత్తం ఏర్పాటైన సిట్ కార్యాలయంలో శ్రవణ్ రావు విచారణ జరిగింది. మధ్యాహ్నం 12 గంటల సమయంలో మొదలైన విచారణ ఐదున్నర గంటల వరకు సాగింది. గత ఏడాది (2024) మార్చి నెలలో వెలుగు చూసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి ము ద్దాయిగా నాటి ఎస్‌ఐబి బాస్ ప్రభాకర్ రావు వుండడం తెలిసిందే. ప్రభాకర్ రావుతో పాటు ఆరవ ముద్దాయిగా వున్న శ్రవణ్ రావు ఈ కేసు వెలుగు చూడక ముందే గత ఏడాది ఫిబ్రవరి నెలలో అమెరికాకు పారిపోవడం విదితమే. ఈ కేసులో మిగతా నిందితులుగా వున్న నలుగురు పోలీసు అధికారులు అరెస్టయి పది నెలల తరువాత జైలు నుంచి బెయిలుపై విడుదలయ్యారు.

అమెరికాలో వున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను భారత్‌కు రప్పించేందుకు సిట్ అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఇటీవలే ఓ కొలిక్కి వచ్చి వీరిపై ఇంటర్ పోల్ రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయగా ఇదే సమయంలో ప్రభాకర్ రావు హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా శ్రవణ్ రావు తనను అరెస్టు చేయకుండా సుప్రీం కోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులు పొంది గత నెల 29వ తేదీన మొదటిసారి సిట్ అధికారుల ఎదుట విచా రణకు హాజరయ్యారు. మొదటి దఫా విచారణలో ఆరున్నర గంటల పాటు శ్రవణ్ రావును పోలీసులు విచా రించారు. ఈ విచారణలో ఫోన్ ట్యాపింగ్ పరికరాలు ఎక్కడ కొన్నారు...? ఎవరి వద్ద కొన్నారు...? ఇందు కోసం ఎంత డబ్బులు వెచ్చించారు...? ఈ డబ్బులను ఎవరు సమకూర్చారు...? ఎవరి ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ జరిగింది...? ఎంత కాలం పాటు జరిగింది...? నాటి పిసిసి చీఫ్‌గా వున్న రేవంత్ రెడ్డితో పాటు ప్రతిపక్ష నేతల ఫోన్‌లను ఎందుకు ట్యాపింగ్ చేయాల్సి వచ్చింది..వ ంటి అంశాలపై వందల సంఖ్యలో ప్రశ్నలకు పోలీసులు శ్రవణ్ రావు నుంచి సమాధానాలు రాబట్టారు. దీని తరువాత ఈ నెల రెండవ తేదీన మరోసారి విచారణకు ఆ యనను పిలిచారు. రెండవసారి విచారణ కేవలం గంట పాటే జరిగింది. ఈసారి విచారణలో 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో వాడిన ఫోన్లను తేవాలని పోలీ సులు కోరగా ఆయన రెండు ఫోన్లను ఇవ్వగా వీటిలో ఎలాంటి సమాచారం లేక పోవడంతో అసలైన ఫోన్లను తేవాలని పోలీసులు ఆదేశించగా వాటిని అందించారు. ఈ ఫోన్లలో లభించిన సమాచారం ఆధారంగా ఈ నెల ఎనిమిదవ తేదీన మూడవ దఫా విచారణకు శ్రవణ్ రావు హాజరయ్యారు. మూడవ దఫాగా శ్రవణ్ రావును పోలీ సులు 11 గంటల పాటు విచారించారు. తాజాగా బుధవారం నాడు ఐదున్నర గంటల పాటు విచారించారు. ఈ విచారణలో సిట్ బాస్‌గావున్న పశ్చిమ మండల డిసిపి విజయ్ కుమార్, ఎసిపిగా వున్న వెంకటగిరితో పాటు వారి బృందంలోని అధికారులు పాల్గొన్నారు. కాగా ఈ విచారణలో శ్రవణ్ రావును సిట్ అధికారులు 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేతల ఫోన్‌ల ట్యాపింగ్ గురించి ప్రశ్నించినట్లు సమాచారం. దీంతో పాటు ఆ సమయంలో ఎవరెవరి ఫోన్‌లను ట్యాపింగ్ చేశారు. ఎన్ని నెలలు ట్యాపింగ్ చేశారు...? ఇందుకోసం ఎన్ని కేంద్రాలు, ఎన్ని మొబైల్ ట్యాపింగ్ కేంద్రాలు ఉపయోగించారు...? ఇందులో పాల్గొన్న వారు ఎంత మంది...? వీరిలో పోలీసు అధికారులు ఎందరు...? ప్రైవేటు వ్యక్తులు ఎదరు...? అనే వివరాలను కూడా సిట్ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. ఈ స్కాంలో అప్పట్లో అధికారంలో వున్న రాజకీయ నాయకులు ఎవరైనా సహకరించారా...? అని సిట్ అధికారులు శ్రవణ్ రావును ప్రశ్నించినట్లు తెలిసింది.

కాగా సిట్ అధికారుల ప్రశ్నలకు శ్రవణ్ రావు సమాధానాలు చెప్పినట్లు సమాచారం. కాగా విచారణ తరువాత మరోసారి పిలిస్తే విచారణకు రావాలని సిట్ అధికారులు ఆయనను ఆదేశించారు. రాత్రి పది గంటల ప్రాంతంలో పోలీసు స్టేషన్ నుంచి బయటకు వచ్చిన శ్రవణ్‌రావు మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు.

# సిఎస్ సహా అధికారులు జైలుకే!

>> చెప్పారు. తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందని, దాని ప్రకారం స్వయం అనుమతులుగా ప్రభుత్వం వ్యవహరించిందని అమికస్ క్యూరీ సుప్రీంకు వివరించారు. అనుమతులు తీసుకున్నారా లేదా అనుమతులు లేకుండా చెట్లు కొట్టేసినందుకు సీఎస్ సహ సంబంధిత అధికారులు జైలుకు వెళ్లాల్సి వస్తుందని జస్టిస్ గవాయ్ హెచ్చరించారు.

జస్టిస్ గవాయ్: చీఫ్ సెక్రటరీని కఠినమైన చర్య నుంచి కాపాడాలనుకుంటే, ఆ వంద ఎకరాలను ఎలా పునరుద్ధరించాలో ఒక ప్రణాళికతో ముందుకు రావాలి.1996 డిసెంబర్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏమాత్రం వ్యవహరించినా చూస్తూ ఊరుకోం. మూడు రోజుల సెలవుల్లో అలా చేయడానికి అంత తొందర ఏమిటి? ఆ సెలవుల్లోనే బుల్డోజర్లు తీసుకొచ్చారు. పర్యావర ణాన్ని కాపాడటానికి మేము ఇక్కడ ఉన్నాం. అధికారుల అనుమతి లేకుండా ఎన్ని చెట్లను నరికివేశారో అనే ఆందోళన మాత్రమే ఉంది. చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలి. మేము బుల్డోజర్ ఉనికి, 100 ఎకరాల అడవిని తొలగించడం గురించి మాత్రమే ఆందోళన చెందుతున్నాం. మీరు నిర్మించాలనుకుంటే, మీరు అనుమతులు తీసుకొని ఉండాలి అని జస్టిస్ అన్నారు.

**అమికస్ క్యూరీ:** రూ.10 వేల కోట్లకు మార్టిగేజ్ చేశారని సీఈసీ నివేదికలో చెప్పిందన్నారు.

**జస్టిస్ గవాయ్:** భూములను మార్టిగేజ్ చేశారా లేదా, అమ్ముకున్నారో లేదో తమకు అనవసరం. చెట్లు కొట్టేసే ముందు అనుమతి ఉందా లేదా అనేది ముఖ్యం.

**అభిషేక్ మను సింఘ్వి:** 2004 నుంచి ఈ భూముల వ్యవహారం, కోర్టుల్లో ఉన్న పరిస్థితి, తర్వాత చుట్టుపక్కల జరిగిన అభివృద్ధి, ఐటి పార్కు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన వివారలను కోర్టుకు వివరించారు.

**జస్టిస్ గవాయ్:** వంద ఎకరాల్లో జరిగిన నష్టాన్ని ఎలా పూడ్చాలన్న విషయం పైనే మేము దృష్టి సారించాలని అంటున్నాం.

**నిరంజన్ రెడ్డి:** వంద ఎకరాల్లో జంతువులకు తీవ్ర నష్టం జరుగుతుంది. సీఎస్ ఫైల్ చేసిన అఫిడవిట్ చూస్తే ఆశ్చర్యంగా ఉందిం. వంద ఎకరాలు మార్టిగేజ్ చేసి, చెట్లు కొట్టేసి ఇప్పుడు పర్యావరణ హితమైన ఐటి పార్క్ అని చెబుతున్నారు.

**జస్టిస్ గవాయ్:** పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం.ఆ భూముల్లో ఉన్న జంతుజాలాన్ని ఎలా సంరక్షిస్తారో చెప్పాలి.

**అమికస్ క్యూరీ:** సీఈసీ నివేదికలో మార్టిగేజ్ వ్యవహారం స్పష్టంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం 144 సెక్షన్ పెట్టినా ఈ భూములను వెంటనే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలికి అప్పజెప్పాలి.

**జస్టిస్ గవాయ్:** మార్టిగేజ్ వ్యవహారం మాకు సంబంధం లేదు. పర్యావరణ అనుమతులు ఉన్నాయా లేదా. 1996 మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా. దెబ్బతిన్న పర్యావరణాన్ని ఎలా పునరుద్ధరిస్తారో అనే విషయం మాకు ప్రధానం. మిగిలిన వ్యవహారాలతో తమకు సంబంధం లేదు. ఆర్టికల్ 142 కింద పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం. పునరుద్ధరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తే, మీ అధికారులను తాత్కాలికంగా జైలుకు పంపిస్తాం. ఈ మధ్యకాలంలో అక్కడ ఒక్క చెట్టైనా కొట్టరాదు. బుల్డోజర్లు తొలగించబడ్డాయా? అని జస్టిస్ ప్రశ్నించారు.

కంచ గచ్చిబౌలిలోని 100 ఎకరాల్లో జరిగిన నష్టం కారణంగా ప్రభావితమైన వన్యప్రాణులను రక్షించేందుకు అవసరమైన తక్షణ చర్యలను పరిశీలించి, అమలులోకి తీసుకురావాలని తెలంగాణ వన్యప్రాణి సంరక్షణాధికారిని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. పునరుద్ధరణ ఎలా చేస్తారు, ఎంత కాలంలో చేస్తారు, జంతు జలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశించింది. నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది ధర్మాసనం. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశాల్లో పేర్కొంది. తదుపరి విచారణను మే 15కు సుప్రీం కోర్టు వాయిదా వేసింది.




నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఇడి ఛార్జిషీట్ దాఖలు చేసిన నేపథ్యంలో బుధవారం న్యూఢిల్లీలో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

## నేటి నుంచి పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులు

>> సదస్సులపై బుధవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు,పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో గురు వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా జిల్లాకలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేశామని అలాగే భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేసే నాలుగుమండలాల్లో రెవెన్యూ సదస్సులునిర్వహిస్తున్నామని తెలిపారు. నారాయణ్‌పేట జిల్లా మద్దూర్ మండలంలోని కాజాపురం గ్రామంలో భూభారతి పైలట్ ప్రాజెక్ట్‌ను తానే స్వయంగా ప్రారంభించనున్నట్లు మంత్రి పొంగులేటివెల్లడించారు.ఆతర్వాత వికారాబాద్ జిల్లా పూడూరుగ్రామంలో జరిగే అవగాహనా సదస్సులో పాల్గొంటానని చెప్పారు.18న ములుగు జిల్లావెంకటాపురంలో జరిగే రెవెన్యూ సదస్సులోనూ, తర్వాత ఆదిలాబాద్ జిల్లాలోనూ జరిగేసదస్సులో పాల్గొంటానని మంత్రి పొంగులేటితెలిపారు.రాష్ట్రంలోని నారాయణ్‌పేట్ జిల్లా మద్దూర్ మండలంతోపాటు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాల్లో ప్రయోగాత్మకంగా ఈచట్టాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు.ప్రయోగాత్మకంగా భూభారతిని అమలు చేసే ఈ నాలుగు మండలాల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటికి రశీదులను అందజేస్తారు. ఇందుకోసం ఒక ప్రత్యేక ఫార్మేట్ లో తయారుచేసిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సు ముందురోజే ప్రజలకు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఎలాంటి భూసమస్యలు ఉన్నాయి, ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయి, వాటి ఏవిధంగా పరిష్కరించాలి, రానున్న రోజులలో చేపట్టాల్సిన చర్యలు,భూభారతి పోర్టల్‌పై ప్రజాస్పందనను చూసి భవిష్యత్తులో ఏవిధంగా ముందుకు వెళ్లాలనే విషయంపై చర్యలు తీసుకుంటామన్నారు.కోర్టు పరిధిలో ఉన్న భూముల మినహా ప్రతి దరఖాస్తును మే 1వ తేదీ నుంచి పరిష్కరిస్తామని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను ఏరోజుకారోజు కంప్యూటర్ లో నమోదు చేసి ఆయా సంబంధిత అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. ఒకవైపు నాలుగు మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తూ మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో భూభారతి చట్టంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తామని వెల్లడించారు.ఈ అవగాహన సదస్సులకు సంబంధించి కలెక్టర్లు ప్రతిరోజూ ప్రతి మండలంలో రెండు కార్యక్రమాలలో పాల్గొనేవిధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.మండల కేంద్రాల్లో తహాశీల్దార్, డిప్యూటీ తహాశీల్దార్ రెవెన్యూ ఇనస్పెక్టర్,సర్వేయర్ తదితర అధికారులతో బృందా లుగా ఏర్పడి సదస్సులు నిర్వహించాలని సూచించారు.ఈ అవగాహనా సదస్సులు పూర్తైన తర్వాత ఆ 4 మండలాలలో నిర్వహించిన మాదిరిగానే రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ మినహా అన్ని మండలాల్లో నిర్వహిస్తామని వెల్లడించారు.

## సీనియర్ ఐఎఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌కు పోలీసుల నోటీసులు

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఆర్టిపిషీయల్ ఇంటెలిజెన్స్ ఇమేజ్‌ను రీపోస్ట్ చేసిన ఆరోపణలపై రాష్ట్ర యువజన సేవలు, పర్యాటక,సాంస్కృతిక శాఖ ముఖ్యకార్యదర్శి,ఐఎఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌కు గచ్చిబౌలి పోలీసులు నోటీసులు జారీ చేశారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబందించి వన్యప్రాణులు,నెమళ్లను బుల్ డోజర్లతో తొలగిస్తున్నారంటూ ఒక సోషల్ మీడియా పోస్టును స్మితా సబర్వాల్ రీపోస్ట్ చేసిన వ్యవహారంలో ఆమెకు ఈనెల 12 వతేదిన గచ్చిబౌలిపోలీసులు నోటీసులు ఇచ్చినట్లుతెలుస్తోంది. కంచ గచ్చిబౌలిలో బుల్డోజర్ దృశ్యంపై ఏఐ చిత్రాన్ని రీపోస్ట్‌చేసినందుకు గాను వన్యప్రాణుల పరిస్థితి ఇదంటూ వైరల్ అయిన నకిలీ ఫోటోలను సోషల్‌మీడియాలో షేర్ చేసిన నేపథ్యంలో స్మితా సబర్వాల్‌కు నోటీసులు జారీ చేశారు.

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై స్పందిస్తూ ఏఐ ఇమేజ్‌ను ఆమె రీపోస్ట్ చేయటానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీయనున్నారు. కాగా కంచరాక్ దగ్గర బుల్ డోజర్లు, ముందు నెమలి, జింకను చూపిన ఏఐ చిత్రాన్ని సోషల్ మీడియాలో ఆమె పోస్టు చేసినందు కు గాను బీఎన్ఎస్ సెక్షన్ 179 కింద ఆమెకు గచ్చిబౌలి పోలీసులు నోటీసులు జారీ చేశారు. కాగా పోలీసులు నోటీసులు అందించేందుకు స్మితా సబర్వాల్ ఇంటికి వెళ్లగా ఆ సమయంలో స్మితా సబర్వాల్ ఇంట్లో అందుబాటులో లేకపోవడంతో ఇంట్లో పనిచేసే వారికి నోటీసులు అందించినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో స్మితా సబర్వాల్‌ను పోలీసులు విచారించనున్నారు.

## జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ 29న శ్రీశైలం ప్రాజెక్టు సందర్శన

**హైదరాబాద్, ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** శ్రీశైలం ప్రాజెక్టు ప్రాజెక్టు పునాదుల్లో పెద్ద గోతులు ఏర్పడినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉదాసీనంగా ఉండటంతో మరోమారు జాతీయ ఆనకట్టల భద్రతాప్రాధికార సంస్థ అధకారులు ఆ ప్రాజెక్టును సందర్శించేందుకు ఈ నెల 29 రాబోతున్నారు. తెలంగాణకు చెందిన ఇఎన్‌సి అనిల్ కుమార్ శ్రీశైలం ప్రాజెక్టు ప్రమాదంలో ఉందని దాని వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఎన్‌డిఎస్‌ఏకు లేఖలు రాయడంతో వారిలో కదలిక వచ్చింది. శ్రీశైలం ప్రాజెక్టు కు కుడివైపు పెద్ద ఎత్తున కాలువలు తవ్వుతూ నీటిని తరలించుకుపోతున్నారు కానీ దాని ఆపరేషన్ ,నిర్వహణకు శ్రద్దచూపడంలేదు. దీనితో శ్రీశైలం ప్రాజెక్టు అస్థిత్వంకు ప్రమాదం పొంచి ఉంది. వర్షాకాలం సీజన్ ముందే మరమ్మతులు చేపట్టాల్సి ఉంది.

## శాటిలైట్‌తో టోల్‌చార్జీలు!

>> చార్జీలు వసూలు చేయడానికి కేంద్ర రవాణా మంత్రిత్వశాఖ కసరత్తు ప్రారంభించింది. గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ టోల్ చార్జీలు వసూలుచేసి టోల్ ప్లాజాల దగ్గర ఆగాల్సిన అవసరం లేకుండా సంస్కరణలు తీసుకొనిరాబోతున్నారు. గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ రియల్‌టైమ్ ట్రాకింగ్ జరగడమే కాకుండా రోజు 20కి.మి హైవేలపై ఉచిత ప్రయాణం చేసే అవకాశం ప్రతి వాహనదారుడికి కల్పిస్తుంది. 2019లో టోల్‌గేట్ల వద్ద రద్దీని నివారించడానికి 2019లో ఫాస్ట్ ట్యాగ్ అనే ఒకల ఎల్రక్టానిక్ టోల్ కలెక్షన్ సిస్టమ్ తీసుకొచ్చారు. వాహనాల సంఖ్య పెరగడంతో నాలుగువరసల రహదారికి ఎనిమిది వరుసల్లో టోల్ గేట్లు వేసి ఫాస్ట్‌ట్యాగ్ లేనివారి కోసం హైబ్రీడ్‌మోడ్‌లో ఒక గేట్ ఉంచినా అన్ని గేట్ల వద్ద వాహనాలు కుప్పలు తెప్పలుగా పేరుకొని పోవడం సర్వసాధారణంగా మారింది. దీనితో జిఎన్‌ఎస్‌ఎస్ విధానం ప్రవేశపెట్టడానికి కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్‌గడ్కకరి చొరవతీసుకొన్నారు.

కర్నాటకలోని బెంగుళూరు-మైసూర్ నేషనల్‌హైవే275, పానిపట్-హిస్సార్ నేషనల్‌హైవే 709 మధ్యలో ప్రయోగాత్మకంగా జిఎన్‌ఎస్‌ఎస్ విధానం అమలు చేసి విజయవంతమైనారు.దీని స్ఫూర్తితోనే దేశవ్యాప్తంగా ఈ కొత్తవిధానం పెట్టడానికి కేంద్ర మంత్రి గడ్కారి సమాయాత్తం అయ్యారు. గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ అమలులోకి వచ్చిన తరువాత టోల్ ప్లాజాలతో పనిలేకుండాపోతుంది. శాటిలైట్‌ద్వారా ట్రాకింగ్ చేసే నెంబర్ ప్లేట్‌ను అమర్చే అవకాశం ఉంది.ఆన్‌బోర్డు యూనిట్ ట్రాకింగ్ పరికరాల అమర్చడం మరోవైపు రెడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ చిప్ కలిగిన ఫాస్ట్‌ట్యాగ్ వాహనానికి అతికించడం వంటి చర్యలు చేపట్టి టోల ఫీజు చెల్లింపుకు వీలు కల్పించాల్సి ఉంటుంది. కొత్త కారుకొనుగోలు చేసివారు రూ.30,000 చెల్లించి 15 సంవత్సరాల పాటు లైఫ్ టైమ్ టోల్ పాస్‌ను అందించడంపై ప్రభుత్వం పరిశీలిస్తోంది.దీనిపై సమాలోచనలు జరుగుతున్నాయి, కానీ దీనిపై ఇంకా ఒప్పందం కుదరలేదు ఈ కొత్త విధానం ప్రకారం వార్షిక టోల్ పాస్ రూ.3,000కి అందుబాటులో ఉంటుంది. ఒకసారి ఫాస్ట్‌ట్యాగ్ రీఛార్జ్ చేసిన తర్వాత ఒక సంవత్సరం పాటు టోల్ ఫ్రీగా ప్రయాణిం చడానికి అవకాశం కల్పిస్తారు.

ఫోర్ వే, సిక్స్ వే, ఎక్స్‌ప్రెస్ వే,హామ్‌రోడ్స్ ఎక్కడా ఆగే పనిలేకుండా ప్రయాణం మరింత సౌకర్యవంతంగా, వేగంగా ఉండబోతోంది. ప్రభుత్వం త్వరలో ఈ తరహా కొత్త టోల్ పాలసీని అమలు చేయనుంది. ఇది మీ సమయం, డబ్బు రెండింటినీ ఆదా చేస్తుంది.

తెలంగాణ ప్రభుత్వం
మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం
పెబ్బేర్ మునిసిపాలిటీ
వనపర్తి జిల్లా (TS)
ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన
"ఇ" ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంపై 4 పనులకు టెండర్ పిలువబడుతోంది. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ తేది: 17.04.2025 ఉ.10.00 గం. ప్రారంభం, బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది: 21.04.2025 సా.5.00 గం. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా https:// tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. బిడ్ ఆహ్వానించు కార్యాలయం: కమిషనర్, పెబ్బేర్ మునిసిపాలిటీ, తెలంగాణ రాష్ట్రం. ఫోన్: 9441167146, 7330690290.
సం/- కమిషనర్, పెబ్బేర్ మునిసిపాలిటీ
DIPR.No.441-PP/CL/Advt/1/2025-26, తేది: 16.04.2025

# మెరుగైన వక్ఫ్ చట్టాన్ని తీసుకొచ్చాం

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహార్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** గతంలో ఉన్న వక్ఫ్ చట్టంలోని లోసుగులను తొలగిస్తూ, మెరుగైన చట్టంను తీసుకురావడమే ఈ సవరణల ముఖ్య ఉద్దేశ్యం అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహార్ రెడ్డి అన్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. భారత పార్లమెంటులో ఇటీవల ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లు రాష్ట్రపతి సంతకంతో చట్టంగా మారిందన్నారు. ఈ బిల్లును రూపొందించే ముందుకు కేంద్ర ప్రభుత్వం 2024 ఆగస్టులో జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేసిందని, ఈ కమిటీలో 31 మంది సభ్యులు ఉండగా, అందులో 21 మంది లోక్ సభ సభ్యులు, 10 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు. వీరు 25 రాష్ట్రాల్లో పర్యటించి, 38 పెద్ద సమావేశాలు నిర్వహించారన్నారు. మొత్తం 92 లక్షల ప్రతినిధుల అభిప్రాయాలు తీసుకున్నారు. నివేదిక సమర్పణ అనంతరం పార్లమెంటులో సుదీర్ఘంగా చర్చ జరిగిందన్నారు. 1995, 2013 లో వక్ఫ్ చట్టంలో తీసుకువచ్చిన సవరణల వల్ల అపరిమిత అధికారాలు వక్ఫ్ బోర్డుకు లభించాయి. ఇది ముస్లింలకు కాక, కొంతమంది రాజకీయ నాయ కులకు, మత పెద్దలకు లాభం కలిగించిందన్నారు.

# గ్రీన్ చానెల్‌తో పంచాయితీరాజ్ శాఖ ఉద్యోగులకు నేరుగా వేతనాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 16 ,ప్రభాతవార్త:** పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న 92 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు, బిల్ కలెక్టర్లు, ఉపాధి హామీ ఉద్యోగులు, సెర్ప్‌లో పనిచేస్తున్న వీవోఏలకు నేరుగా ప్రభుత్వం నుంచి ప్రతి నేల వేతనాలు అందనున్నాయి.రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులకు ఏ విధంగా అయితే ఒకటో తేదీన వేతనాలు జమ అవుతున్నాయో వీరికి ఇకపై వేతనాలు జమ కానున్నాయి. దీని కోసం ప్రభుత్వం గ్రీనా ఛానల్ వ్యవస్థను ఏర్పాటుచేసింది. ఉద్యోగులు వేతనాల కోసం ఎదురుచూడోద్దు.. పంచాయతీలకు వారి వేతనాలు భారం కావద్దనే ఉద్దేశంతో విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నది. ఇప్పటి వీరికి వేతనాలు ఎప్పుడో వస్తాయో వారికే తెలిసేది కాదు. పండుగ ఉన్న, పబ్బం ఉన్న వారికి మాత్రం వేతనాలు మాత్రం సకాలంలో అందేవి కావు. 92,175 మందికి సకాలంలో జీతాలు ఇచ్చేందుకు ఉద్దేశించిన ఫైలుకు ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఇచ్చింది. ఏప్రిల్‌కు సంబంధించిన వేతనం వీరికి మే 1న జమకానుంది.వీరికి నెలకు రూ.115.35కోట్లు ప్రభుత్వ ఖజానా నుంచి చెల్లించనున్నారు. పంచాయతీల పరిధిలో పనిచేస్తున్న 52వేలమంది పారిశుధ్య కార్మికులకు పంచాయతీలే వారికి వేతనాలు చెల్లించాల్సి ఉంటుంది. అనేకపంచాయతీలకు నిధులులేక నెలలుగా వేతనాలు పెండిం గ్‌లో ఉంటున్నాయి.ఈ నేపథ్యంలో వారి వేతనాలకు ఎలాంటి ఇబ్బందులు రావద్దనే ఉద్దేశంతోపంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చొరవతో అమల్లోకి నూతనాన్ని ఆర్థిక శాఖకు ప్రతిపాదించారు.దీంతో ఆర్థిక శాఖ కూడా ఆమోదం తెలిపింది.

# టిజిటిఎస్ ద్వారానే ఎలక్ట్రానిక్ పరికరాలు కొనుగోలు చేయాలి

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** ఎలక్ట్రానిక్ పరికరాలు అన్ని టిజిటిఎస్ ద్వారానే కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కొత్త జిఓలో ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, సాఫ్ట్‌వేర్ కొనుగోలు, వెబ్ డిజైన్ల లాంటి 17 సేవలను నోడల్ ఏజెన్సీగా ఉన్న తెలంగాణా స్టేట్ టెక్నాలజి సర్వీసెస్ (టిజిటిఎస్)కు మాత్రమే అప్పగించాలని ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జయేశ్ రంజన్ అన్ని ప్రభుత్వ శాఖలను ఆదేశించారు. ఈ మేరకు ఐటిఇ సి డిపార్ట్‌మెంట్ జిఓ ఎంఎస్3ను విడుదల చేసింది. ప్రభుత్వ పాలన వ్యవహారాలన్నటిని కంప్యూటరైజేషన్ చేసినందున ఏ శాఖకు ఆ శాఖ సొంతంగా కొనుగోళ్లు జరపడం, సాఫ్ట్‌వేరును వినియోగించడం వల్ల నాణ్యతకు సంబంధించిన సమస్యలు, ధరల్లో తేడాలు ఉండే అవకాశం ఉంది. డేటా భద్రత లాంటి సమస్యలు కూడా ఉత్పన్నమవుతాయి. ఈ కొనుగోళ్లు, సేవలపై టిజిటిఎస్ నిర్దేశిత సర్వీసు రుసుం వసూలు చేస్తుంది. దీనివల్ల వేతనాలు, నిర్వహణ ఖర్చుల కోసం ప్రభుత్వంపైన ఆధార పడకుండా తన రాబడి తనే సృష్టించుకుంటుంది. గత రెండు దశాబ్దాలకు పైగా అన్ని ఐటికి సంబంధించిన అన్ని ఉపకరణాల కొనుగోలు అప్పట్లో ఏపిటిఎస్, ఆ తర్వాత టిజిటిఎస్ ద్వారా జరుగుతుం దన్నారు. అయితే పాత జిఓను పట్టించుకోకుండా కొన్ని శాఖలు సొంతంగానే కొనుగోళ్లను సాగిస్తున్నాయి. ఇకపై కొత్త ఆదేశాలను తూచ తప్పకుండా పాటించాలని కొత్త జిఓలో స్పష్టం చేసింది.

# నేషనల్ హెరాల్డ్ కేసుకు బిజెపికి ఏంసంబంధం?

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు



**హైదరాబాద్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** నేషనల్ హెరాల్డ్ కేసుకు భారతీయ జనతా పార్టీకి ఏమాత్రం సంబంధం లేదని, నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఈ వ్యవ హారంతో ఎలాంటి సంబంధం లేదన్న విషయాన్ని ప్రజలు ఆలోచించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పార్టీ కార్యా లయంలో మీడియాతో మాట్లాడారు. నేషనల్ హెరాల్డ్ కేసుపై దేశ వ్యాప్తంగా జరుగుతున్న చర్చ నేపథ్యంలో ఒక కుటుంబం చేసిన అవినీతి దాగడానికి కోర్టులను,చట్టవ్యవస్థను గౌరవించకపోవడం అత్యంత దురదృష్టకరం అన్నారు. గాంధీ కుటుంబం పేరుతో చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి రాహుల్ గాంధీ, సోనియాగాంధీ వ్యవహరిస్తున్నారన్నారు. కోర్టులు తమ తప్పులను ప్రశ్నించవద్దన్నట్లుగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, రాబర్ట్ వాద్రాలపై కేసులు పెట్టాలని, వారిని జైలులో పెట్టాలని బిజెపి ఎప్పుడూ ప్రయత్నాలు చేయలేదు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చట్టపరమైన సంస్థలే విచారణ చేస్తున్నాయన్నారు. ఈడీ చేసిన చార్జ్‌షీట్ ప్రకారం, కోర్టు విచారణకు ఆదేశించగానే కాంగ్రెస్ పార్టీ కోర్టు ఎదుట వేలాదిమంది కార్యకర్తలతో ధర్నాలు నిర్వహించిందని, కోర్టు తీర్పును గౌరవించకుండా వ్యవహరించిందన్నారు.

# కాంగ్రెస్ పాలనలో సంక్షేమమే సంక్షోభంలో పడింది

### మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్



**హైదరాబాద్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో విఫలమవుతుందని, సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా విశ్వాసం కోల్పోయిన దుస్థితి ఏర్పడిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సిఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను చూస్తుంటే నిరాశ, నిస్పృహ స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కేబినెట్‌లో సమిష్టి బాధ్యత లేకుండా ఒక్కో మంత్రి ఒక్కో మాట మాట్లాడడం, ముఖ్యమంత్రి తన అధికార పరిధిలోని నిర్ణయాలను కూడా అధిష్టానంపై నెట్టేసే తీరుతో వ్యవహరించడం, ఈ ప్రభుత్వం గందరగోళంలో, సంక్షోభంలో ఉన్నదన్న భావనకు బలం చేకూర్చుతుందన్నారు. కేబినెట్ అనేది "సమిష్టి బాధ్యతతో పనిచేయాల్సిన వ్యవస్థ. కానీ ప్రస్తుతం ప్రభుత్వంలో ఆ సమిష్టి బాధ్యత అనేది కనిపించడం లేదని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. ముఖ్యంగా హెచ్‌సియుకు సంబంధించిన వ్యవహారంలో ఇది స్పష్టంగా కనపడిందని ప్రభాకర్ వెల్లడిం చారు. త్వరలో జరగబోయే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా ఉన్న కార్పొరేటర్లు తమ అంతరాత్మ ప్రకారం ఓటు వేయాలని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ కోరారు. ఎంఐఎంను మట్టుబెట్టాలన్నా, ఓడించాలంటే ఇదే అసలైన సమయమంటూ పిలుపునిచ్చారు.

# 'గిరి సోలార్ జల వికాసం' వేగవంతం చేయండి

### గిరిజనుల ఆదాయం పెంచడమే లక్ష్యం: డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** ఇందిరా గిరి సోలార్ జలవికాసం పథకం అమలును వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచించారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అడవులను పెంచుతూనే, గిరిజనులకు ఆదాయం సమకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ పథకానికి 12,500 కోట్ల రూపాయలు వ్యయం చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వమూ ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించలేదన్నారు. గిరిజనులకు ఆర్ వో ఎఫ్ ఆర్ చట్టం కింద కేటాయించిన భూములను సాగులోకి తీసుకొచ్చేందుకు గిరిజనులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇందిరా సోలార్ జల వికాసం ఉపయోగపడుతుంది వెల్లడించారు. పట్టాలు పొందిన గిరిజనుల భూముల్లో జలవనరుల లభ్యత కోసం జియాలజికల్ సర్వే, తదుపరి బోర్లు వేయడం, సోలార్ పంపు సెట్లు బిగించడం అన్ని పనులు ఒకే ఏజెన్సీకి కేటాయించాలని నిర్ణయించామని తెలిపారు. తద్వారా జాప్యం జరగకుండా, గిరిజన రైతులు ఇబ్బందులు పడకుండా పథకం అమలు సులభతరం అవుతుందని చెప్పారు. ఈ పథకం అమలులో ఉద్యానవన శాఖ పాత్ర కీలకమైందని విషయం తెలిపారు. అవకాడో, వెదురు వంటి పంటలు గిరిజనులు సాగు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఈ పంటల సాగు జరుగుతున్న తీరుపై గిరిజన రైతులకు అవగాహన కల్పించేందుకు స్టడీ టూర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పామాయిల్, వెదురు వంటి పంటలు చేతికి రావాలంటే కనీసం మూడు సంవత్సరాల సమయం పడుతుంది ఈ లోపు గిరిజనులకు ఆదాయం సమకూరేందుకు అవసరమైన అంతర పంటల సాగును గుర్తించాలని ఉద్యానవనశాఖ అధికారులను ఆదేశించారు. ముందు ఈపథకాన్ని ఆదిలాబాద్, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసేందుకు ఆయా జిల్లా అధికారులతో సంప్రదింపులు జరపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈసమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తా నియా, అటవీశాఖ ప్రధాన కార్యదర్శి అహ్మద్ నదీమ్, గిరిజనశాఖ కమిషనర్ శరత్, ఎస్పీడీ సీఎల్ సిఎండి ముషా రఫ్ ఫరూకి, ఉద్యాన శాఖ కమిషనర్ యాస్మిన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఎనర్జీ పాలసీతో రూ.29 వేల కోట్ల పెట్టుబడులు

**డిప్యూటీ సీఎం భట్టి సమక్షంలో ఎంఒయు**

**హైదరాబాద్,ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** తెలంగాణ లో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి పెట్టుబడులు పెట్టే వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్రంలో రూ.29 వేల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి రెడ్కోకు, ఎకోరేస్ ఎనర్జీ ఇండియా సంస్థ, జిపిఆర్ఎస్ ఆర్య ప్రైవేట్ సంస్థ ప్రతినిధుల మధ్య ఎంవోయూ చేసుకున్నారు. ఈ సందర్భంగా విక్రమార్క మాట్లాడుతూ. న్యూ ఎనర్జీ పాలసీ తీసుకురావడం వల్ల సీఎం రేవంత్ రెడ్డి దావోస్ వెళ్ళినప్పుడు సన్ పెట్రో కంపెనీ 3400 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి రూ.20వేల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ఎంఒయు చేసుకున్నదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదే విధంగా మెగా కంపెనీ 1500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి రూ.7500 కోట్లు పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చిందన్నారు. ఈ రెండు కంపెనీలు డిపిఆర్ తయారు చేసే పనిలో ఉన్నాయని తెలిపారు. మరి కొద్ది రోజుల్లోనే ఈ రెండు కంపెనీలకు చెందిన కొత్త ప్రాజెక్టులు రాష్ట్రంలో మొదలవుతాయని చెప్పారు. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీతో రాష్ట్రంలో 27 వేల కోట్ల పెట్టుబడులతో 5600 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయడానికి ఎకోరేస్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ముందు కొచ్చిందని, ఇందులో భాగంగా ఎంఒయు కుదుర్చుకుందన్నారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం రాష్ట్రంలో వస్తున్న పెట్టుబడులతో రాష్ట్ర ప్రజల విద్యుత్ అవసరాలు అధిగమించడానికి త్వరిత గతిన ముందుకెళ్లే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్ అభివృద్ధి చెందడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చేపడుతున్న రీజినల్ రింగ్ రోడ్, మూసి పునర్జీవం, ఫ్యూచర్ సిటీ ఇలా అనేక రకాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో విద్యుత్ అవసరాలు పెరుగుతాయని కొన్ని సంస్థలు అధ్యయనం చేసి నివేదిక సమర్పిం చాయన్నారు. వీటి ఆధారంగా 2029 30 నాటికి 24,215 మెగావాట్ల గరిష్ట డిమాండ్, 2034 35 నాటికి 31 809 మెగావాట్ల గరిష్ట డిమాండ్ పెరుగుతుందని అంచనా వేసుకొని దీనికి అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తికి, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి ప్రణాళికలు వేసుకొని ప్రభుత్వం ముందుకెళ్తున్నదని వివరించారు. 2030 నాటికి 20వేల మెగావాట్లు, 2035 నాటికి మరో 20వేల మెగావాట్లు మొత్తం 40 వేల మెగావాట్లు గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకెళుతున్నామని తెలిపారు.

# సింగరేణి విశ్వవ్యాప్త విస్తరణకు నైనీ తొలి మెట్టు

### ఒడిశాలోని బొగ్గు బ్లాక్ వర్చువల్‌గా ప్రారంభించిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభంతో సింగరేణి తన విశ్వవ్యాప్త విస్తరణకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సంస్థ చరిత్రలోనే నైనీ బొగ్గు ఉత్పత్తి ప్రారంభం ఒక సువర్ణాధ్యాయమని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ నుండి బుధవారం ఆయన ఒడిశాలో సింగరేణి చేపట్టిన నైనీ బొగ్గు గనిని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒడిశాలో గని ప్రారంభించడం తెలంగాణకు గర్వకారణమన్నారు. అనుమతులు అందడంలో జాప్యం వల్ల తొమ్మిదేళ్లుగా ఈ గని ప్రారంభానికి నోచుకోలేదని చెప్పారు. తమ ప్రభుత్వం చూపిన ప్రత్యేక చొరవ వల్లే ఏడాదిలోనే దీనిని ప్రారంభించుకోవడం సింగరేణి అభివృద్ధిపై ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. ఇక నుండి ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు కూడా సింగరేణి విస్తరిస్తుందన్నారు. త్వరలో సింగరేణి గ్లోబల్ కంపెనీగా రూపుదిద్దుకోనుందని పేర్కొన్నారు. కాగా గత ఏడాది జులైలో తన ఒడిశా పర్యటన సందర్భంగా అంగూల్ ప్రాంత అభివృద్ధికి తాను ఇచ్చిన ప్రతీ హామీని త్వరలోనే సింగరేణి సంస్థ అమలు జరుపుతుందని స్పష్టం చేశారు. ఆ ప్రాంత సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. సింగరేణి కేవలం వాణిజ్యం కోసం పనిచేసే కంపెనీ కాదని, సామాజిక స్పృహతో ఇక్కడ కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చారు. అంగూల్ ప్రాంత ప్రజల ఉపాధి అవకాశాలు మరింతగా మెరుగుపరచడం కోసం 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని కూడా నైనీకి సమీపంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు. దీనికి సంబంధించిన స్థల సేకరణకు ఒడిశా ప్రభుత్వం సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఒడిశాలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఒక చరిత్రాత్మక సందర్భమన్నారు. ఇది సింగరేణి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. నైనీ నుంచి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవ, సహకారం వలన నైనీ బొగ్గు బ్లాక్‌ను ప్రారంభించుకో గలిగామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గ నిర్దేశంలో థర్మల్ పవర్ ప్లాంట్లను కూడా ప్రారంభిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, సింగరేణి ఈడీ ఎస్డి.ఎం.సుభానీ, డైరెక్టర్లు సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


## గొర్రెల పంపిణీ స్కాం..యేడాది తరువాత రంగంలో దిగిన ఇడి

### మనీలాండరింగ్ కోణంలో విచారణ..పశు సంవర్థకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వాంగ్మూలం

**హైదరాబాద్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ సర్కారు హయాంలో వెలుగు చూసిన గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన గోల్‌మాల్‌పై ఏడాది తరువాత కేంద్ర దరా ప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలో దిగింది. ఈ పథకంలో 700 కోట్ల రూపాయల అక్రమాలు జరిగాయని ఇంతకు ముందు విచారణ చేసిన అవినీతి ని రోధక శాఖ నిర్ధారించడం తెలిసిందే. ఈ గోల్‌మాల్‌లో పాలుపంచుకున్న దళారులు మొయినుద్దీన్, ఈక్రముద్దీన్ సహా పలువురు పశుసంవర్థక శాఖ అధికారులను ఎసిబి అరెస్టు చేయడం విదితమే. 12 మందికి పైగా నిందితులను ఎసిబి అరెస్టు చేసి జైలుకు తరలించగా అరెస్టయిన వారిలో పలువురు గత ప్రభుత్వంలో మంత్రుల వద్ద ఓ ఎస్‌డిలుగా పనిచేసిన వారు వున్నారు. వీరంతా బెయిల్‌పై విడుదలయ్యారు. గొర్రెల పంపిణీ గోల్‌మాల్‌పై ఎసిబి విచారణ ఏడాదికి పైగా సాగుతుండడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేయసాగారు. ఎసిబి విచారణ సవ్యంగా సాగడం లేదని విమర్శలు వస్తున్న తరుణంలో ఈడీ రంగంలో దిగి దీనిపై మనీలాండరింగ్ కోణంలో వి చారణ చేబట్టి ఈసిఐఆర్ నమోదు చేసింది. దీని ఆధారంగా పశు సంవర్థకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస రావును ఈడీ అధికారులు బుధవారం బషీర్‌బాగ్‌లోని తమ కార్యాలయానికి పిలిపించి సుదీర్ఘంగా విచారించారు. రాష్ట్ర వ్యాప్తంగా అప్పట్లో అమలైన గొర్రెల పంపిణీకి సంబంధించిన పూర్తి వివరాలను శ్రీనవాసరావు నుంచి ఈడీ అధికారులు అడిగి తెలుసుకున్నారు. అప్పట్లో జరిగిన గోల్‌మాల్ వ్యవహారంపై ఆయన నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. గొర్రెల పంపిణీ పథకంలో కొన్ని జీవాలను పదే పదే ఒకచోటు నుంచి మరో చోటుకు మార్చి పదుల సంఖ్యలో వున్న వాటిని వందల సంఖ్యలో వున్నట్లు అప్పట్లో పశు సంవర్థక శాఖ అధికారులు లెక్కలు రాసినట్లు ఎసిబి గుర్తించింది. కొందరు గొర్రెల పెంపకందార్లకు గొర్రెలను పంపిణీ చేయకున్నా ఇచ్చినట్లు లెక్కలు రాశారు. వారి సంతకాలను ఫోర్జరీ చేశారు. ఇం కొన్నిచోట్ల గొర్రెలకు బదులు రైతులకు కొంత మొత్తం డబ్బులను ఇచ్చి వారి నుంచి కమీషన్ తీసుకున్నట్లు ఎసిబి గుర్తించింది. ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో అమలు చేసిన ఈ పథకం కొందరు నాయకులు, అధికారుల వల్ల పక్కదారిపట్టి సర్కారు ఖజానాకు 700 కోట్ల రూపాయల నష్టం తెచ్చి పెట్టిందని ఎసిబి గుర్తించింది. అయితే ఇలా పక్కదారి పట్టిన 700 కోట్ల రూపాయల నిధులు మనీలాండరింగ్‌లో భాగంగా చేతులు మారాయని ఈడీ గుర్తించి దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేబట్టింది. అప్ప ట్లో ఎసిబి అరెస్టు చేసిన వారిని, విచా రించిన వారిని ఈడీ మళ్లీ విచారించే వీలుంది. ఇందులో కొందరు అరెస్టయ్యే వీలుందని వార్తలు వస్తున్నాయి.

# మోడీ దురుద్దేశ్యంతో గాంధీ కుటుంబంపై అక్రమకేసులు

### బిఎస్ఎన్ఎల్ ముందు ధర్నాలో టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్




**హైదరాబాద్, ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** గాంధీ కుటుంబాన్ని లొంగదీసుకోవడానికి ప్రధాన మంత్రి మోడీ అక్రమ కేసులతో కుట్రలు చేస్తు న్నారని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బుధవారం మధ్యాహ్నం 2.30 గంటలకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై ఈడీ చార్జిషీట్ లో పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ఎంపి, సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షులు అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి బిఎస్ఎన్ భవన్ వరకు ప్రదర్శన నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మహేష్ కుమార్ మాట్లాడుతూ మా పేపర్ కి మా పార్టీ డబ్బులు ఇస్తే మనిలాండ్రింగ్ కేసు ఎలా వస్తుంది అని ప్రశ్నించారు. కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నేషనల్ హెరాల్డ్ కేసులో అక్రమ కేసులు పెట్టారని అన్నారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన సోనియా గాంధీ కుటుంబం పై అక్రమ కేసులను దేశ ప్రజలు క్షమించరు అని అన్నారు. రాహుల్ గాంధీ కుల సర్వేకు పూనుకుంటే మోడీకి భయమెందుకు అని నిలదీశారు. అక్రమ కేసులతో దేశ ప్రజల గొంతుకను నొక్కేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దేశంలో ప్రతి పక్షాల మీద 95 అక్రమ కేసులును కేంద్రంలోని బీజేపీ సర్కార్ బనాయించిందని అన్నారు. ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలపై మోదీ రాజకీయ స్వార్థానికి వాడుకుంటున్నారని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ అక్రమ కేసులకు భయపడేది లేదు అని అన్నారు. గాంధీ కుటుంబం మీద అక్రమ కేసులపై దేశ వ్యాప్తంగా భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

# నేడు టిపిసిసి ఆధ్వర్యంలో ఇడి కార్యాలయం ముందు నిరసన, ధర్నా

**హైదరాబాద్, ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** బీజేపీ, నరేంద్ర మోడీ రాజకీయ కక్ష సాధింపు ధోరణిని నిరసిస్తూ గురువారం ఉదయం 10గంటలకు హైదరాబాద్ ఈ.డి కార్యాలయం ముందు టిపిసిసి అధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాలు చేపడుతామని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌తెలిపారు. గాంధీభవన్‌లో బుధవారం మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్ష పూరితంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాకేంద్రాలలో కూడా డిసిసిల ఆధ్వర్యంలో ధర్నాలు చేయాలని పిలుపు నిచ్చింది.

## ఆదిలాబాద్ జిల్లాలో దుండగుల దుశ్చర్య

# పాఠశాల నీటి ట్యాంకులో విషప్రయోగం

### విద్యార్థులకు తృటిలో తప్పిన పెను ముప్పు

**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ధర్మపురిలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విష ప్రయోగం జరిగింది. అయితే ఇక్కడి సిబ్బంది అప్రమత్తతో విద్యార్థులకు ఎలాంటి హాని జరగలేదు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన వివరాలు ఇలావున్నాయి. ఈ పాఠశాలలో నీటి ట్యాంకు వుంది. ఈ ట్యాంకులో నిత్యం నీటిని నింపి నల్లాల ద్వారా సరఫరా చేస్తారు. శనివారం, ఆదివారం సెలవులు కావడంతో పాఠశాల మూసి వేయగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తయారు చేసే వంటగది కూడా మూసివుంచారు. అయితే సోమవారం ఉదయం సిబ్బంది వచ్చి వంట గదిని తెరిచి చూడగా వంటపాత్రలపై నురగ వుండడంతో పాటు దుర్వాసన రావడంతో అనుమానించారు. వెంటనే గదిని పరిశీలించగా ఒకచోట పురుగుల మందు డబ్బా లభించింది. దీంతో సిబ్బంది మరింత అనుమానించి విద్యార్థులు తాగే మంచి నీరు సరఫరా చేసే ట్యాంకులో పరిశీలించగా అందులోనూ విషయం కలిపినట్లు తేలింది. దీంతో వెంటనే అప్రమత్తమైన సిబ్బంది విద్యార్థులను మంచి నీటి ట్యాంకువద్దకు, నల్లాల వద్దకు రాకుండా దూరంగా వుంచారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రతిభ దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేబట్టారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ చేబట్టారు. దుండగులు కావాలనే ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు.

# సురానా గ్రూప్, సాయి సూర్య రియల్ ఎస్టేట్ కంపెనీలపై ఇడి దాడులు

**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరోసారి ఈడీ దాడులు కలకలం రేపాయి. ప్రముఖ వ్యాపార రంగ సంస్థ సురానా గ్రూప్‌తో పాటు రియల్ ఎస్టేట్‌లో అగ్రగామిసంస్థగా వున్న సాయి సూర్య డెవలపర్స్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అధికారులు బుధవారం మనీ లాండరింగ్ చట్టం, చీటింగ్‌కు సంబంధించిన కేసులపై దాడులు నిర్వహించి కీలక పత్రాలను జప్తు చేశారు. నగరంలోని బోయిన్‌పల్లి, జూబ్లీహిల్స్, సికింద్రాబాద్‌లలో గల రెండు సంస్థల కార్యాలయాలతోపాటు వీటి నిర్వాహకుల ఇళ్లలోనూ ఈ సోదాలు జరిగాయి. ఈ సంస్థ తరపున టాలీవుడ్‌కు చెందిన అగ్ర హీరో ఒకరు ప్రమోటర్‌గా వున్నారు. ఈ సంస్థ తరపున షాద్‌నగర్‌లో బడా రియల్ ఎస్టేట్ వెంచర్ వుంది. కాగా ఈ సంస్థలో ప్లాట్లు కొన్న కొందరు తమకు అన్యాయం జరిగిందని నగరంలోని మధురానగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్లాట్ల విషయంలో ఈ సంస్థ తమను మోసం చేసిందని బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై ఓవైపు పోలీసులు విచారణ చేస్తుండగానే ఈడీ అధికారులు రంగంలో దిగి దాడులు చేబట్టారు. దాడుల సందర్భంగా రెండు సంస్థల్లో వున్న కీలక పత్రాలను అధికారులు జప్తు చేశారు.

**సురానా చైర్మన్ ఇంటిలో సోదాలు**

సికింద్రాబాద్ బోయిన్‌పల్లిలోని హరి అంటు కార్డు మాస్టర్ ఎన్‌క్లేవ్‌లో నివాసం ఉంటున్న సాయి సూర్య డెవలపర్స్ కంపెనీ ఎండి నరేంద్ర సురానా ఇంటిలో బుధవారం తెల్లవారు జామునుంచి ఈడి అధికారులు సోదాలు నిర్వహించారు. చెన్నైలోని ఓ ప్రముఖ బ్యాంక్ నుంచి దాదాపు 3300 కోట్ల రూపాయలు రుణం తీసుకున్న సురానా కంపెనీ రుణాలను తిరిగి చెల్లించకుండా చేతులెత్తేయడంతో సురానా గ్రూప్‌పై సిబిఐ కేసు నమోదు అయింది.

# మెరిట్‌తోనే 5వ తరగతిలోకి ప్రవేశం

### ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి వర్షిణి

**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** తెలంగాణలోని సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతిలో ప్రవేశానికి మెరిట్ ప్రాతిపదికన మాత్రమే ప్రవేశం ఉంటుందని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి, సెట్ కన్వీనర్ అలుగు వర్షిణి స్పష్టం చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ఒక ప్రకటనలో సంక్షేమ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలను ఎంట్రెన్స్ ఎగ్జామ్‌లో వచ్చిన మార్కులు, ఖాళీల ప్రకారం భర్తీ చేస్తామన్నారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులకు వారు రిజిస్టర్ చేసుకున్న వారి మొబైల్ ఫోన్‌కు ఎస్ఎంఎస్ వస్తుందని చెప్పారు. అంతేకాకుండా ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపాల్ కూడా అధికారికంగా సమాచారం ఇస్తారని తెలిపారు. ఈ అంశంపై స్టూడెంట్స్, పేరెంట్స్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆయా పాఠశాలలో ఖాళీలను బట్టి విద్యార్థులకు ఫేజ్ 1, ఫేజ్ 2 తర్వాత దశలవారీగా సీట్లను కేటాయిస్తామని సెక్రటరీ వర్షిణి పేర్కొన్నారు.

## శనగ విత్తనానికి ఖమ్మం శాస్త్రవేత్త పేరు

# అశ్విని పేరుతో 4037 రకం విడుదల

**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** వ్యవసాయ పరిశోధనలకు చేసిన సేవలకు గుర్తింపుగా రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాకు చెందిన శాస్త్రవేత్త పేరును కొత్తగా రూపొందించిన శెనగ విత్తనానికి పెట్టారు. డాక్టర్ నన్నవత్ అశ్విని పేరును భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ ఒక శనగ 4037 రకానికి పెట్టింది. ఈ కొత్త రకం హెక్టారుకు 36.4 క్వింటాళ్ల దిగుబడిని ఇవ్వగలదు. ఈ మేరకు దీనికి సంబంధించి డైరెక్టర్ డాక్టర్ చెరుకుమల్లి శ్రీనివాసరావు అధికారికంగా వెల్లడించారు. ఖమ్మంజిల్లా కారేపల్లి మండలం గంగారం తండా కు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్త అశ్విని గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలు, వరదలో మునిగి మృతిచెందారు. శాస్త్రవేత్త అశ్విని మృతి చెందినప్పటికీ భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ కొత్తగా రూపొందించిన పూస శనగ రకానికి వ్యవసాయ శాస్త్రవేత్త నునావత్ అశ్విని పేరు పెట్టి అరుదైన గౌరవం ఇచ్చింది. కాగా అశ్విని రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ యూనివర్సిటీలో పీజీ పీహెచ్‌డి పూర్తిచేసి బంగారు పథకాలు సాధించారు. ఛత్తీస్‌ఘడ్ రాజధాని రాయపూర్‌లో వ్యవసాయశాస్త్రవేత్తగా ఉద్యోగం చేశారు. అక్కడ జరిగే సెమినార్‌లో పాల్గొనేందుకు వెళ్తున్న క్రమంలో మహబూబాబాద్ జిల్లా ఆలేరు వాగు సమీపంలో భారీ వరద ప్రవాహంలో మునిగి మృతి చెందారు.

## సింగరేణి చరిత్రలో చారిత్రక ఘట్టం

### ఒడిశాలోని నైని బొగ్గు బ్లాక్‌ను సింగరేణి ప్రారంభించడం సంతోషం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ చరిత్రలో ఇదొక చారిత్రాత్మక ఘట్టమని,ఈ అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వడం సంతృప్తినిచ్చిందని కేంద్రబొగ్గు,గనులశాఖ మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఒడిశాలోని నైని బొగ్గుబ్లాక్‌ను డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వర్చువల్‌గా ప్రారంభించారు. దీనిపై ట్విట్టర్ వేదికగా కేంద్రమంత్రి స్పందించి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చొరవలో తాను భాగస్వామి అయినందుకు ఆనందం వ్యక్తం చేశారు. 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రానికి వెలుపల మొట్టమొదటిసారి ఒడిశాలోని నైనిబ్లాక్‌లో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించిందని, బొగ్గు ఉత్పత్తిని విస్తరించడం పట్ల, భారత ఇంధన లభ్యత, ఆర్థిక ప్రగతిలోనానాటికీ పెరుగుతున్న తన భాగస్వామ్యం పట్ల సింగరేణి సంస్థకు ఇది గర్వించదగిన క్షణమని హర్షంవ్యక్తం చేశారు. ఇక సింగరేణి సంస్థ విజయపరంపరను ఇలాగే కొనసాగించాలని కిషన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

ఈశాన్య రైల్వే — టెండర్ ప్రకటన నం.27, తేది: 15.04.2025

Website : www.ner.indianrailways.gov.in E-mail : cos@ner.railnet.gov.in

ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా టెండర్‌లకు ఆహ్వానం

భారత రాష్ట్రపతి తరపున ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్ మేనేజర్, ఈశాన్య రైల్వే గోరఖ్‌పూర్-273012 ఈ క్రింది ఐటమ్‌ల సరఫరా నిమిత్తం ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా టెండర్‌లు కోరుతున్నారు. ఐటమ్ యొక్క పూర్తి వివరణ మరియు ఇతర నిబంధనలు వెబ్‌సైట్ www.ireps.gov.in పై అందుబాటులో ఉన్నాయి.

| ఐటమ్ నం. | టెండర్ నంబర్ | గడువు తేది | స్టోర్స్ యొక్క సంక్షిప్త వివరణ | సేకరణ పొందడానికి రిజర్వ్ ఆయినది |
|---|---|---|---|---|
| 1. | 29255050 | 19.05.25 | సరఫరా, స్థాపన మరియు కమిషనింగ్ వగైరా | RDSO |
| 2. | 26245121A | 19.05.25 | CMS క్రాసింగ్ యొక్క ఉత్పత్తి మరియు సరఫరా వగైరా | RDSO |
| 3. | 29251029 | 13.05.25 | ఎలక్ట్రిక్ పాయింట్ మెషిన్ పిట్ 16 కొరకు మోటార్ వగైరా | RDSO |
| 4. | 29245063B | 13.05.25 | సరఫరా, స్థాపన, టెస్టింగ్ & కమిషనింగ్ వగైరా | RDSO |
| 5. | 30250569 | 06.05.25 | 200VA, 750/415 V AC,I ఫేజ్, టైప్-II వగైరా | RDSO |
| 6. | 22240225 | 05.05.25 | హేంగర్ బ్లాక్ ఫర్ బోల్స్టర్ సస్పెన్షన్ టు వగైరా | ICF |
| 7. | 26245062D | 30.04.25 | ట్రై-ట్రస్సైడ్ యొక్క ఉత్పత్తి మరియు సరఫరా వగైరా | -- |
| 8. | 26245012D | 30.04.25 | ఎలాస్టిక్ రైల్ క్లిప్ MK-V విత్ ఫ్లాట్ టో ఫర్ వగైరా | RDSO |
| 9. | 26245106A | 30.04.25 | 01 మీటర్ లాంగ్ యొక్క తయారీ మరియు సరఫరా వగైరా | RDSO |

CPRO/S-04 ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్ మేనేజర్, గోరఖ్‌పూర్.

పైకప్పు పైన మరియు ఫుట్ బోర్డ్‌లపైన ఎప్పుడూ ప్రయాణం చేయవద్దు

వార్త

జాతీయ ప్రగతి అంటే వ్యక్తుల శ్రమ, శక్తి, నిజాయితీ. జాతీయ పతనం అంటే వ్యక్తుల సోమరితనం, స్వార్థం, దుర్గుణం.

-మార్షల్


# ముందే తెలిసింది

ఈ మధ్య తరచూ ఎండాకాలం ముందే వచ్చిందని తెగ విసవిసలుపోయిన జనానికి భారత వాతావరణ శాఖ అధిక ఎండలే కాదు, ఈ ఏడాది అధిక వర్షపాతం కూడా చూస్తామని ముందే హెచ్చరించింది. ఇది రైతాంగానికి తీపి కబురే. వ్యవసాయానికి పండగే ! ఎండా వానా కుక్కల నక్కల పెళ్లి అంటూ చిన్నతనంలో ఎండ కాసినప్పుడు ఉన్నట్టుండి వాన చినుకులు పడితే ఎగిరి గంతేసే వాళ్ళు. అది చిన్నప్పటి ముచ్చట. కాగా ఇప్పుడు కూడా అలాంటి ఆనందోత్సాహాలు వెల్లివిరిసినా రైతుకు ఎలా ఫీల్ అవ్వాలో ఓ నవ్వు నవ్వుకుని తేలికపడాల్సి వస్తోంది. దక్షిణాదిన ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురుస్తాయి. నైరుతి రుతుపవనాల సీజన్‌లో అధిక వర్షాలు కురియడం శుభసూచికం. కళ్ళెదుట అకాల వర్షాలను చూస్తూ పంటల నష్టాలను ముందుంచుకొని రైతు వాపోతున్న సందర్భాలు చూస్తున్నాం. ఎప్పుడు వర్షాలు పడతాయో, ఎప్పుడు వడగాల్పులు వీస్తాయో, ఊహించలేని పరిస్థితి. అందువల్లనే అశేష ప్రజానీకం ఆకాశం కేసి చూసి మరీ తమ దైనందిన కార్యక్రమాలను నిర్ణయించుకుంటున్నారు. ప్రకృతి బీభత్సాలను తిట్టుకుంటూ కూర్చోవడం రైతు వంతయ్యింది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల రైతాంగం ఈ అకాల వర్షాలకు, పిడుగు పాటులకు, మేఘాల అలజడికి బిక్కుబిక్కుమని కూర్చుంటున్నారు. తాజాగా ఐఎండీ వ్యవసాయదారులకు ఆశాజనక పరిస్థితులున్నాయన్న చల్లని కబురు చెప్పింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణ వర్షపాతం కంటే ఎక్కువగానే వర్షపాతం నమోదవుతుందని అంచనా వేశారు. ఈ సీజన్లో ఎల్‌నినో పరిస్థితులు ఎక్కువగా ఉండకపోవచ్చునని చెప్పింది. ఈ నాలుగు నెలల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదు అవుతుంది. దీర్ఘకాలిక సగటులో వర్షపాతం 105 శాతం నమోదవుతుందని ఐఎండిచీఫ్ మృత్యుంజయ మహాపాత్ర వెల్లడించారు. న్యూఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 1971-2020 మధ్యకాలంలో దీర్ఘకాల సగటు 87 సెంటీమీటర్లు మాత్రమే ఉండేదని పేర్కొన్నారు. భారత ఉపఖండంలో సాధారణం కన్నా అతి తక్కువ వర్షపాతం ఏర్పడే ఎల్‌నినో పరిస్థితులు ఈసారి దాదాపు తక్కువే. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు రాష్ట్రాలలో అధిక వర్షాలు వస్తాయని అంచనా. మహారాష్ట్ర ఒడిశా, ఛత్తీస్‌గఢ్ కర్ణాటకలో ఇలాంటి పరిస్థితులే ఉంటాయని దక్షిణాది రైతుకి మంచి రోజులు వచ్చాయని, ఐఎండి రైతులకు ఎంతో ఉపశమనం కలిగించే వాతావరణ వివరాలు అందించింది. దేశ జనాభాలో దాదాపు 42.3 శాతం మందికి ఈనాటి వ్యవసాయం జీవనోపాధి కల్పిస్తోంది. ఇదే సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ ఆధారిత స్థూల జాతీయోత్పత్తి 18.2 శాతం మేరకు అభివృద్ధికి దోహదపడే కాలంగా పరిగణిస్తున్నారు. దక్షిణ భారతదేశంలో సమృద్ధిగా వర్షాలు పడటంఖాయం. విశేషంగా చెప్పుకోదగినది ఏమంటే వడగాడ్పులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విపత్తుగా పరిగణిస్తూ నిర్ణయించి, ఎవరైనా వడదెబ్బకు గురై మరణిస్తే బాధిత కుటుంబానికి రూ.4 లక్షల పరిహారం ఇస్తామని ప్రకటించింది. ఇంత క్రితం వడదెబ్బ బాధితులకు ఆపద్బంధు పథకంకింద రూ. 50వేలు మాత్రమే ఉండేది. ఇక రైతుకు భీమా సౌకర్యం విషయానికొస్తే ఇన్సూరెన్స్ ప్రీమియం సొమ్మును కట్టించుకున్నా, మండలం ఒక యూనిట్‌గా భీమా విధానం ఉండడం వలన ఆ మండలం అంతా దెబ్బతింటే తప్ప దెబ్బ తిన్న రైతుకు వ్యక్తిగతంగా ఒనగూరే ప్రయోజనం ఏమీ ఉండదు. ఏదిఏమైనా వడగాల్పులు, అకాల వర్షాలు రైతుకు ఆందోళన కారణమే. దేశంలోనే రుతుపవన వేగాన్ని ప్రభావితం చేసే ఎల్‌నినో తాకిడి లేకపోవడం సర్వశుభకరం. ఇదిలా ఉంటే సాధారణ జనానికి ప్రస్తుతం పెరుగుతున్న ఎండలు చీకాకు తెప్పిస్తున్నాయి. దానికి తోడు ఎన్నో అవస్థలు ఇబ్బంది పెడుతున్నాయి. మొక్కలు నాటాలన్న స్పృహ లేనిప్రజల నిర్లక్ష్యపు చేష్టలతో పర్యావరణ విధ్వంసంపై దృష్టి పెట్టక పోవడంతో భానుడు చెలరేగిపోతున్నాడు. ఎండ వేడిమి, వడగాడ్పులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉత్తర భారతం క్రమంగా నిప్పుల కొలిమిలా తయారవుతోంది. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ యేడాది చలికాలంవణికిస్తే.. ఎండాకాలం ఉడికిస్తోంది. ఇలాంటి వివరీత వాతావరణ పరిస్థితులకు కారణం పర్యావరణ విధ్వంసమే. పాలకులతో పాటు, ప్రజలు కూడా ఇందుకు బాధ్యులే. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగి పొడి వాతావరణంతో వేడిమి వలన రేడియేషన్ పెరిగి భూమి బాగావేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగనుందని వాతావరణ శాఖ నిపుణుల విశ్లేషణ. ఏయేటి కాయేడు దేశంలో ఎండలు మండిపోతున్నాయి. ఇకపోతే ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగాచెప్పుకోవాలి. భూగర్భజలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు ఇందుకు కారణమయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా మంచినీటి సమస్య కూడా తీవ్రమైంది. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణానికి, పచ్చదనానికి మధ్య అవినాభావ సంబంధం ఉంది. తెలుగురాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలమవుతున్నాయి. ఉష్ణోగతలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి.మండే ఎండలకు తోడు రెండు రాష్టాల్లోను తాగు నీటికి కటకట ప్రారంభమైంది.వాతావరణ మార్పులు రైతు జీవితాల ను గందరగోళ పరుస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రైతును ఆదుకోవడంలో ప్రభుత్వాల బాధ్యత చెప్పుకోదగినది.



ఒక మనిషి అభివృద్ధికి, దిగజారడానికి స్వయంకృతమే కారణం అవుతుంది.

అబ్రహాంలింకన్



చేయగలిగే శక్తి ఉన్నవాడికంటే, చేయాలనే కోరిక ఉన్నవాడు ఎక్కువ చేయగలుగుతాడు.

జె.ముర్రే

# ప్రజావాక్కు



## టిఐఎస్‌లో తప్పులు సరిచేయాలి

టిచర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌లో చాలాపొరపాట్లు ఉన్నాయి. వాటిని సరిచేయడానికి ఉపాధ్యాయులకు డిడిఓ స్థాయిలో అవకాశం కల్పించాలి. తప్పులను సరిచేసేపని డిడిఓలకు అప్పగించాలి. డిసెంబర్ నెలనుంచి అప్డేట్ కోసం అవకాశం ఇస్తున్నామని ప్రస్తుతం సరిచేసుకోవడం సరికాదని అందువల్ల ఇప్పుడుజిల్లా విద్యాశాఖాధికారి వద్ద మాత్రమే అవకాశం ఇస్తున్నామని విద్యా శాఖ తెలుపుతోంది. టిచర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ నందు అప్లోడ్ చేసినప్పుడు ఉన్న సమాచారం, దాన్ని డిస్ప్లే అవుతున్న సమాచారానికి తేడా ఉంటున్నదని ఉపాధ్యాయ వర్గాలు తెలుపుతున్నాయి. టిచర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ నందు సాంకేతిక సమస్య వల్ల తప్పులు వస్తున్నాయి అనేది ఉపాధ్యాయులు చెబుతున్న సమాచారం. వీటిని సరిచేసుకునే అవకాశము ఉపాధ్యాయులకుఇవ్వకుండానే ఫెసియల్‌అటెండెన్స్ యాప్ నందు వివరాలు సరిగా ఉన్నాయని కన్ఫర్మేషన్ చేయమని ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయడం తగదు.

-వాసిలి సురేష్,నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## టెట్ నిబంధనలు మార్చాలి

టెట్ నిర్వహణలో ఉమ్మడిరాష్ట్రంలో ఉన్ననిబంధనలు ఇప్పటికీ అలాగే ఉన్నాయి. వాటిలో కొన్ని లోపాలు ఉన్నాయి. జాతీయ ఉపాధ్యాయ శిక్షణ మండలి రూల్స్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు టెట్‌పరీక్ష నిర్వహణ చేస్తున్నాము అని చెప్పున్నప్పటికి కొన్ని రకాల వ్యత్యాసాలు ఉన్నాయి. డిగ్రీ, డి.ఎడ్ చేసిన వారికి టెట్‌పేపర్ 2లోపరిధిలో జరిగే కేంద్ర టెట్‌లో అనుమతిఇస్తున్నారు. ఉమ్మడిఆంధ్రప్రదేశ్‌లో కూడా నాలుగు సార్లు అనుమతి ఇచ్చి తెలంగాణలో తొలగించారు. రిజర్వేషన్ అంశాలుకూడా కేంద్ర రాష్ట్ర టెట్‌లో వేర్వేరు ఉన్నాయి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

## భూభారతికి వందనం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన సంస్కరణలో భాగంగా భూభారతి అనే కొత్తపథకం తీసుకురావడం సంతోషకరం. ఈ పథకం ద్వారా వ్యవసాయ భూములు ఇండ్ల స్థలాలకు సంబంధించిన సమస్యలు కూడా పరిష్కారం కావాలి. భూ కబ్జాలు కొంతవరకు నివారణ అవుతాయి. ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన భూములు ఈ చట్టంలో ప్రత్యేకంగా పొందుపరచాలి. భూసమస్యలు, భూ వివాదాలుపరిష్కరించాలి.

-పి. నర్సింహా రెడ్డి, నల్లగొండ జిల్లా

## వ్యవసాయంపై మక్కువ పెంచుకోవాలి

భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్‌పార్టీ మీద అసహ్యంతో జాతిపిత మహాత్మా గాంధీ గారి గురించి నవభారత నిర్మాత పండిట్ నెహ్రూ గారి గురించి వక్ర చరిత్ర చెబుతూ, వీలైనప్పుడల్లా వాళ్ళను తక్కువ చేస్తూ పనికిమాలిన పటేల్ను పొగిడేస్తూ ముచ్చటగా మూడోసారి మోడీజీని ప్రధానిగా ఎన్నుకున్నందుకు మనకు తగిన శాస్తిజరిగింది. పేదవారికి, పెద్దవారితో చెలిమిఎప్పుడూ ప్రమాదమే. ఆనాటిరోజుల్లో నెహ్రూ కమ్యూనిస్టులతోనూ, రష్యాతో సరదాకి చెలిమి చేయలేదు. కమ్యూనిస్టులకి సమానత్వ భావం ఉంటుంది. పెట్టుబడిదారులు పేదవారిని ఉపయోగించుకుంటారు వారిని పొగుడుతూ ఉంటారు కేవలం పనిచేయించుకోవడానికే. ఊడిగం చేయించుకోవడానికే. మోడీగారు అమెరికాతో స్నేహానికి అర్రులు చాచుతూ ఉన్నారు. ట్రంప్ కంపు మన సరదా మనకు తీర్చేసింది. వ్యవసాయానికి పెద్దపీట వేయాలి. వ్యవసాయం చేయడానికి ప్రజలకు సాయం ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాధి నేతలు చేయాలి.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## చట్టాన్ని నిర్వీర్యం చేయడమే

కేంద్రం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల ఉపాధి హామీ లక్ష్యంనెరవేరడం కష్టంగా మారింది. భూమిని అబివృద్ధి చేసి సాగు యోగ్యంగా మార్చడం అనే పనిని చేయగలిగే పనుల నుండి కేంద్రం తీసివేయడం ఒక అనాలోచిత చర్య. అయితే దీనివల్ల నిరూపయోగం అయిన భూమిని చదును చేసి సాగు యోగ్యంగా మార్చడం మూలంగా ఎక్కువ మందికి ఒకే ప్లేస్ లో ఉపాధి దొరికే అవకాశం ఉంటుంది. అంత మాత్రమే కాదు ఎక్కువ మొత్తంలో సగటు కూలి లభిస్తుంది. ఇలా బహు విధాలుగా వ్యవసాయ కూలీలు బాగుపడే అవకాశం ఉంటుంది. ఇలాంటి పనిని తీసివేయడం దుర్మార్గమైన చర్య.

-భారత అవినాష్, జనగామ

## సర్వే ఫలితాలు నిరాశాజనకం

ఇటీవల రాష్ట్రంలో వివిధ పాఠశాల విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్ష చేసే సర్వేజరిగింది. ఫలితాలు నిరాశాజనకంగా ఉన్నాయి. విద్యార్థులు ఏకాగ్రత, ఉత్సాహంగా పాఠాన్ని, ఇంటి చదువునీ పట్టించక వృథా నష్టంకలిగించే వాటిలో నిమగ్నమవుతున్నారు. 15 ఏళ్ల వరకు ఉన్న వారిని పుస్తక పఠనం పై మంచి ఆసక్తి కలుగుతుంది. ఈ ప్రక్రియ సాధ్యమైన చోట్ల విద్యాభిమానులు, యువత, సంఘాల ప్రతినిధులతో చేస్తే చాలా మంచిది.

-బొల్లోజు మేఘానాథం, విశాఖపట్నం

మనవి — ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సంక్షోభంలో రొయ్యల సాగు!

**ఏ పంటఅయినా దేశ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి జరిగినప్పుడే ఆపంట సాగుచేసే రైతుల సేద్యం ఒడిదుడుకులు లేకుండా సాగుతుంది. అందుకు భిన్నంగా ఉన్నపంటలన్నీనేడు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. నేటి ఆక్వాసంక్షోభం అందులో భాగమే. దేశప్రజల కోసం కాకుండా, వ్యాపార లాభాల కోసం విదేశాలకు ఎగుమతే లక్ష్యంగా నేడు దేశంలో విచ్చలవిడిగా ఆక్వాసాగు జరుగుతున్నది. ఫలితంగా కొన్ని పంటల దిగుబడులు గణనీయంగా తగ్గి విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. అంతేకాకుండా ఆక్వాసాగువల్ల అనేక పర్యావరణ సమస్యలు ఏర్పడుతున్నాయి. దేశప్రజలకు ఆహారాన్ని అందించే విధంగా దేశంలో ఆక్వాసాగు పరిమితం కావాలి. దాణాఖర్చులు తగ్గేవిధంగా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవటం లేదా సబ్సిడీ ఇవ్వటం చేయాలి. యూనిట్‌కు రెండున్నర రూపాయలకే అందించాలి. దేశీయంగానే ఎక్కువగా రొయ్యల విక్రయం జరగాలి. అప్పుడే ఆక్వాసాగు సంక్షోభం నుండి బయటపడుతుంది.**

బొల్లిముంత సాంబశివరావు

రొయ్యల సాగులో భారతదేశం ప్రపంచంలో రెండవ స్థానంలో ఉంది. చేపల ఉత్పత్తిలో మూడవ స్థానంలో ఉంది. 2021-22లో చేపల ఉత్పత్తి 16.24 మిలియన్ టన్నులు. ఇందులో ఆక్వాకల్చర్ నుండి 12.12 మిలియన్ టన్నులు. ప్రపంచ మత్స్యఉత్పత్తిలో భారతదేశం 10శాతం పైగా ఉంది. ఆక్వారంగం ప్రాథమిక స్థాయిలో 2.8 కోట్లకు పైగా మత్స్యకారులు ఉపాధిని పొందుతున్నారు. కోట్లాది రూపాయల విదేశీమారక ద్రవ్యం భారత ప్రభుత్వానికి లభిస్తున్నది. ఆంధ్రప్రదేశ్లో 3.9 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతున్నది. ఇందులో 1.8 లక్షల ఎకరాల్లో రొయ్యల సాగు చేస్తున్నారు. మరో రెండు లక్షల ఎకరాల్లో చేపల సేద్యం జరుగుతున్నది. ఈసేద్యం కోసం 63,334 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. మొత్తం లక్షా 35 వేలమంది ఆక్వా కల్చర్ సాగు చేస్తున్నట్లు ఈక్రాపింగ్ ద్వారా తెలుస్తున్నది. వీరిలో 2.5 ఎకరాలలోపు సాగుచేస్తున్న రైతులు 95,277 మందికాగా, 2.5 నుంచి 5ఎకరాలలోపు సాగు చేస్తున్న వారు 22,358 మంది ఉన్నారు. 5 నుంచి 10 ఎకరాలు సాగు చేస్తున్నవారు 11,809 మంది ఉంటే, 10 ఎకరాల కన్నా ఎక్కువ సాగు చేస్తున్నవారు 6,398 మంది ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలు తెలుపుతున్నాయి. ప్రతిసంవత్సరం రాష్ట్రానికి 18లక్షల టన్నుల ఆక్వాఉత్పత్తుల ద్వారా 66వేల కోట్ల ఆదాయం వస్తుంది. భారతదేశం నుంచి జరిగే ఆక్వా ఎగుమతుల్లో 40శాతం ఏపి నుంచే జరుగుతున్నది. రాష్ట్రం నుంచి ఎక్కువగా చైనా, అమెరికా, ఐరోపా దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. రొయ్యల చెరువుల ఫలితంగా తీరప్రాంత గ్రామాల భూములు ఉప్పునీటి భూములుగా మారటంతో తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు తాగునీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. తాగునీటి సమస్యతో పాటు రొయ్యల చెరువులు తీరప్రాంత ప్రజల జీవితాలను అల్లకల్లోలంగా మార్చింది. నష్టాలపాలైన చాలామంది చిన్న, సన్నకారు రైతులు ఉన్న ఆస్తులు అమ్మకోవాల్సి వచ్చింది. మరోకవైపున కొద్దిమంది ఆక్వాసాగులో గుత్తాధిపత్యం వహించారు. సాంకేతిక పరికరాలతో అధిక రొయ్యల ఉత్పత్తి సాధించారు. ఆక్వా సాగు ఖర్చులు వేగంగా పెరిగాయి. అందుకు దాణా ధరల పెరుగుదల, కరెంట్ ఛార్జీలే కారణం. ఈ పెరుగుదల చిన్న సాగుదార్లకు భారంగా మారినా రొయ్యల ధర అనుకూలంగా ఉండటం వలన సాగును కొనసాగించారు. రొయ్యల సాగు ఎగుమతులపై ఆధారపడి ఉంది. మొత్తం సాగులో 90 శాతం ఎగుమతి జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్లో 27 ప్రాసెసింగ్ యూనిట్లు రొయ్యలను ఎగుమతి చేస్తున్నాయి. దేశీయ సాగుదార్లకు నాణ్యమైన వనామీ రొయ్యపిల్లలు లభ్యం కావటంలేదు. ఈ విషయంలో ఈక్వెడార్, ఇండోనేషియా, భారత్ కన్నా చాలాముందు ఉన్నాయి. అందువల్ల భారతదేశం కన్నా దిగుబడి ఎక్కువ ఉంది. ఫలితంగా భారత్ కన్నా ఆక్వా ఉత్పత్తులను తక్కువ ధరలకు ఎగుమతి చేస్తున్నాయి. ఈ దేశాల నుంచి మనదేశ సాగుదార్లు పోటీ ఎదుర్కొంటున్నారు. 2023-24లో రొయ్యల ఎగుమతి ద్వారా భారతదేశానికి 5.2 బిలియన్ల అమెరికా డాలర్ల ఆదాయం పొందింది. రాష్ట్ర జిడిపిలో ఆక్వారంగం కీలకపాత్ర ఉంది. 2023-24 ఆర్థికసంవత్సరంలో దేశంలో కోటి 84వేల టన్నుల మత్స్యఉత్పత్తులు జరగగా, 51.58 లక్షల టన్నుల ఉత్పత్తితో ఆంధ్రప్రదేశ్ దేశంలో మొదటి స్థానంలో ఉంది. రొయ్యల ఉత్పత్తిలో 76శాతం, చేపల ఉత్పత్తిలో 28శాతం,ఏపీలోనే జరుగుతున్నది. 2023-24 ఆర్థిక సంవత్సరంలోనే భారతదేశం నుంచి అమెరికాకు 2.55 బిలియన్ డాలర్ల సముద్ర ఆహార ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. అందులో 92శాతం రొయ్యలే. వ్యవసాయ



అనుబంధ రంగాల స్థూల ఆదాయ నిష్పత్తిలో 9.15శాతం ఆక్వారంగం నుంచే వస్తున్నది. రొయ్యల దాణా రేట్లు నిరంతరం పెరుగుతూ ఉంటే, గత మూడు సంవత్సరాలుగా రొయ్యల ధర తగ్గుతూ ఉంది. 2022లో 30కౌంట్రొయ్య ధర 600 నుండి 400లకు పడిపోయింది. 60 కౌంటధర 400 నుంచి 250రూపాయలకు, 80 కౌంట్ 310నుంచి 220 రూపాయలకు ధరతగ్గింది. ఫలితంగా రొయ్యసాగుదార్లు తీవ్రంగా నష్టపోయారు. ధరలు తగ్గి నష్టపోతున్న తమను ఆదుకోవాలని రొయ్యసాగు రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వం రొయ్యలకు మద్దతుధర ప్రకటించి రైతులకు మేలుచేసినట్లు చెప్పుకుంది. వంద కౌంట్ కిలోరొయ్యల సాగుకి 270 సాగు ఖర్చుగా ఉంటే, వైసీపీ ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర 210 రూపాయలు మాత్రమే. ఈ మద్దతు ధర రైతులకు ఏ మాత్రం ప్రయోజనకరంగా లేదు. వైసీపీ ప్రభుత్వం రొయ్యలసాగు రైతులకు విద్యుత్ యూనిట్‌కు 1.50 రూపాయలకే ఇస్తున్నట్లు ప్రకటించి దాన్ని ఆక్వాసాగు రైతులందరికీ సరఫరా చేసింది. ఏడాది గడిచిన తర్వాత చిన్నరైతులకే దాన్ని పరిమితం చేసి మిగతా రైతుల నుంచి యూనిట్‌కు 3.50 రూపాయలు వసూలు చేసింది. ఒక ఎకరాచెరువుకు నెలకు 7,700 యూనిట్లు అవసరం. యూనిట్‌కి 3.50 రూపాయల వలన ఆ నెలకు 26 వేలు చెల్లించాలి. ఇది ఆక్వారైతులకు చాలా భారంగా మారింది. అసలే సంక్షోభంలో ఉన్న ఆక్వా సాగుదారులను ట్రంప్ విధించిన సుంకాలు మరింత సంక్షోభంలోకి నెట్టింది. భారతదేశం నుంచి దిగుమతి చేసుకునే రొయ్యలపై 27శాతం సుంకాన్ని విధించాడు. ఇదికాక భారతదేశ రొయ్యలపై అమెరికా యాంటిడంపింగ్ డ్యూటీతోపాటు 5.7శాతం కౌంటర్వైలింగ్ సుంకం వసూలు చేస్తున్నది. ఈసుంకాలన్నీ కలిపి 35శాతంపైగా ఉన్నాయి. మొత్తం సుంకాలను కలుపుకుంటే లక్షరూపాయల విలువ చేసే రొయ్యలపై 35 వేల దాకా సుంకం కట్టాలి. దీనికి ప్యాకింగ్ ఖర్చులు అదనం. భారతదేశ నుంచి దిగుమతి చేసుకునే రొయ్యలపై 27 శాతం సుంకం విధించిన అమెరికా ఈక్వెడార్ వంటి ఎగుమతిదారులపై 10శాతం సుంకం మాత్రమే విధించింది. వియత్నాం, థాయిలాండ్, జపాన్ దేశాలు, భారతదేశం నుంచి షిపుడొస్ కొనుగోలు చేసివాటిని ప్రాసెస్చేసి అమెరికాకు ఎగుమతి చేస్తాయి. ఇప్పుడు అమెరికా విధించిన సుంకంవల్ల ఆదేశాలు భారత్ నుంచి ఆర్డర్లు రద్దు చేసుకున్నాయి. మరోక వైపున రైతుల నుంచి సేకరణను ఎగుమతి దారులు రద్దు చేసుకున్నారు. యూరోపియన్ యూనియన్లో భారత ఎగుమతిదారులు 50శాతం తనిఖీ రేట్లు, 4నుండి 7శాతం దిగుమతి సుంకంతో సహా నానా టారిఫ్ అడ్డంకులు ఎదుర్కొంటున్నారు. వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ దేశాలతో ఫ్రీట్రేడ్ అగ్రిమెంట్ కింద జీరో డ్యూటీని పొందాయి. దీనివల్ల వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ మార్కెట్‌ను ఆక్రమించాయి. అమెరికా సుంకం పేరుతో భారత వ్యాపారులందరూ సిండికేట్‌గా ఏర్పడి రొయ్యల కొనుగోలు ధరలు తగ్గించారు. ఫలితంగా రొయ్యసాగుదార్లు తీవ్రనష్టాలను ఎదుర్కొంటున్నారు. నష్టాలతో ఆక్వాసాగుచేయలేమని పశ్చిమగోదావరి జిల్లాలో ఆక్వా సాగుకి పంటవిరామం ప్రకటించారు. ఆక్వా సంక్షోభంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కమిటీవేసి, కేంద్రానికిలేఖ రాసి చేతులు దులుపుకున్నారు. ఏ పంటఅయినా దేశ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి జరిగినప్పుడే,ఆపంట సాగు చేసే రైతుల సేద్యం ఒడిదుడుకులు లేకుండా సాగుతుంది. అందుకు భిన్నంగా ఉన్నపంటలన్నీ నేడు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. నేటి ఆక్వా సంక్షోభం అందులో భాగమే. దేశప్రజల కోసం కాకుండా, వ్యాపార లాభాల కోసం విదేశాలకు ఎగుమతే లక్ష్యంగా నేడు దేశంలో విచ్చలవిడి ఆక్వా సాగు జరుగుతున్నది. ఫలితంగా కొన్ని పంటల దిగుబడులు గణనీయంగా తగ్గి విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. అంతేకాకుండా ఆక్వా సాగువల్ల అనేక పర్యావరణ సమస్యలు ఏర్పడుతున్నాయి. దేశ ప్రజలకు ఆహారాన్ని అందించే విధంగా దేశంలో ఆక్వాసాగు పరిమితం కావాలి. దాణా ఖర్చులు తగ్గేవిధంగా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవటం లేదా సబ్సిడీ ఇవ్వటం చేయాలి. యూనిట్‌కు రెండున్నర రూపాయలకే అందించాలి. దేశీయంగానే ఎక్కువగా రొయ్యల విక్రయం జరగాలి. అప్పుడే ఆక్వాసాగు సంక్షోభం నుండి బయటపడుతుంది. •

# ఆత్మవిశ్వాసంతో విజయపథంలోకి!

మామిండ్ల శ్రీనివాస్

పరీక్షలు విద్యార్థుల జీవితంలో ఒక భాగం. అవి మనం నేర్చుకున్నవి ఎంత వరకు అర్థమైందో అంచనా వేయడానికి ఉపయోగపడతాయి. కానీ, పరీక్షలే జీవితం అన్న భావన పూర్తిగా తప్పు. జీవితం అనేక అవకాశాలు, అనేక అనుభవాలతో కూడి ఉంటుంది. ఒక పరీక్షలో విఫలమయితే జీవితం మొత్తం అంధకారంగా మారిపోదు. ప్రతి పరీక్ష ఓ అంచనా మాత్రమే, కానీ అది విజయం లేదా వైఫల్యాన్ని నిర్దేశించే చివరి అంకం కాదు. ఈ రోజుల్లో విద్యార్థులు పరీక్షల ఒత్తిడికి గురవుతున్నారు. మంచి ర్యాంకులు, అత్యుత్తమ మార్కుల కోసం శ్రమిస్తూ మానసికంగా ఒత్తిడికి లోనవుతున్నారు. కొందరు విద్యార్థులు పరీక్షలలో విఫలమైతే ఆత్మవిశ్వాసాన్ని కోల్పోతున్నారు. మరికొందరు తీవ్ర మానసిక సంఘర్షణకు గురై కుంగిపోతున్నారు. ఇది వారి భవిష్యత్తును ప్రభావితం చేసే ప్రమాదం ఉంది. వాస్తవానికి, ఒక పరీక్షలో వచ్చిన మార్కులు వారి జీవితాన్ని నిర్ణయించలేవు. ప్రతివ్యక్తికీ ప్రత్యేకమైన సామర్థ్యాలు ఉంటాయి. కొంతమందికి గణితం బలంగా ఉండవచ్చు, మరికొందరికి భాషలు, సైన్స్, కళలు, క్రీడలు బలంగా ఉండవచ్చు. మార్కులు మాత్రమే కాదు, మన నైపుణ్యాలు, సృజనాత్మకత, ఆలోచనా విధానం కూడా మన విజయంలో కీలక పాత్ర వహిస్తాయి. విజయానికి మార్గాలు అనేకం పరీక్షలలో విఫలమైన వారు జీవితంలో గొప్ప విజయాలు సాధించిన అనేక ఉదాహరణలు ఉన్నాయి. అల్బర్ట్ ఐన్‌స్టీన్ చిన్నప్పుడు మంచి విద్యార్థి కాలేదు, కానీ ఆయన ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త అయ్యారు. థామస్ అల్వా ఎడిసన్ అనేకసార్లు విఫలమయ్యారు, కానీ ప్రపంచాన్ని మార్చిన పరిశోధనలు చేశారు. ఇవే కాకుండా,జీవితంలో విజయం అనేక మార్గాల్లో సాధించవచ్చు. ఒక రంగంలో విఫలమైనప్పుడే, ఇంకో రంగంలో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుంది. మనకు ఆసక్తి ఉన్న విషయాలను అర్థంచేసుకుని, వాటిని అభివృద్ధి చేసుకుంటే, మరింత మంచి భవిష్యత్తును సృష్టించుకోవచ్చు. పరీక్షలు అనేవి ఒకఅంచనా మాత్రమే పరీక్షలు అవసరమే, కానీ అవి మన వ్యక్తిత్వాన్ని నిర్ణయించలేవు. విద్య అనేది మార్కులకే పరిమితంకాదు. మంచి వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, పరిశీలనా శక్తి, క్రమశిక్షణ కూడా విజయానికి కీలకం. విద్యార్థులు పరీక్షలపై భయపడకుండా, వాటిని ఒక అవకాశంగా భావించాలి. ఒక పరీక్షలో సరిగ్గా రాయకపోయినా, తదుపరి అవకాశాలను వినియోగించుకోవచ్చు. ప్రతిసారి కొత్తగా నేర్చుకోవడానికి ప్రయత్నించాలి. విఫలమైనా మనలో ఉన్నశక్తిని గుర్తించి, ముందుకుసాగాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భూమిక తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై ఎక్కువ ఒత్తిడి తేవకూడదు. పరీక్షలు ముఖ్యమైనవే, కానీ అవి జీవితాన్ని నిర్ణయించే అంశాలు కావు. పిల్లలకు ప్రోత్సాహం ఇవ్వాలి, వారి ఆసక్తులను గుర్తించాలి. వాళ్లను మార్కుల కోసం ఒత్తిడికి గురిచేయకుండా, వారి నైపుణ్యాలను మెరుగుపరిచేలా ప్రేరేపించాలి. పరీక్షలు కేవలం ఒక అంచనా వేసే పద్ధతి మాత్రమే. అవి జీవితాన్ని నిర్ణయించలేవు. ఒకసారి మార్కులు తక్కువ వచ్చినా, అది జీవితాంతం ప్రభావం చూపదు. కష్టపడి పని చేస్తే, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే, విజయం తప్పక వస్తుంది. కాబట్టి, విద్యార్థులు పరీక్షలకు భయపడాల్సిన అవసరం లేదు. పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమే, గమ్యం కాదు. విజయానికి అనేక మార్గాలు ఉన్నాయి. పట్టుదలతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే, నిజమైన విజయం సాధించవచ్చు. •

# రాయల్ డిసీజ్ పై అవగాహనే ప్రధానం

డి. జె మోహాన రావు

ప్రపంచ రక్తస్రావ రుగ్మతల సంఘం (వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ హిమోఫీలియా డబ్లుఎఫ్హెచ్) స్థాపకులు ఫ్రాంక్ ష్నాబెల్ పుట్టినరోజును పురస్కరించుకుని విశ్వవ్యాప్తంగా ప్రపంచ హిమోఫిలియా దినోత్సవాన్ని 1989 నుండి ప్రతీ ఏడాది ఏప్రిల్17న హిమోఫిలియాతో పాటుగా ఇతర జన్యు రక్తస్రావ రుగ్మత వ్యక్తుల జీవితాలను మెరుగుపరిచేందుకు అంకితమైన లాభాపేక్షలేని అంతర్జాతీయసంస్థ ప్రపంచ రక్తస్రావ రుగ్మతల సంఘం ఆధ్వర్యంలో జరుపుతారు. ఈ సంస్థని 1963లో ఫ్రాంక్ ష్నాబెల్ స్థాపించారు. ఈయన తీవ్రమైన హిమోఫిలియాతో జన్మించారు. ఈసంస్థ ప్రధాన కార్యాలయం కెనడాలోని మాంట్రియల్‌లో ఉంది. ఇది 147 దేశాలలో సభ్య సంస్థలను కలిగిఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థనుండి అధికారిక గుర్తింపు పొందింది. ఈ రోజున రక్తస్రావం రుగ్మతలతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యచికిత్స కోసం అవగాహన కలిగిస్తారు. ఈ సంవత్సరం థీమ్ అందరికీ అందుబాటులోఉంది. రక్తస్రావ రుగ్మతలు ఉంటూ నిర్ధారణ చేయబడిన మహిళలు, బాలికలు ఇప్పటికీ ఉన్నారని, ఒక వేళ వ్యాధి మూలాలు ఉన్నవారికి తక్కువ సేవలు అందుతున్నాయని, వీటిని మార్చవలసిన బాధ్యత సమాజానికి ఉందని ఈ ఇతివృత్త సారాంశం. ఇతివృత్తం కేవలం అవగాహన గురించి మాత్రమే కాదు. లింగంతో సంబంధం లేకుండా అందరూ వారికి అవసరమైన రోగ నిర్ధారణ, చికిత్స, సంరక్షణను పొందేలా చూసుకోవాలని, ఈ సంవత్సరం ఇతివృత్తం ఆరోగ్య సంరక్షణలో సమానత్వ ప్రాముఖ్యతను, రక్తస్రావం రుగ్మతలు ఉన్న మహిళలు, బాలికల అవసరాలకు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు కలుపుకొని ప్రతిస్పందించేలా ఉండవలసిన అవసరాన్ని నొక్కి చెబుతుంది. ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం 2025 అనేది రక్తస్రావం రుగ్మతలు వివక్ష చూపవని, మన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు కూడా వివక్ష చూపకూడదని గుర్తుచేస్తుంది. హిమోఫిలియా, ఇతర రక్తస్రావం రుగ్మతల గురించి అవగాహన పెంచడం. ఈ పరిస్థితుల వల్ల బాధపడే వ్యక్తులకు మద్దతును అందించడం. రోగ నిర్ధారణ చికిత్సకు మెరుగైన ప్రాప్యత కలిగించడం ప్రధాన లక్ష్యాలు. హిమోఫిలియా వ్యాధి మొదటిగా పురాతన ఈజిప్టులో కనిపించింది. అయితే 19వ శతాబ్దంలో ఇంగ్లాండ్‌కు చెందిన విక్టోరియా రాణి ద్వారా ఈ వ్యాధి ఆమె వారసులకు వ్యాపించింది. అలాగే 19, 20వ శతాబ్దాలలో ఇంగ్లండ్, జర్మనీ, రష్యా, స్పెయిన్ రాజకుటుంబాలను ప్రభావితం చేసినందున ఈ వ్యాధిని కొన్నిసార్లు రాయల్ డిసీజ్ లేదా రాజరిక వ్యాధి అని పిలుస్తారు. హిమోఫిలియా అరుదైన జన్యుపరమైన వంశపారంపర్య రక్తస్రావ రుగ్మత. దీనిలో రక్తం సాధారణంగా గడ్డ కట్టదు. రక్త ప్రసరణ వ్యవస్థలో రక్తం గడ్డకట్టడానికి కొన్ని రసాయనాలు ఉంటాయి. వాటిని గడ్డకట్టే కారకాలని అంటారు. ఇవి రక్తం గడ్డకట్టడానికి సహాయపడతాయి. ఒక




వ్యక్తి రక్తంలో ఈ కారకాలు సాధారణ మొత్తంలో లేనప్పుడు లేదా రక్తం గడ్డకట్టడానికి అవసరమైన గడ్డకట్టే కారకం ప్రోటీన్‌లను తయారుచేయడానికి సూచనలను అందించే జన్యువులలో పరివర్తన (మ్యుటేషన్) లేదా మార్పువల్ల హిమోఫిలియా సంభవిస్తుంది. ఈవ్యాధిఉన్న వారికి చిన్నగాయాల నుండికూడా దీర్ఘకాలిక రక్తస్రావం జరుగుతుంది. ఈ వ్యక్తులు గాయపడినప్పుడు, శస్త్రచికిత్స చేయించుకున్నప్పుడు ఎక్కువసేపు రక్తస్రావం అవుతుంది. కొన్ని సందర్భాల్లో కీళ్లలో, మెదడులో కూడా అంతర్గత రక్తస్రావం సంభవించవచ్చు. ఫ్యాక్టర్ 8ప్రోటీన్ లోపం హిమోఫిలియా-ఎ, ఫ్యాక్టర్ 9 ప్రోటీన్ లోపం హిమోఫిలియా -బి, ఫ్యాక్టర్ 9 ప్రోటీన్ లోపం హిమోఫిలియా -సి వ్యాధులను కలుగజేస్తాయి. దీనికి కారణమయ్యే జన్యువు 'ఎక్స్' క్రోమోజోములో ఉంటుంది. అందువలన పురుషులు ఎక్కువగా ప్రభావి తమవుతారు. ఈ జన్యువును కలిగిన తల్లి ఒక వేల మగ బిడ్డను ప్రసవిస్తే ఆ అబ్బాయి కూడా ఈ వ్యాధి బారినపడే అవకాశం యాభై శాతం, అదే ఆడ పిల్లకు జన్మనిస్తే ఆ పాప క్యారియర్‌గా ఉండే ప్రమాదం యాభై శాతం ఉంది. అందువల్ల హిమోఫిలియా పురుషులలో ఎక్కువగా కనిపిస్తుంది. అయినప్పటికీ ఇది స్త్రీలను ప్రభావితం చేస్తుంది. దీనివల్ల అమ్మాయిలలో ఋతుస్రావం, ప్రసవానికి ఇబ్బందులు ఏర్పడతాయి. ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యాధిగలవారు సుమారు నాలుగు లక్షల మంది ఉన్నారు. వాస్తవంగా ప్రపంచవ్యాప్తంగా హిమోఫిలియాతో నివసిస్తున్న వారిలో 75శాతం కంటే ఎక్కువ మందిని ఇంకా గుర్తించలేదు. అన్ని దేశాల జాతుల మధ్య సమానంగా పంపిణీచేయబడింది. ఇది పదివేలసజీవ జననాలలో ఒకరికి ఈ వ్యాధిసోకే అవకాశం ఉంది. మొత్తం హిమోఫిలియా జనాభాలో 80శాతం నుండి85శాతం వరకు హిమోఫిలియా 'ఎ' రకం వారు ఉన్నారు. భారతదేశంలో సుమారు 1,36,000 మంది బాధితులు ఉన్నారు. ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉండవచ్చు. ఎందుకంటే ఈ వ్యాధి నిర్ధారణ కానివారు చాలామంది ఉండవచ్చు. ప్రపంచంలో మనదేశం రెండవ స్థానంలో ఉంది. వ్యాధి ఉన్న వారి మోకాలు, మోచేతులు, చీలమండలు, కణజాలం, కండరాలలో కూడా భారీ అంతర్గత రక్తస్రావం ఏర్పడుతుంది. ప్రభావిత ప్రాంతాల్లో వాపు, నొప్పివంటి పరిణామాలకు దారితీస్తుంది. ప్రభావితమైన శరీర భాగాలకు శాశ్వత నష్టం కలుగుతుంది. ముఖ్యంగా మెదడులో రక్తస్రావం జరిగినప్పుడు అది ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంది. తేలికపాటి లేదా మితమైన హిమోఫిలియా బాల్యం లేదా కౌమారదశలో కనిపిస్తుంది. వీరిలో ఆకస్మిక రక్తస్రావం అసాధారణం. తీవ్రమైన హిమోఫిలియా సాధారణంగా జీవితంలోనిమొదటి కొన్ని నెలల్లో కనబడుతుంది. వీళ్ళల్లో తరచుగా అంతర్గత రక్తస్రావం జరుగుతుంది. ఇది బహుళ అవయవాలపై ప్రభావం చూపుతుంది. కీళ్ళల్లో రక్తస్రావం తరచుగా పునరావృతమైతే కీళ్ళ హిమోఫిలియాకు దారితీస్తుంది. హిమోఫిలియా అనేది వంశపారంపర్యంగా వచ్చేవ్యాధి కావున దీనిని నివారించలేం. వీరు శస్త్రచికిత్సలు, దంత చికిత్సలకు ముందు వైద్యులకు తెలియజేయాలి. సమతుల్య ఆహారం, సరైన పోషకాహారం హిమోఫిలియా ఉన్నవారుసాధారణ జీవితాన్ని గడపడానికి సహాయపడతాయి. సరైనచికిత్స,జాగ్రత్తలతో హిమోఫిలియా ఉన్నవారు సాధారణ జీవితం గడపగలరు. •

# 4 నెలల్లో 85 వేల వీసాలు జారీచేసిన చైనా!



## భారత్‌పట్ల అంతకంతకూ పెరుగుతున్న బంధం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** అమెరికాతో వాణిజ్య యుద్ధం చేస్తున్న చైనా, ఇప్పుడు అనివార్యంగా భారతదేశానికి తన స్నేహ హస్తం చాస్తోంది. ఇప్పటికే ట్రంప్ చైనా ఉత్పత్తులపై సుంకాలను 245శాతానికి పెంచేసారు. అయినా కూడా చైనా వెనకడుగు వేయడంలేదు. సరికదా తనకు పొరుగునే ఉన్న భారత్‌తో కలిసి పనిచేసేందుకు తహతహలాడుతోంది. ఇందుకు సూచనగా భారత్‌లోని చైనా రాయబార కార్యాలయం, ఈ ఏడాది జనవరి 1 నుంచి ఏప్రిల్ 9 మధ్య భారతీయ పౌరులకు 85,000 కంటే ఎక్కువ వీసాలను జారీ చేసింది. ఇరుదేశాల ప్రజల మధ్య ఉన్న సంబంధాలను మరింత పెంపొందించడానికి చైనా చేస్తున్న ప్రయత్నంగా దీనిని చెప్పుకోవచ్చు.గతంలో ఎన్నడూ లేని విధంగా చైనా ఇప్పుడు భారతీయులకు అధికంగా వీసాలు ఇస్తోంది. చైనా 2023 సంవత్సరం మొత్తానికి 1,80,000 ఇస్తే, ఈ ఏడాది మొదటి 4 నెలల్లోనే 85,000కు పైగా వీసాలు జారీ చేసింది. దీనికి ప్రధాన కారణం, గతేడాది చైనా వీసా దరఖాస్తు విధానాన్ని మార్చింది. అనేక సడలింపులు కూడా ఇచ్చింది.

ఈ నయా వీసా నిబంధనల ప్రకారం, భారతీయ దరఖాస్తుదారు ఇకపై చైనా వీసా కోసం దరఖాస్తు సమర్పించే ముందు ఆన్‌లైన్‌లో అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోవాల్సిన అవసరం లేదు. నేరుగా వీసా కేంద్రాల్లోనే ఆ పని పూర్తి చేయవచ్చు. 180 రోజుల కంటే తక్కువ కాలం చైనాలో బస చేయడానికి వీసా కావాలన్నా, స్వల్పకాలిక, సింగిల్, డబుల్ ఎంట్రీ వీసాలు కావాలన్నా గతంలో వేలిముద్రలు, బయోమెట్రిక్ డేటాను అందించాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ఆ అవసరంలేదు. అంతేకాదు చైనా రాయబార కార్యాలయం వీసా దరఖాస్తు రుసుములను కూడా తగ్గించింది. అమెరికా అధ్యక్షుడు పలు దేశాలపై ప్రతీకార సుంకాలు విధించి వాణిజ్య యుద్ధం ప్రారంభించారు. దీనితో ప్రపంచ మార్కెట్లు భారీగా నష్టపోయాయి. దీనితో కాస్త వెనక్కు తగ్గిన ట్రంప్, చైనా మినహా మిగతా దేశాలకు 90రోజులపాటు టారిఫ్‌రిలీఫ్ ఇచ్చారు. కానీ చైనాపై సుంకాల మోతమోగించారు. ఏకంగా 245శాతానికి సుంకాలు పెంచారు. దీనితో అమెరికాపై 125 శాతం మేర సుంకాలు విధించి చైనా ప్రతీకారం తీర్చుకుంది. దీనితో ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ఆర్థికశక్తుల మధ్య వాణిజ్యయుద్ధం తారస్థాయికి చేరింది. ఈ నేపథ్యంలోనే అమెరికాతో జరుగుతున్న వాణిజ్య యుద్ధంలో,తమకు మద్దతుగానిలవాలని భారత్, సహాపలుదేశాలను చైనాకోరింది. భారత్‌లోని చైనా రాయబారకార్యాలయ ప్రతినిధి యు జింగ్ గతవారం మాట్లాడుతూ, చైనా,భారత్ ఆర్థిక, వాణిజ్య సంబంధం పరస్పర ప్రయోజనంపై ఆధారపడి ఉంటుంది. అందుకే రెండు అతిపెద్ద అభివృద్ధి చెందుతున్న దేశాలుగా ఇండియా, చైనాలు ఐక్యంగాఉండి, అమెరికా వాణిజ్య యుద్ధానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు.



## సిఇసి, ఇసిల నియామకంపై
# మే 14న విచారణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** సిఇసి, ఇసిల నియామక చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించేందుకు సుప్రీంకోర్టు తేదీని నిర్ణయించింది. అన్ని పిటిషన్లపై మే 14న విచారించనున్నట్లు సర్వోన్నత న్యాయస్థానం తెలిపింది. ఓ పిటిషన్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్.. ఈవిషయంలో త్వరగా విచారణ జరపాలని సర్వోన్నత న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం వచ్చే నెలలో విచారణకు తేదీని నిర్ణయించింది. భూసేకరణతో పాటు అనేక ఇతర కీలకమైన కేసులను ఈ రోజు ధర్మాసనం విచారిస్తుందని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. అయితే, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగిస్తూ 2023లో కేంద్రం చట్టాన్ని తీసుకువచ్చింది. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టగా ఆమోదం పొందింది. అయితే, కమిటీ నుంచి సుప్రీంకోర్టు సిజెఐని తొలగించి కేంద్ర న్యాయశాఖ మంత్రికి చోటు కల్పించడంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. కొత్త చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్జీవో అయిన అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) తరపున ప్రశాంత్ భూషణ్ సుప్రీంకోర్టులో హాజరయ్యారు. ఎన్నికల కమిషనర్లను ప్రధాని, ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన స్వతంత్ర కమిటీ నియమించాలని ఆయన గతంలో కోర్టును కోరారు. అలాకాకుండా ప్రభుత్వమే నియమిస్తే ప్రజాస్వామ్యానికి ప్రమాదమని సుప్రీంకోర్టు 2023లో ఇచ్చిన తీర్పు హెచ్చరించిందని.. కానీ, ఆ కమిటీలో ప్రధాన న్యాయమూర్తిని తొలగిస్తూ మంత్రికి చోటిస్తూ కేంద్రం కొత్త చట్టం తెచ్చిందన్నారు. చట్టాన్ని సవాల్ చేస్తూ కాంగ్రెస్ నేత జయా ఠాకూర్‌తో పాటు పలువురు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు.




## లాకమిషన్ చైర్మన్‌గా
# దినేశ్ మహేశ్వరి బాధ్యతల స్వీకరణ

**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ దినేశ్ మహేశ్వరి 23వ లా కమీషన్ చైర్ పర్సన్‌గా నియమితులయ్యారు. లా కమీషన్ చైర్మెన్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు న్యాయవాది హితేశ్ జైన్, ప్రొఫెసర్ డీపీ వర్మలు కమీషన్‌లో సభ్యులుగా నియమితులయ్యారు. ఏప్రిల్ 15,2025 నాడు వాళ్లు ఛార్జ్ తీసుకున్నారు. ఆగస్టు 31, 2027న వాళ్ల పదవీ కాలం పూర్తి అవుతుంది. కేంద్ర న్యాయ మంత్రిత్వాశాఖ దినేశ్ మహేశ్వరి నియామకంపై ట్వీట్ చేసింది.

రాజస్థాన్‌లో సుమారు రెండు దశాబ్దాల పాటు లాయర్‌గా జస్టిస్ మహేశ్వరి ప్రాక్టీసు చేశారు. ఆ తర్వాత 2004లో ఆయన రాజస్థాన్ హైకోర్టు బెంచ్‌కు పదోన్నతి పొందారు. అలహాబాద్ హైకోర్టులో జడ్జిగా చేశారు. మేఘాలయా హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా, కర్నాటక హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా కూడా చేశారు. 2019 జనవరిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఆయన పదోన్నతి పొందారు. 2023 మేలో రిటైర్ అయ్యే వరకు ఆయన సుప్రీంకోర్టులో జడ్జిగా చేశారు. లా కమీషన్ సభ్యుడిగా నియమితులైన హితేశ్ జైన్ పరినం లా అసోసియేట్స్‌లో మేనేజింగ్ పార్టనర్‌గా ఉన్నారు. ముంబై ప్రదేశ్ బిజెపిలో వైస్ ప్రెసిడెంట్‌గా చేస్తున్నారు. రెండు దశాబ్ధాల నుంచి ఆయన లాయర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. సివిల్, క్రిమినల్, కమర్షియల్, రాజ్యాంగ అంశాల్లో అనుభవం ఉన్నది. మహారాష్ట్ర తరపున ముంబై హైకోర్టులో, సుప్రీంకోర్టులో స్పెషల్ కౌన్సిల్‌గా హాజరయ్యారు. 22వ భారత లా కమీషన్‌లో ప్రొఫెసర్ వర్మ పూర్తి స్థాయి సభ్యుడిగా చేశారు. న్యాయ విద్య బోధనలో ఆయనకు నాలుగు దశాబ్ధాల అనుభవం ఉన్నది. పబ్లిక్ ఇంటర్నేషనల్ లా, మానవ హక్కుల చట్టాల్లో ఆయన విశేష అనుభవం ఉన్నది. నేషనల్ జుడిషియల్ అకాడమీలో 2017 నుంచి 2020 వరకు అదనపు డైరెక్టర్‌గా చేశారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో లా కమీషన్ నాన్ స్టాట్యుటరీ బాడీగా పనిచేస్తుంది. దేశ చట్టాలపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తుంది. సవరించాల్సిన చట్టాలను, రద్దు చేయాల్సిన చట్టాల గురించి లాకమీషన్ తననిర్ణయాలను వెల్లడిస్తుంటుంది. న్యాయం అందరికి అందేరీతిలో, న్యాయ విభాగంలో పరిపాలన సక్రమంగా సాగే రీతిలో లా కమీషన్ వ్యవహరిస్తుంది.

## వక్ఫ్‌చట్టంపై దాఖలయిన పిటిషన్ల విచారణ షురూ!




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** వక్ఫ్ (సవరణ)చట్టం2025 చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం ప్రారంభించింది. సిజెఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం పిటిషన్లపై విచారణ చేపట్టింది. కేంద్రం తెచ్చిన వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ ఇప్పటి వరకు సర్వోన్నత న్యాయస్థానంలో దాదాపు పది పిటిషన్ల దాఖలయ్యాయి. ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎంపీలు మహమ్మద్ జావేద్, మహువా మొయిత్రా, జియా ఉర్ రెహమాన్, మనోజ్ కుమార్ ఝా, అమనాతుల్లా ఖాన్‌తో పాటు మణిపూర్ ఎమ్మెల్యే షేక్ నూరుల్ హాసన్‌తో పాటు పలు పార్టీలు, ముస్లిం సంఘాలు పిటిషన్లు దాఖలు చేశాయి. అయితే, ఈ పిటిషన్లను విచారించే ముందు తమ వాదనలు వినాలని అస్సాం, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, మహారాష్ట్ర ప్రభుత్వాలు సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరాయి. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం సైతం కేవియెట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. విచారణకు ముందు సుప్రీంకోర్టు తమ ఎదుట రెండు ప్రశ్నలు ఉన్నాయని పేర్కొంది. మొదటిది కేసును విచారించాలా? లేదంటే హైకోర్టుకు అప్పగించాలా? అని.. రెండోది న్యాయవాదులు వాదించాలనుకుంటున్న అంశాలపై తెలిపింది. ఓ పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. పార్లమెంట్ చట్టం ద్వారా మత విశ్వాసంలో కీలకమైన అంతర్భాగ అంశాల్లో తల దూర్చడమేనంటూ వాదనలు ప్రారంభించారు. ఆర్టికల్ 25, 26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని సుప్రీంకోర్టుకు తెలిపారు. 'చట్టం ప్రకారం' అనే పదాలు అనే పదాలు ముస్లిం మతానికి సంబంధించిన ముఖ్యమైన ఆచారాన్ని ప్రభావితం చేస్తాయని, ఈ పదబంధం ఇస్లాం మతానికి సంబంధించి మౌలికమైన ఆచారాలను దూరం చేస్తుందనిపేర్కొన్నారు. వక్ఫ్‌అలల్ ఔలాద్‌ను సృష్టించినప్పుడు మహిళల వారసత్వ హక్కులను నిరాకరించరాదని..దీనిపై ప్రభుత్వం ఎలా నిర్ణయం తీసుకోగలదన్నారు. ఎవరైనా వక్ఫ్‌ను స్థాపించాలనుకుంటే.. అతను ఐదేళ్లు ఇస్లాంను పాటిస్తున్నాడని నిరూపించుకోవాల్సి ఉందని.. ఆస్తుల సర్వే బాధ్యత కలెక్టర్‌కు ఇచ్చారని.. ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. గతంలో ముస్లింలు మాత్రమే వక్ఫ్ కౌన్సిల్, బోర్డులో భాగమని.. సవరణ తర్వాత హిందువులు కూడా భాగంకావొచ్చని.. ఇది పార్లమెంటరీ చట్టం ప్రాథమిక హక్కులను ప్రత్యక్షంగా ఉల్లంఘించడమేనన్నారు.

ఈ సందర్భంగా హిందువు లకు సంబంధించిన వారసత్వ విషయాల్లోనూ ప్రభుత్వం చట్టం చేసిందని, ముస్లిం సమాజం కోసం సైతం పార్లమెంట్ చట్టం చేసిన విషయాన్ని గుర్తు చేసిన సీజేఐ సంజీవ్ ఖన్నా.. ఇందులో తప్పేముందని ఇందులో తప్పేముం దని ప్రశ్నించారు. ఆర్టికల్ 26 అనేది సెక్యులర్ అని.. ఇది అన్ని మతాలకు వర్తిస్తుందన్నారు. ఈ సందర్భంగా జామా మసీదు అంశాన్ని సైతం ధర్మాసనం ఎదుట కపిల్ సిబల్ లేవనెత్తారు. అయితే, జామా మసీదుతో పాటు అన్ని పురాతన స్మారక చిహ్నాలను కాపాడబడుతాయని సీజేఐ పేర్కొన్నారు.

## వెంటిలేటర్‌పై ఉన్న ఎయిర్‌హోస్టెస్‌పై లైంగికదాడి

**గురుగ్రామ్, ఏప్రిల్ 16:** అస్వస్థతకు గురై వెంటిలేటర్‌పై ఉన్న ఓ ఎయిర్ హోస్టెస్‌పై హర్యానాలోని గురుగ్రామ్‌లో ఉన్న ఒక ఆస్పత్రి సిబ్బంది ఒకరు లైంగిక దాడికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం పోలీసులు సిసిటివి ఫుటేజీని పరిశీలిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, ఎయిర్ హోస్టెస్‌గా పనిచేస్తున్న మహిళ (46) కంపెనీ తరఫున శిక్షణ కోసం గురుగ్రామ్ వచ్చి, ఓ హోటల్‌లో బస చేశారు. ఈనెల 5న హోటల్‌లో ఉన్న ఈత కొలనులో స్విమ్మింగ్ చేస్తుండగా కింద పడి అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను వెంటనే సమీపంలోని ప్రముఖ ఆసుపత్రిలో చేర్పించారు. అత్యవసర చికిత్స నిమిత్తం ఐసీయూలోని వెంటిలేటర్‌పై ఉంచారు. ఆ మరుసటి రోజే తనను ఆసుపత్రినుంచి డిశ్చార్జ్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొంది. ఏప్రిల్ 6న వెంటిలేటర్‌పై ఉన్నప్పుడు తనపై ఆసుపత్రి సిబ్బంది ఒకరు లైంగిక దాడికి పాల్పడ్డారని తెలిపింది. ఈ విషయాన్ని ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాక భర్తకు చెప్పింది.

దీంతో ఇద్దరూ కలిసి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఎయిర్ హోస్టెస్ ఫిర్యాదు మేరకు ఆస్పత్రిలోని గుర్తు తెలియని సిబ్బందిగా పేర్కొంటూ ఎఫ్ఐఆర్‌ను పోలీసులు నమోదు చేశారు. బాధితురాలి వాంగ్మూలాన్ని కోర్టులో న్యాయమూర్తి ఎదుట నమోదు చేశారు. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. ఆస్పత్రిలోని సిసిటివి కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

## ముందస్తు ప్రణాళికతోనే ముర్షీదాబాద్ అల్లర్లు
### బిజెపిపై మమతా బెనర్జీ ధ్వజం



**కోల్‌కత్తా, ఏప్రిల్ 16:** వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ముర్షిదాబాద్‌లో అల్లర్లు ముందస్తు ప్రణాళికతోనే జరిగాయని బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. అందులో బిజెపి, బిఎస్ఎఫ్, ఇతర కేంద్ర ఏజెన్సీల హస్తం ఉందని విమర్శించారు. కోల్‌కతాలో జరిగిన ఇమామ్‌ల సమావేశంలో పాల్గొన్న బెంగాల్ సిఎం మమతా ఈ వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌లో కల్లోల పరిస్థితులు నెలకొన్న వేళ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టం తేవటంతోపాటు అక్రమ చొరబాట్లకు అనుమతి ఇవ్వటం బెంగాల్‌లో అశాంతికి కారణమైనట్లు ఉందన్నారు. వక్ఫ్ చట్టం మూలంగా ముర్షీదాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఘర్షణలు జరిగాయి. ఇందులో బంగ్లాదేశ్ పాత్ర ఉన్నట్లు హోం శాఖ చెబుతోంది. ఒకవేళ ఇదే నిజం అయితే, దీనికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి. సరిహద్దు బాధ్యత బిఎస్ఎఫ్ చూసుకోవాలి రాష్ట్రం కాదు. బయట నుంచి వచ్చి అల్లర్లు సృష్టించడానికి బిజెపి వాళ్లు ఎందుకు అనుమతిని ఇచ్చారు. నేను అన్ని మతాల గురించి మాట్లాడుతాను. కాళీమాత ఆలయాన్ని అభివృద్ధి చేసినప్పుడు బిజెపి వాళ్లు ఎక్కడికి వెళ్లారు. మేం దుర్గా పూజ, సరస్వతి పూజ నిర్వహించేటప్పుడు ఇక్కడ చేయనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ అన్ని మతాలను గౌరవించాలి. అదే మన సంప్రదాయం. కేంద్రం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచింది. కానీ గోడీ మీడియా మాత్రం అవేవీ పట్టించుకోకుండా బంగాల్‌కు వ్యతిరేకంగా, నా గురించి మాట్లాడుతున్నాయి. ఏమైనా చెప్పాలనుకుంటే నాకు ఎదురుగా వచ్చి మాట్లాడండి. ఫేక్ న్యూస్ పబ్లిష్ చేయకండి. మమతా బెనర్జీ, బంగాల్ ముఖ్యమంత్రి వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ జరిగిన అల్లర్ల కారణంగా మరణించిన కుటుంబాలకు రూ. 10లక్షల చొప్పున పరిహారం అందజేయనున్నట్లు ప్రకటించారు. హింస జరగటానికి బీఎస్ఎఫ్‌లోని ఓ వర్గం, కేంద్ర హోంశాఖ పరిధిలోని ఏజెన్సీల పాత్ర ఉందని దుయ్యబట్టారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలు చేయొద్దని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు. అమిత్ షా సారథ్యంలోని హోంశాఖను నియంత్రించాలని కోరారు. రాజకీయ అజెండా కోసం అమిత్ షా దేశానికి హాని చేస్తున్నారని మమతా బెనర్జీ ఆరోపించారు.

## రాజకీయ కుట్రలతోనే సోనియా, రాహుల్ పేర్లు
### ఇడి ఛార్జిషీటుపై ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే ధ్వజం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** బిజెపి సారథ్యంలోని నిరంకుశ కేంద్ర ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతోనే తమ పార్టీని, గాంధీ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుంటోందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. మోడీ సర్కారు తన పాపాలను కప్పిపుచ్చుకోవడానికే, నేషనల్ హెరాల్డ్ కేసును తెరపైకి తెస్తోందని విమర్శించారు. వీటన్నింటికి కాంగ్రెస్ పార్టీ బెదిరే ప్రసక్తే ఉండదని తేల్చి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను వెలుగులోకి తెస్తూనే ఉంటామని ఖర్గే పేర్కొన్నారు. స్పష్టమైన విజన్ లేకుండా దేశ సమస్యలకు పరిష్కారాలను చూపించలేని పరిస్థితుల్లో మోడీ సర్కారు ఉంది. బిజెపి పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ గాడి తప్పింది. అందుకే ప్రజల దృష్టిని మళ్లించే పన్నాగాలను అమలు చేస్తోంది అని ఖర్గే 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. బిజెపి సర్కారు వైఫల్యం వల్ల మన దేశ ద్రవ్యలోటు మూడేళ్ల గరిష్ఠానికి చేరింది. దిగుమతి సుంకాలు, ట్రేడ్ వార్ గురించి ఈ ప్రభుత్వంలో ఆలోచించే నాథుడే లేడు. మాటలే తప్ప చేతలు లేవు. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో 2024 డిసెంబరు వరకు పెట్రోలు, డీజిల్‌పై వివిధ పన్నుల ద్వారా కేంద్ర సర్కారు రూ.39 లక్షల కోట్లు వసూలు చేసింది. ఎల్‌పిజి ధరలను మరో రూ.50 పెంచారు.

కనీసం ఆర్థిక బలహీనవర్గాలకు రాయితీలు ఇవ్వడం లేదు. గ్రాడ్యుయేషన్ చేసి కూడా నిరుద్యోగులుగా మిగిలిపోతున్న వారు దేశంలో 13 శాతం మంది ఉన్నారు. నిరుద్యోగ రేటు 10.2 శాతానికి చేరుకుంది. దేశంలోని 23 ఐఐటీల్లో 22, 25 ట్రిపుల్ ఐటీల్లో 23 జాబ్ ప్లేస్‌మెంట్లలో డౌన్ అయ్యాయి. నీట్స్‌లోనూ ప్లేస్‌మెంట్స్ 11 శాతం తగ్గాయి. కాగా, నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం ఉదయం దిల్లీలోని అక్బర్‌రోడ్‌లో ఉన్న ఎఐసిసి కార్యాలయం వద్ద నిరసనకు దిగారు.

## ఔరంగజేబు సమాధికి రక్షణ కల్పించాలి
### మొఘల్ వారసుడు యాకూబ్ హాబీబుద్దీన్ డిమాండ్

**ముంబయి, ఏప్రిల్ 16:** మహారాష్ట్రలోని శాంభాజీ నగర్ జిల్లాలో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధి ఉన్న విషయం తెలిసిందే. అయితే ఆ సమాధిని తొలగించాలని ఇటీవల ఆ రాష్ట్రంలో హింసాత్మక నిరసనలు చోటుచేసుకున్నాయి. నాగపూర్‌లో భీకర స్థాయిలో విధ్వంసం జరిగింది. ఈ నేపథ్యంలో మొఘల్ సామ్రాజ్య చివరి చక్రవర్తి బహదూర్ షా జాఫర్ వారసుడు యాకూబ్ హాబీబుద్దిన్ ఐక్యరాజ్యసమితి జనరల్ సెక్రటరీ ఆంటోనియో గుటెర్రెస్‌కు లేఖ రాశారు. వక్ఫ్ ఆస్తులకు కేర్‌టేకర్‌గాఉన్న ముతావలి ప్రిన్స్ యాకూబ్ తన లేఖలో ఔరంగబేబు సమాధికి రక్షణ కల్పించాలనికోరారు. వాస్తవానికి ఆ సమాధిని జాతీయ ప్రాముఖ్యత కలిగిన కట్టడంగా ప్రకటించారని, ప్రస్తుతం పురావస్తుశాఖ ఆధీనంలో ఆ సమాధి ఉన్నట్లు చెప్పారు. అయితే 1958 నాటి ప్రాచీన కట్టడాలు, ఆర్కియాలజీ సైట్ల పరిక్షణ చట్టం ప్రకారం ఔరంగజేబు సమాధివద్ద ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని డిమాండ్ చేశారు. తవ్వడం, కూల్చడం, మార్పులు కూడా చేయకూడదన్నారు.

## సైన్‌బోర్డులకు 'ఉర్దూ' వినియోగాన్ని
# సమర్థించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ:** సైన్‌బోర్డులకు ఉర్దూ భాషను వాడడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. మహారాష్ట్రలోని ఓ మున్సిపల్ కౌన్సిల్‌కు ఉర్దూ భాషలో రాసిన సైన్ బోర్డు ఉండడాన్ని కోర్టు అంగీకరించింది. జస్టిస్ సుధాన్షు దూలియా, కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఇవాళ కీలక తీర్పు ఇచ్చింది. ఉర్దూ, మరాఠీ భాషకు రాజ్యాంగం ప్రకారం ఒకే రకమైన హోదా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది. కేవలం మరాఠీ మాత్రమే వాడాలన్న వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. వర్షతై సంజయ్ బగడే అనే వ్యక్తి దాఖలు చేసిన పిటీషన్‌ను కోర్టు కొట్టివేసింది. పాటూరు పట్టణంలో ఆయన మాజీ కౌన్సిలర్.

పాటూరు మున్సిపల్ కౌన్సిల్ నేమ్‌బోర్డును ఉర్దూలో రాయడాన్ని ఆయన కోర్టులో సవాల్ చేశారు. ఉర్దూ భాష పుట్టింది ఇండియాలోనే అని, కానీ ఆ భాష ముస్లింలకు సొంతమైందని కోర్టు పేర్కొన్నది. హిందువులకు హిందీ భాషను, ముస్లింలకు ఉర్దూ భాషను బ్రిటీష్ పాలకులు అంటగట్టారని కోర్టు తెలిపింది. అయితే ఉర్దూ భాష గురించి చర్చించే సందర్భం ఇది కాదు అని, కానీ హిందీ, ఉర్దూ భాషలు మిక్స్ అయ్యాయని, హిందీ భాషఎక్కువ శాతం సంస్కృత భాషగా.. ఉర్దూ భాష పర్షియన్ భాషగా గుర్తింపు తెచ్చుకున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. కానీ బ్రిటీష్ పాలకులు మతం ఆధారంగా రెండు భాషలను విభజించినట్లు అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. ఇప్పుడు హిందీ భాషను హిందువుల భాషగా, ఉర్దూ భాషను ముస్లింల భాషగా అర్థం చేసుకుంటున్నారని కోర్టు తెలిపింది. చాలా దయనీయమైన పరిస్థితి ఎదురైందని, వాస్తవానికి ఐకమత్యం నుంచి విభజన ఏర్పడిందని కోర్టు పేర్కొన్నది. ఉర్దూ భాషకు ఇండియాలో ఆనవాళ్లుఉన్నాయని, ఒక మతానికి ఆ భాషను ఆపాదించలేమని కోర్టు తెలిపింది.

ఉర్దూ భాషను ఓ ఏలియన్‌గా భారతీయులు చూస్తున్నారని, కానీ ఇది నిజం కాదు అని, మరాఠీ.. హిందీ భాషల తరహాలోనే ఉర్దూ భాష కూడా ఇండోఆర్యన్ లాంగ్వేజే అని కోర్టు తెలిపింది. ఉర్దూ భాష ఈ నేలపైనే పుట్టినట్లు కోర్టు చెప్పింది. ఆ భాష ఇక్కడే అభివృద్ధి చెంది, వర్ధిల్లినట్లు కోర్టు పేర్కొన్నది. శతాబ్ధాల నుంచి ఆ భాష మరింత పదునెక్కిందని, ఎంతో మంది కవులకు చాలా ఇష్టమైన భాషగా మారినట్లు కోర్టు వెల్లడించింది.

మహారాష్ట్ర లోకల్ అథారిటీ లాంగ్వేజ్ యాక్టు 2022 ప్రకారం ఉర్దూ భాషను వాడరాదు అని పిటీషనర్ కోర్టులో వాదించారు. కానీ ఆ చట్టం ప్రకారం ఉర్దూను నిషేధిత భాషగా చూడలేమని సుప్రీంకోర్టు చెప్పింది. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ ప్రకారం మరాఠీ, ఉర్దూ భాషలు ఒక్కటే అని కోర్టు పేర్కొన్నది.

## ఇక రైళ్లలోను ఎటిఎంలు

**ముంబయి, ఏప్రిల్ 16:** ప్రయాణికుల కోసం ఎటిఎం సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా సెంట్రల్ రైల్వే మొదటిసారిగా ముంబయి -మన్నాడ్ పంచవటి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయోగాత్మకంగా ఓఎటిఎంను ఏర్పాటు చేసింది. త్వరలోనే మిగతా రైళ్లలోనూ ఇలాంటి కదిలే ఎటిఎంలు వచ్చే అవకాశంఉంది. పంచవటి ఎక్స్‌ప్రెస్ ప్రతీ రోజూ నడుస్తుంది. అందుకే దీనిలో ప్రయాణించేవారి కోసం ఓ ప్రైవేట్ బ్యాంక్‌కు చెందిన ఎటిఎంను ఎసిఛైర్‌కార్ కోచ్‌లో ఏర్పాటు చేశాం. ప్రస్తుతానికి దీనిని ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసినప్పటికీ, త్వరలోనే పూర్తి స్థాయిలో ఈ ఎటిఎం సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తాం. పంచవటి ఎక్స్‌ప్రెస్‌లోని ఎసి ఛైర్‌కార్‌లో గతంలో ప్యాంట్రీ ఉండేది. ఆ స్థలంలోనే ఇపుడు ఈ కొత్త ఎటిఎంను ఏర్పాటు చేస్తున్నామని సెంట్రల్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ స్వప్నిల్ నీలా తెలిపారు. రైలు కదులుతున్నప్పుడు భద్రతాపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండడానికి దీనికి ఓ షట్టర్ డోర్‌ను కూడా అమర్చాం. అలాగే కోచ్‌లో ఎటిఎం ఏర్పాటుకు అవసరమైన మార్పులను మన్మాడ్ వర్క్‌షాప్‌లో చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

## ప్రియుడికోసం భర్తను హత్యచేసిన యూట్యూబర్

**భివాండి, ఏప్రిల్ 14:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీరట్‌లో ప్రియుడితో కలిసి భర్తను చంపిన ఘటన మరువకముందే హరియాణాలో మళ్లీ అలాంటి దారుణమే జరిగింది. రవీనా అనే మహిళ తన ప్రియుడుతో కలిసి భర్తను అతి కిరాతకంగా హత్య చేసింది. ఈ కేసులో నిందితులిద్దర్ని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, భివానీకి చెందిన ప్రవీణ్, రేవాడిలోని జూడి గ్రామస్థురాలైన రవీనాకు కొన్నేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఆరేళ్ల కుమారుడు ముకుల్ ఉన్నాడు. రవీనా సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండేది. ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో 34 వేలకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. అందులో వీడియోలు పోస్టు చేస్తుండేది. యూట్యూబ్‌లోనూ షార్ట్స్ అప్లోడ్ చేసేది. రవీనాకు ఇన్‌స్టా అంటే చాలా ఇష్టం. అందులో వీడియోలు చేసేందుకు కుటుంబ సభ్యులు నిరాకరించినప్పటికీ, ఆమె తగ్గేది కాదు. ఇదే విషయంపై పలుమార్లు భర్తతో గొడవ పడేది. సోషల్ మీడియాపై ఇష్టంతో ఉన్న రవీనాకు హిసార్‌లోని ప్రేమ్ నగర్ నివాసి అయిన యూట్యూబర్ సురేశ్ ఏడాదిన్నర క్రితం పరిచయం అయ్యాడు. ఆ తర్వాత వీరిద్దరూ కలిసి షార్ట్ వీడియోస్ చేసేవారు. ఆ పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది.

రవీనా భర్తకు వీరి ప్రవర్తనపై అనుమానం కలిగింది. ఈ క్రమంలోనే మార్చి 25న సురేశ్, రవీనాను కలిసిఉండటంచూశాడు ప్రవీణ్. దీంతో రవీనాతో ప్రవీణ్ గొడవకు దిగాడు. వెంటనే తన ప్రియుడు సురేశ్‌తో కలిసి మంచం కింద ఉన్న దుప్పటితో ప్రవీణ్ గొంతును నులిమేసింది రవీనా. ప్రవీణ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అదే రోజు సాయంత్రం కుటుంబ సభ్యులు ప్రవీణ్ గురించి అడిగినప్పుడు ఆమె ఏమీ తెలియదన్నట్లు నటించింది. ఆరోజు రాత్రి అందరూ నిద్రలోకి జారుకున్న తర్వాత అర్ధరాత్రి 2:30 గంటలకు భర్త మృతదేహాన్ని ప్రియుడితో కలిసి బైక్ పై తీసుకెళ్లి 6కి.మీ దూరంలో ఉన్న దిన్నోడ్ కాలువ వద్ద పడేసింది.

**కుళ్లిన స్థితిలో మృతదేహం లభ్యం**

మార్చి 28న పోలీసులు దిన్నోడ్ రోడ్డులోని కాలువ వద్ద కుళ్లిన స్థితిలో ప్రవీణ్ మృతదేహాన్ని కనుగొన్నారు. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టారు. ప్రవీణ్ ఇంటి సమీపంలో ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించారు. హెల్మెట్ ధరించిన అనుమానితుడికి చెందిన బైక్ ప్రవీణ్ ఇంటి సమీపంలో కనిపించింది.

రవీనా కూడా బైక్ వెనుక కూర్చుని ముఖం మీద గుడ్డ కప్పుకుని ఉంది. ప్రవీణ్ మృతదేహం మధ్యలో ఉంది. అర్ధరాత్రి హెల్మెట్ ధరించి ఉన్న వ్యక్తి ప్రవీణ్ ఇంటికి తిరిగొచ్చాడు. అతడి బైక్‌పై ఓమహిళ మాత్రమే ఉంది. మధ్యలో ఎవరూ లేరు.

ఈ నేపథ్యంలో రవీనా, ఆమె లవర్ సురేశ్‌ను తమదైన శైలిలో విచారించగా అసలు విషయం బయటపడింది. తామిద్దరే ప్రవీణ్‌ను హత్య చేశామని పోలీసుల ఎదుట ఒప్పుకున్నారు. దీంతో పోలీసులు ఇద్దర్ని జైలుకు పంపారు.

వార్త, హైదరాబాద్, గురువారం 17, ఏప్రిల్ 2025



బుధవారం తాళ్ల రాంపూర్ గీత కార్మికులపై సాంఘిక బహిష్కరణ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రౌండ్‌టేబుల్ సమావేశ దృశ్యం

## గీత కార్మికులపై సాంఘిక బహిష్కరణ ఎత్తివేయాలి

### 25న వేలాది మందితో చలో తాళ్లరాంపూర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామంలో గత ఆరు నెలలుగా కల్లుగీత కార్మికులను సాంఘిక బహిష్కరణకు గురిచేసిన వీడీసీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, గౌడ మహిళలను శ్రీరామనవమి సందర్భంగా గుడి నుండి గెంటివేసి, గీత కార్మికులకు ఉపాధి కల్పించే ఈత చెట్లను కాల్చివేసిన దుర్మార్గులను తక్షణమే అరెస్టు చేయాలని, విడిసీలను నిషేధించాలని బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ యం.వి. రమణ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సామాజిక సంఘాలు డిమాండ్ చేశాయి.

ఈ సమావేశంలో కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, పి .ఆశయ్య, లెల్లెల బాలకృష్ణ, ఉడుత రవీందర్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి వెంకట నరసయ్య, మల్లేశం, దశరథ్, గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ.వెంకన్న గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టే విజయకుమార్ గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అధ్య క్షులు జెక్కే వీరస్వామి గౌడ్, జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూర మల్సూరు గౌడ్, జై గౌడసేన రాష్ట్ర అధ్యక్షులు మోర్ల ఏడు కొం డలు గౌడ్, సర్పంచుల ఫోరం సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్, రజక వృత్తిదా రుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నరేష్ , హైదరాబాద్ కార్యదర్శి మిర్యాల గోపాల్, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కొప్పు పద్మ, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## రేపటి నుంచి జిపిఓల విధివిధానాలపై సెమినార్‌లు

### తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** గ్రామ పాలన ఆఫీసర్స్(జీపీఓ) విధులు బాధ్యతలు అనే అంశంపై (జీపీఓ లుగా రావడానికి ఆప్షన్ ఇచ్చిన వీఆర్వోలు, వీఆర్ ఏ లకు) అవగాహన కల్పించేందుకు వీలుగా ఈ నెల 19వ తేదీన ఖమ్మం వేదికగా ఖమ్మం భద్రాద్రి జిల్లాల వీఆర్వో వీఆర్ఏలకు ప్రత్యేక సెమినార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తరఫు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గరికె ఉపేంద్రరావు, వి లక్ష్మీ నరసింహులు,అసొసియేట్ ప్రెసిడెంట్ కారుమూరి చంద్రయ్య, కోశాధికారి కోన బోయిన ప్రసాద్ వివరించారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలో ఆయన మాట్లాడుతూ సెమినార్‌కు సంబంధించిన వివరాలను తెలిపారు. ఈనెల 18వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాకేంద్రాలలో గ్రామరెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఈ




బుధవారం ధర్నాచౌక్ వద్ద ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య

## కాంట్రాక్టు టీచర్స్‌ని క్రమబద్ధీకరించాలి: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీ లలో పనిచేస్తున్న కాంట్రాక్టు టీచర్స్ ని రెగ్యులరైజేషన్ చేయాలనీ రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద 12 యూనివర్సిటీ ల కాంట్రాక్టు టీచర్స్ మహా ధర్నా బుధవారం డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ పరుశురామ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో పన్నెండు వర్సిలలో దాదాపు 1200 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని, వీరంతా దాదాపు 15 నుంచి 20 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారని, వీరు చదువుచెప్పిన వారంతా రెగ్యులర్ అయ్యారని, వారంతా ప్రస్తుతం కొందరు ఎంపీలు, ఎమ్మెల్యేలుగా ఉన్నారని, కాని వీరు మాత్రం రెగ్యులర్ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌లను క్రమబద్ధీకరించాలని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని, తీర్పును అనుసరించి సమానపనికి, సమాన వేతనం విధానాన్ని అనుసరించి రెగ్యులర్ వారికి ప్రస్తుతం రూ.1లక్ష పొందుతున్నారని, కాని కాంట్రాక్ట్ వారికి మాత్రం కేవలం రూ.30వేల లభిస్తోందని, ఇది చాలా అన్యాయమన్నారు. ఎమ్మెల్యే కూనమనేమిని సాంబశివరావు మాట్లాడుతూ కాంట్రాక్ట్ వ్యవస్థని రద్దుచేసి యూనివర్సిటీలలో ఉన్న కాంట్రాక్ట్ టీచర్లని రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీధర్ బాబుతో మాట్లాడి యునివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్లని మేనిఫెస్టోలో పెట్టే విధంగా రెగ్యులరైజ్ చేయాలని కోరుతానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ యూ నివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్లని రెగ్యులరైజ్ చేయడానికి యూజీసీ నిబంధనలను సడలించే విధంగా బిజెపి ప్రభుత్వాన్ని కోరుతానని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కాంట్రాక్ట్ టీచర్లను మోసం చేయడం వల్ల ప్రభుత్వం దిగిపోయిందని, ఇప్పుడున్న ప్రభుత్వం కూడా న్యాయం చేయకపోతే ప్రభుత్వము పడిపోతుం దన్నారు. శాసనమండలిలో ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ గత ప్రభుత్వం జేఎల్‌డిఎల్ పాలిటెక్నిక్ కాలేజీలో పని చేస్తున్నటువంటి కాంట్రాక్ట్ టీచర్లని రెగ్యులరైజ్ చేయడం జరిగిందని, కానీ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్లని రెగ్యులరైజ్ చేయాలనుకునే సమయానికి ప్రభుత్వం దిగిపోయిందని, ఇప్పుడున్న ప్రభుత్వమైన వీళ్ళకి తక్షణమే రెగ్యులరైజేషన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ కో ఆర్డినేటర్ సభ్యులు డాక్టర్ ఎస్. విజయేందర్‌రెడ్డి డాక్టర్ ధర్మతేజ,డాక్టర్ పరుశరామ్, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ తాళపల్లి వెంకటేష్, డాక్టర్ చిర్రరాజు, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ సురేష్ నాయక్,డాక్టర్ దత్తహరి, డాక్టర్ నారాయణగుప్తా,డాక్టర్ శివారెడ్డి, డాక్టర్ కరుణాకర్, డాక్టర్ రేష్మా రెడ్డి, డాక్టర్ కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

## బయటి రాష్ట్రంలో బొగ్గు తవ్వకాలు ప్రారంభించడం అభినందనీయం: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్16:** సింగరేణి సంస్థ చరిత్రలో మొదటిసారి బయటి రాష్ట్రంలో బొగ్గు తవ్వకాలు ప్రారంభించడం అభినందనీయమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దాదాపు 130 ఏళ్లుగా తవ్వ కాలు సాగిస్తూ రాష్ట్రానికి వెలుగులు పంచుతున్న తెలంగాణ సింగరేణి రాష్ట్రం బయట ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాకులో తవ్వకాలు ప్రారంభించి భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేసిందని పేర్కొన్నారు. ఒడిశాలోని అంగుల్ జిల్లాలో సింగరేణి సంస్థ తనకు కేటాయించిన బొగ్గు గనులకు అన్ని అనుమతులు సాధించి అందులో తవ్వకాలు ప్రారంభించడం శుభ పరిణామంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇది తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే సందర్భమని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సింగరేణి సంస్థకు అభినందనలు తెలియజేశారు.

## తెలంగాణ పోలీసు శాఖను అభినందించిన సిఎం రేవంత్

### ఇండియా జస్టిస్ రిపోర్టు నేపథ్యంలో శుభాకాంక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అత్యుత్తమ పనితనం కనబరచి ఇండియా జస్టిస్ రిపోర్టు 2025లో అగ్రభాగాన నిలిచిన తెలంగాణ పోలీసుశాఖ ను సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. జపాన్ పర్యటనలో వున్న సిఎం రేవంత్ రెడ్డి బుధవారం ఈ మేరకు పోలీసు శాఖను అభినందిస్తూ సందేశం పంపారు. కోటి కంటే ఎక్కువ జనాభా కలిగిన 18 రాష్ట్రాల్లో పోలీసింగ్ విషయంలో రాష్ట్ర పోలీసులు మొదటి స్థానంలో నిలిచినందుకు సిఎం శుభాకాంక్షలు తెలిపారు. టాటా ట్రస్ట్, సె ంటర్ ఫర్ సోషల్ జస్టిస్,కామన్ కాజ్ వంటి సంస్థలు రూపొందించిన ఈ నివేదికలో తెలంగాణకు గొప్ప గుర్తింపుగా ఆయన అభివర్ణించారు. పోలీసుల సమిష్టి కృషికి దక్కిన గౌరవంగా ఈ అవార్డు దక్కిందని సిఎం తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నివారణ వంటి అనేక అంశాలలో తెలంగాణ పోలీసులు గడచిన కొన్నేళ్ల కాలంలో అహర్నిషలు శ్రమించి ఉత్తమ ఫలితాలను సాధించారని సిఎం తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి అవార్డులు మర్నింటిని తెలంగాణ పోలీసులు అందుకోవాల ని ఆయన ఆకాంక్షించారు.

## గద్దర్ అవార్డుల జ్యూరీ చైర్మన్‌గా నటి జయసుధ

### అన్ని కేటగిరీలకు 1,248 నామినేషన్లు అందాయి: ఎఫ్‌డిసి చైర్మన్ దిల్‌రాజు

**హైదరాబాద్, ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ జ్యూరీ చైర్మన్‌గా నటి జయసుధ నియమితు లయ్యారు. అవార్డుల కోసం అందిన నామినేషన్లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని జ్యూరీ చైర్మన్, సభ్యులను ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు కోరారు. జయసుధ అధ్యక్షతన గద్దర్ అవార్డ్స్ జ్యూరీ సమావేశం బుధవారం జరిగింది. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను ఛాలెంజ్ గా తీసుకుని ఈ ఎంపిక ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుమాట్లాడుతూ తెలుగు చలన చిత్ర రంగానికి జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చే విధంగా వ్యవహరించాలని జ్యూరీ సభ్యులను కోరారు.జ్యూరిలో నిష్ణాతులైన వారిని ప్రభుత్వం నియమించిందన్నారు. 14ఏండ్ల తర్వాత ప్రభు



త్వం చలన చిత్ర అవార్డ్స్‌ను ఇస్తున్నట్లు తెలిపారు.ఉమ్మడి రాష్ట్రంలో కూడా చలన చిత్ర అవార్డ్స్ కు ఇంత స్పందన రాలేదన్నారు.స్థాయి గుర్తింపు తెచ్చే విధంగా వ్యవహరించాలని జ్యూరీ సభ్యులను కోరారు.జ్యూరిలో నిష్ణాతులైన వారిని ప్రభుత్వం నియమించినట్లు తెలిపారు. 14 ఏండ్ల తర్వాత ప్రభుత్వం చలన చిత్ర అవార్డ్స్ ను ఇస్తున్నట్లు తెలిపారు.ఉమ్మడి రాష్ట్రంలో కూడా చలన చిత్ర అవార్డ్స్ కు ఇంత స్పందన రాలేదని చెప్పారు.తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎస్. హరీష్ మాట్లాడుతూ సినీనటి జయసుధ చైర్మన్‌గా 15 మందితో గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ జ్యూరిని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గద్దర్ అవార్డ్స్ కు అన్ని కేటగిరీ లకు కలిపి 1,248 నామినేషన్లు అందినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 21వ తేదీ నుండి నామినేషన్ల స్క్రీనింగ్ ప్రక్రియ జరుగుతుందని చెప్పారు. ఈ గద్దర్ అవార్డలకు గాను వివిధ క్యాటగిరిల ఎంట్రీలకు గాను వచ్చిన నామినేషన్ల స్క్రీనింగ్ ప్రక్రియ గురించి సభ్యులు చర్చించారు. ఈ పురస్కారాలకు వ్యక్తిగత క్యాటగిరిలో 1172 దరఖాస్తులు, ఫీచర్ ఫిలిం, బాలల చిత్రాలు, డెబిట్ చిత్రాలు, డాక్యుమెంటరీ/ లఘుచిత్రాలు, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు తదితర క్యాటగిరిలలో 76 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు.

## ఆరు గ్యారంటీల అమలులో నిర్లక్ష్యం

### బిఆర్ఎస్ విజయోత్సవ సభకు భారీగా తరలిరావాలి: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** ఆరు గ్యారంటీల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ బిజెపి పార్టీలను ప్రజలు నమ్మవద్దని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం జిల్లా బిఆర్ఎస్ కార్యకర్తలతో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరించడం ప్రజలు మోసం చేయడం తప్ప తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్లకు బెదిరింపులు, మోసం చేయడం కొత్త కాదు. తెలంగాణ ఇస్తాని చెప్పి 2004లో మోసం చేసిన కాంగ్రెస్, ఇప్పుడు మళ్లీ ప్రజలను మోసం చేస్తోంది అన్నారు. ఉచిత బస్సు ఇచ్చామని చెబుతున్న కాంగ్రెస్ మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నదనీ, ఉచిత బస్సు సౌకర్యాన్ని ఇచ్చి బస్సుల సంఖ్య పెంచకపోవడం



వల్ల సీట్లు దొరకని పరిస్థితి నెలకొందనీ మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఉచిత బస్సు ఇచ్చాం కానీ బంగారం మాత్రం ఇవ్వమని రేవంత్ రెడ్డి అనడం ఎంతవరకు సమంజసం అని పేర్కొన్నారు. జగిత్యాలకు నిధులు తీసుకురావడంతో ఎమ్మెల్యే సంజయ్ విఫలం అయ్యారని పేర్కొన్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు చేశామని కేసీఆర్ దీక్షతో తెలంగాణ సాధించుకున్నామన్నారు, మాజీ మంత్రి రాజేశం గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ ప్రజలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొన్నారన్నారు. మాజీ జెడ్పి చైర్మన్ దావా వసంత సురేష్ మాట్లాడుతూ నూతన రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని కవితక్క నాయకత్వంలో జగిత్యాల జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు.ఈనెల 27 నిర్వహించే బీఆర్ఎస్ రజతో త్సవ సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని పేర్కొన్నారు. సమావేశ అనంతరం కొత్త బస్టాండ్ బైపాస్ రోడ్డు సమీపంలో ఈనెల27 జరిగే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ వాల్ రైటింగ్ వేసిన ఎమ్మెల్సీ కవిత .ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు కొరుగంటి రమణారావు, బాబు రెడ్డి గట్టు సతీష్, వల్లెం మల్లేశం, వెంకటేశ్వరరావు, ఇతర పాల్గొన్నారు.

## దోచుకోవడం దాచుకోవడంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ రెండూ ఒక్కటే

### యంగ్ ఇండియా బ్రాండ్ అంబాసిడర్‌ను ఇంటిదారి పట్టిస్తారు

### బిజెపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్.ప్రకాష్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** దోచుకోవడంలో, దాచుకోవడంలో, అవినీతిని పంచుకోవడంలో కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ ఒక్కటే అని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్. ప్రకాష్ రెడ్డి ఆరోపించారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బుధవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్.ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీని రక్షి ంచేందుకు గతం లో బిఆర్ఎస్ తరఫున కేశవరావు సమావేశాల్లో పాల్గొన్నారని విమర్శించారు.నకిలీ గాంధీ కు టుంబానికి మోచేతినీళ్లు తాగడం వంటి వ్యవ హారాలు చేస్తే ప్రజలు ఊరుకోరు. నేషనల్ హెరాల్డ్ కేసుపై రేవంత్ రెడ్డి ప్రేలాపనలను వెంటనే మానుకోవాలని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి ప్రచారం చేస్తున్న యంగ్ ఇండియా బ్రాండ్‌ను ప్రజలు తప్పకుండా ఇంటికే పంపిస్తారు,2022లో రేవంత్ రెడ్డి టిపిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు, ఢిల్లీ రాంలీల మైదానంలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని అభివర్ణించారు. భరతమాతను సోనియా గాంధీతో సమానంగా చెప్పారు. ఇది నకిలీ గాంధీ కుటుంబం ఆశీస్సుల కోసం మాట్లాడిన మాటలే అని అభివర్ణించారు.రాహుల్ గాంధీకి, రేవంత్ రెడ్డికి మధ్య ఇటీవలి కాలంలో విభేదాలు తలెత్తుతున్నాయని చర్చ జరుగుతోందని అన్నారు. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నాయకుడిగా పరిమితం కావడానికి కారణం రేవంత్ రెడ్డే కారణమని అందుకే రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డిని దూరం పెట్టారని కొన్ని వార్తలు వస్తున్నాయి.కోర్టు తీర్పులను గౌరవించ కుండా, ఇష్టానుసారంగా మాట్లాడటం సిగ్గుచేటు.చట్టం ముందు అందరూ సమానమేనని గౌరవించినప్పుడే ప్రజాస్వామ్యం నిబద్ధంగా ఉంటుంది.1938లో జవహర్‌లాల్

## సుప్రీంకోర్టు వ్యాఖ్యలు ప్రభుత్వానికి చెంపపెట్టు: హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్16:** కంచ గచ్చిబౌలి విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను మాజీ మంత్రి హరీష్‌రావుస్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన, చేయబోతున్న పర్యావరణ విధ్వంసం ఎంత భయంకరమైందో సుప్రీం కోర్టులో జరిగిన వాదనల వల్ల ప్రపంచానికి తేటతెల్లమైందని వ్యాఖ్యానించారు.బాధ్యత గల ప్రభుత్వం, కావాలనే సెలవు దినాల్లో బుల్‌డోజర్లతో విధ్వంసానికి పాల్పడటంపై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈ ప్రభుత్వానికి చెంపపెట్టు అని చెప్పారు.విధ్వంసం చేసిన వంద ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని నిలదీయడం ఆహ్వానించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. కంచె గచ్చిబౌలి భూములను, పర్యావరణాన్ని కబళించాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ తన రిపోర్టుతో కళ్లు తెరిపించిందని చెప్పారు.అధికారం ఉంది కదా అని ఇష్టారీతిగా వ్యవహరిస్తే సభ్య సమాజం, న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోవని.. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ముందుకు వస్తాయని గతంలోనూ అనేక సార్లు నిరూపనైందని తెలిపారు. ఈరోజు కూడా అదే జరిగింది. విధ్వంసమే విధానంగా సాగుతున్నది రేవంత్ రెడ్డి నిరంకుశ పాలన, నాడు హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చి అరాచకం. నేడు బుల్‌డోజర్లతో పర్యావరణ హననంఅని పేర్కొన్నారు. మాకు న్యాయస్థానాల మీద ఎంతో గౌరవం ఉంది.అందుకే బాధ్యతగా బిఆర్ఎస్ పార్టీ తరుపున సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి నివేదిక ఇచ్చాం. ఆధారాలతో సహా వాస్తవాలు వివరించామని చెప్పారు.వృక్షో రక్షతి రక్షిత అని పెద్దలంటే, వృక్షో భక్షతి అన్నట్లుగా తయారైన రేవంత్‌కు బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు.

**మిషన్ భగీరథ నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం**

మిషన్ భగీరథ నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని. నల్లాల ద్వారా నీళ్ళు సరఫరా చేయడం లేదని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇన్నాళ్లు సాగు నీళ్ల కోసం రైతుల గోస.. ఇప్పుడు తాగు నీళ్ల కోసం ప్రజల ఘోష అని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి, మంత్రులు అబద్దాల ప్రవాహాన్ని పారించడం మానేసి, ప్రజల ఇళ్లకు తాగు నీటిని పారించాలని సూచిస్తున్నా మన్నారు.

## రూ.40 లక్షల విలువ చేసే డ్రగ్స్, వాహనం స్వాధీనం

**హైదరాబాద్, ఏప్రిల్ 16 ,ప్రభాతవార్త :** అమెరికా ప్రాం తాల నుంచి ఇండియాకు దిగుమతి బెంగళూరు నుంచి హైదరాబాద్ రవాణా పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.40 లక్షలు. అమెరికాలోని ఫ్లోరిడా,క్యాలీఫ్లోర్నియాలో పండించే ఓజీ కుష్ అనే డ్రగ్స్‌తోపాటు ఇతర డ్రగ్స్‌ను, విదేశీ మద్యం బాటిళ్లను ఎస్‌టిఎఫ్ బి టీమ్ ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు.డ్రగ్స్‌తోపాటు స్కోడా కారు గంజాయి, హాషిష్ సింథటిక్ డ్రగ్స్, చరస్ డ్రగ్స్‌ను ఎస్టిఎఫ్ బిటీమ్ స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. బుధవారం ఎక్సైజ్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పట్టుకున్న డ్రగ్స్‌ను,నిందితులను మీడియా ముందు హాజరుపరిచారు.కారు, డ్రగ్స్ విలువ రూ.40 లక్షలుగా ఉంటుందని జాయింట్ కమిషనర్ ఖురేషి వెల్లడించారు. కాచిగూడ రైల్వేస్టేషన్ సమీపంలో బుధవారం 2 గంటల ప్రాంతంలో బి టీమ్ ఎస్సై సంధ్యా బృందం ఈ డ్రగ్స్‌ను పట్టుకున్నారని తెలిపారు.కాచిగూడ రైల్వే స్టేషన్ అనుమానంగా ఒక వ్యక్తి 2బెక్, స్కోడా కారులో మరో వ్యక్తి ఓ కుష్‌ను మార్పిడి చేసుకునే సమయంలో ఎస్‌టిఎఫ్ ఎక్సైజ్ సిబ్బంది పట్టుకున్నారు.కారులో తనిఖీలు నిర్వహించగా 500 గ్రాముల ఓజీ కుష్‌ఒక కేజీ గంజాయి, 6 గ్రాముల చరస్, 4.38 గ్రాముల హాషీష్ సింథటిక్ డ్రగ్స్‌తోపాటు ఐదు వీదేశీ మద్యాం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులు ప్రతిష్ బట్, జై సూర్యలను అరెస్టు చేసినట్లు ఖురేషి తెలిపారు.ఖరేషితోపాటు ఎస్‌టిఎఫ్ బి టీమ్ లీడర్ ప్రదీప్‌రావుతోపాటు సిఐ బిక్షామ్‌రెడ్డి,ఎస్ఐ బాలరాజులతో ఇతర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీతమ్మసాగర్‌కి అడుగడుగునా ఆటంకాలే

### నాడు హైకోర్టులో ఎదురుదెబ్బ


### తొలి ఫేజ్ భూసేకరణే చెల్లదన్న న్యాయస్థానం

### 'పెసా' నిబంధనలు గాలికొదిలారని వ్యాఖ్య

### ప్రభుత్వ ప్రొసీడింగ్ కొట్టివేత

### సీతారామాలిఫ్ట్ మీదా ఈ ప్రభావం

### హైడల్‌పవర్ ఉత్పత్తి కానప్పుడు మనుగడ సాగేదెట్లా



**అశ్వారావుపేట:ప్రభాతవార్త:** సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్-సీతమ్మసాగర్ బహుళార్థక సాధక ప్రాజెక్ట్ ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో గడచిన ఏడెనిమిదేళ్ళుగా మార్మోగుతున్న ప్రతిష్ఠాత్మక సాగు నీటి ప్రాజెక్టులు. గత ప్రభుత్వం వీటికోసం చేసిన ప్రచారం అంతా ఇంతా కాదు. కదిలినా మెదిలినా సిఎం కార్యదర్శి స్మితాసబర్వాల్ హెలికాప్టర్‌కి రెక్కలు తగిలించుకుని సైట్‌లో వాలిపోయేవారు. అధికారుల హడావిడి.,సమీక్షలు.,ఇదంతా చూస్తే., నిజంగా ఈ ప్రాజెక్ట్‌లు కూడు పెట్టడం ఖాయమేనేమో అనే అనుమానం కూడా ఒక్కోసారి కలిగేది. కానీ కాలం కరిగి ఆ హంగులన్నీ గాల్లో కలిసినట్లే.,వీటిమీద సగటు పౌరుడు పెట్టుకున్న ఆశలూ ఆవిరైపోతున్నాయి. ఈ నిర్మాణాల విషయంలో ఇరిగేషన్ అనుసరించిన క్షమించరాని నిర్లక్ష్యాన్ని చూస్తున్నప్పుడు వీటి భవిష్యత్తు మీద భయం పట్టుకుంటున్నది. ఈరెంటికీ కలిపి ఏకంగా రూ.16వేల510 కోట్ల గ్రాంటు (పూర్వపు ఇందిరాసాగర్-రాజీవ్‌సాగర్‌ల మంజూరు). ప్రస్తుత శాంక్షన్లలో చాలా భాగం పేమెంట్లు కూడా చెల్లించేసినట్లు తాజా డిక్లరేషన్ చెబుతున్నది. పనులు ఆలస్యమయ్యేకొద్దీ ఇంకెన్ని కోట్లు హారతి ఇవ్వాలో దానికో లెక్కాపత్రం లేదనేది ఒక అంశం కాగా.,ఖర్చు చూపిన దాంట్లో కూడా భారీ అవినీతి జరిగిందని రాష్ట్ర నీటిపారుదల మంత్రే ఆరోపించడం చూస్తుంటే ఈ పనులు ముందుకెళతాయా అనిపిస్తుంది. అవినీతి భాగోతాల సంగతిని కాస్త పక్కన పెడదాం. ఇంతటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌లకు సంబంధించిన "భూసేకరణ" విషయంలో ప్రాథమిక దశలోనే అధికారులది ఎంతటి నిర్లక్ష్యమో ఈ అంశాన్ని ఇప్పటికే గతంలో వెల్లడించడం జరిగింది. కాగా ఇప్పుడు తిరిగి ఈరెండు ప్రాజెక్ట్‌ల ప్రస్తావన "ముల్కలపల్లి ఉదంతంతో" రాష్ట్రస్థాయిలో నలుగుతున్న క్రమంలో మరొక్కసారి సింహావలోకనం చేసుకుందాం.

**హైకోర్టులో ఇరిగేషన్‌కి ఎదురు దెబ్బ:** సీతమ్మ సాగర్ బహుళార్థ సాధక ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణాని కోసం అశ్వాపురం మండలంలోని అమ్మగారిపల్లె-అశ్వాపురం- కొమ్ముగూడెం- తదితర గ్రామాల పరిధిలో 2021 సంవత్సరంలో భూసేకరణ మొదలెట్టింది. 21 మంది రైతులనుంచి 60 ఎకరాలకు పైగా ల్యాండ్ ఎక్వయిర్ చేసేందుకు గాను "ఆర్‌సినెంబర్: సి/985/2020-2021 తేది: 20.04.2021 ద్వారా" అవార్డ్ నిమిత్తం ప్రొసీడింగ్ ఇచ్చారు. కాగా "పెసాచట్టం-1996" నిబంధనలకు విరుద్ధంగా ఈ భూసేకరణ ప్రక్రియ ఉన్నదని, రిట్ పిటిషన్ నెంబర్లు: 14653-14664/2021 ల ద్వారా తెలంగాణా హైకోర్టుని రైతులు ఆశ్రయించారు. నిజానికి 2013 జాతీయ భూసేకరణ చట్టంలోని అండర్ సబ్‌సెక్షన్ (3) సెక్షన్ 41ఆఫ్ ది ల్యాండ్ ఏక్విజేషన్ ఏక్ట్-2013 ప్రకారం., అండర్‌సెక్షన్ 11(1) లో గిరిజన ప్రాంతాల్లో ఏదేని భూసేకరణ కోసం ప్రిలిమినరీ నోటీస్ ఇచ్చేముందర "పెసాచట్టం-1996" నిబంధనలు పాటించాలని ఆ రిట్‌లో పిటిషనర్లు పేర్కొన్నారు. ఇందుకు విరుద్ధంగా పెసా గ్రామసభలేవీ నిర్వహించకుండానే.,ఆయా సభల తీర్మానాల తంతుని గాలికొదిలి భూసేకరణ ప్రక్రియకి పూనుకున్నారని బాధితులు న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చారు. ఆర్‌అండ్‌ఆర్ ప్రస్తావనే ఎక్కడా లేకుండా మొదలెట్టిన ఈ కార్యక్రమం చట్టరీత్యా చెల్లదని వాదించారు. దీనిపై ప్రతివాదులైన ప్రభుత్వ యంత్రాంగం తగిన ఆధారాలు చూపించలేక పోవడంతో.,హైకోర్టు బాధితులకు అనుకూలంగా తీర్పుచెప్పింది. నిబంధనలను పాటించనందున ప్రభు త్వం జారీచేసిన "ఆర్‌సి నెంబర్: సి/985/2020-2021 తేది: 20.04.2021" ప్రొసీడింగ్‌ని న్యాయస్థానం 15.03.2023 తేదీన పక్కన పెట్టేసింది (సెటెసైడ్). ఇప్పుడు చెప్పండి., ఇంత గొప్పలు చెప్పుకు తిరిగిన నీటిపారుదల విభాగం ఈ చిన్న విషయంలోనే ఎంత తప్పటడుగు వేసిందో తాజా పర్యవసానం ప్రస్ఫుటం చేస్తున్నది

**తీర్పు తర్వాత ఏం జరిగిందో?:** హైకోర్టు తీర్పు తర్వాత పర్యవసానాలేంటో ఇప్పటికీ తెలియడం లేదు. సంబంధిత యంత్రాంగం వద్ద సమాచారం లేదు. నీటిపారుదల శాఖ వారు అప్పీల్‌కి వెళ్ళారా లేక తీర్పుని యదాతథంగా అమలు చేసేందుకు పూనుకుని సమస్యని పరిష్కరించారా అనేది సందిగ్ధం. జడ్జిమెంట్ 15.09.2023 తేదీన వచ్చింది కాబట్టి దాదాపు ఏణార్థం పూర్తయిన ప్రస్తుత స్థితిలో ఆ రెండు రిట్ల ద్వారా కక్షిదారులు పొందిన ప్రయోజనాన్ని అధికారులు వెల్లడించాల్సిందే. ఒకవేళ మంచే జరిగి సీతమ్మసాగర్ బరేజ్ ప్రగతి ఆటంకాల్లేకుండా ముందుకు వెళితే అంతకన్నా కావలసింది ఏముంటుంది.

**అడుగడుగునా తడబాట్లే :** ఇవి బ్రహ్మాండం బద్దలయ్యే సాగునీటి ప్రాజెక్ట్‌లని సర్కార్ చెప్పుకోవడం ఏమాత్రం తప్పుకాదు. మరి తదనుగుణమైన సంకల్ప సిద్ధికూడా కావాలి కదా. కానీ చిత్తశుద్ధి ఎక్కడా మనకు కనిపించదు. ప్రధానమైన భూసేకరణ విషయంలోనే ఇంకాస్త ముందుకెళ్ళి చూస్తే యంత్రాంగపు పోకడలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. మచ్చుకి కొన్ని సంఘట నలను గమనిద్దాం. 17.07.2020 తేదీన నాటి ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితాస బర్వాల్ ఇరిగేషన్ ముఖ్యకార్యదర్శి రజిత్‌కు మార్‌లు అశ్వాపురం వచ్చి ఉన్నతస్థాయి సమీక్ష ఏర్పాటు చేశారు. కలెక్టర్లు-సంయుక్త కలెక్టర్లు- ఆర్‌డిఓలు-తహశీల్దార్లు-అబ్బో ఉరుకులు పరుగులు పెట్టారు. హడావిడికి కొదవలేదు. ఈ మీటింగ్‌లో తేల్చింది ఏమంటే.,"పక్షంరోజుల్లో అంటే పదిహేనురోజుల్లో" భూసేకరణ సర్వే పూర్తయిపోవాలని హుకుం జారీ చేశారు. ఆ గడువు ముగిసిపోయి తదుపరి 21.05.2021 తేదీన అంటే 10 నెల్ల తర్వాత నాటి జిల్లా కలెక్టర్ ఎంవి.రెడ్డి 3500 ఎకరాల భూసేకరణ కోసం రెండవ రివ్యూ నిర్వహించారు. అశ్వాపురం మం డలంలో 339 ఎకరాలు, మణుగూరులో 610, దుమ్ముగూడెంలో 726, చర్లలో 1446 ఎకరాల భూమిని సేకరించేందుకు ఆయన పలు సూచనలు చేశారు. ఆ తర్వాత మళ్ళీ 12.01.2022 తేదీన అంటే రెండో సమీక్ష తరువాత 8నెల్లకి అప్పటి కలెక్టర్ అనుదీప్ దీనిపై సమావేశమై అటవీ భూముల రీఎంబర్స్‌మెంట్ స్పీడప్ చేయాలని ఆదేశించారు. ఇలాంటి ఉన్నతస్థాయి మీటిం గులెన్ని పెట్టినా., చివరికి ఎక్కడైతే గోదావరి నదివద్ద హెడ్‌వర్క్‌ల కోసం ఉద్దేశింపబడిన ప్రాంతమున్నదో.,ఆ భూమిని సేకరించే ప్రక్రియలోనే అధికార యంత్రాంగం తప్పులో కాలేయడంతో ఇంతటి ఉన్నతస్థాయి సమీక్షలు సైతం ఈ చిన్న పనులను కూడా చేసుకోలేక చతికిల పడినట్లయింది.

# ప్రజాసేవ కాదు లూటీ చేయడమే నెహ్రూ కుటుంబ ఉద్దేశ్యం

### అర్థరాత్రి ఫ్లడ్‌లైట్లలో పర్యావరణం ధ్వంసం చేసిన తెలంగాణ పాలకులు

### సోనియా, రాహుల్ తప్పుచేశారని ఆధారాలు ఉన్నా ప్రజలను మభ్యపెట్టడం తగదు

### హెచ్‌సియు పైకి బుల్డోజర్ పంపిన తప్పు ఒప్పుకోండి వితండవాదం చేయడం కాదు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు



**హైదారబాద్, ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** నెహ్రూ కుటుంబానికి, దేశాన్ని లూటీ చేయాలనే ఉద్దేశమే తప్ప ప్రజాసేవ చేయాలనే ఉద్దేశం దేశాన్ని అభి వృద్ధి పరుచాలనే ద్యాస లేదని కాంగ్రెస్‌పాలనలో దేశం ఎంతో వెనుకబడిపోయిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. బుధవారం ఢిల్లీ విలేక రుల సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం బోఫోర్స్, 2జీ, బొగ్గు కుంభకోణం వంటి ఎన్నో అవినీతి, అక్రమాలకు పాల్పడిందని గుర్తుచేశారు. ఇప్పుడు నేషనల్ హెరాల్డ్ కేసులోనూ వేలకోట్లు కొల్లగొట్టాలని చూస్తోందని ఆరోపించారు. స్వాతంత్ర్య సమరయోధులు నేషనల్ హెరాల్డ్ ను స్థాపించుకున్నారు. కానీ దొడ్డిదారిన ఈ పత్రిక ద్వారా రాహుల్, సోనియా గాంధీ కి సంబం ధించిన రియల్ ఎస్టేట్ కంపెనీకి ఈ ఆస్తులను బదలాయించుకుంటున్నారని వివరించారు. దీనిపై విచారణ చేస్తే కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ధర్నాలు చేపట్టడం సిగ్గుమాలిన చర్య అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి చట్టంమీద విశ్వాసం ఉంటే ఈ విధంగా ధర్నాలు చేయరని అన్నారు. బోఫోర్స్ కుంభకోణం నుంచి నేషనల్ హెరాల్డ్ కేసు వరకు కాంగ్రెస్ పార్టీ సర్వస్వం అవినీతి మయమే అని ఆయన కాంగ్రెస్ పాలన రీతిని ఎండగట్టారు. రాజకీయ వ్యవస్థలను, దేశ రాజ్యాంగ బద్ధ సంస్థలను నిర్వీర్యం చేయడం, దేశాన్ని అవినీతి మయంగా మార్చడం కాంగ్రెస్ చేసిందని అన్నారు. ఈ కేసు ఇవాళ వచ్చింది కాదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2012 నవంబర 1వ తేదీన మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు సుబ్రమణ్యస్వామి ఢిల్లీ కోర్టులో కేసు వేశారని చరిత్రను విప్పి చెప్పారు. అందులో చాలా స్పష్టంగా సోనియా, రాహుల్ పైన యూపీయే హయాంలోనే నేషనల్ హెరాల్డ్ ఆస్తులను తమ రియల్ ఎస్టేట్ కంపెనీకి మళ్లించుకున్నారని పేర్కొన్నారని ఆయన తెలిపారు. సోనియా,రాహుల్‌గాంధీ దోపిడి వ్యవహారాన్ని చాలా స్పష్టంగా దాఖలు చేశారని ఆయన వివరించారు.ఇది పత్రికకు సంబంధించిన ఆస్తులు. కాంగ్రెస్ పార్టీ ఈ పత్రికకు 90 కోట్ల రుణం ఇస్తే దాన్ని 50 లక్షలరూపాయల కోసం మళ్లీ రియల్ ఎస్టేట్ కంపెనీకి దారిమళ్లించారు. దీనికి సోనియా, రాహుల్ నేతృత్వం వహిస్తున్న కంపెనీ ఎలా వీటిని స్వాధీనం చేసుకుందో కోర్టు లో సుబ్రమణ్యస్వామి వివరించారని ఆయన తెలిపారు.ఈ కేసును కొట్టేయాలని రాహుల్, సోనియా హైకోర్టుకు వెళ్తే 2016లో సుప్రీంకోర్టు కూడా సోనియా, రాహుల్ అభ్యర్ధనను తోసిపుచ్చి దర్యాప్తు జరగాలని స్పష్టం చేసిందని గుర్తుచేశారు. మోదీ ప్రధాని అయ్యాకే ఈ కేసులు బయటకు వచ్చినట్లు, సోనియా, రాహుల్, కాంగ్రెస్ నేత లను సుద్దపూసలు అయినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీ ఉల్టాచోర్, అన్నట్లుగా వ్యవహరిస్తోంది.కాంగ్రెస్ పార్టీ ఎందుకు ధర్నాలు చేస్తోందని వాపోయారు. బొగ్గు కుంభకోణం, 2జీ స్కామ, బోఫోర్స్ స్కామ్, అగస్టా వెస్ట్ ల్యాండ్ కుంభకోణాన్ని కాంగ్రెస్ చేసిన అవినీతిని మరిచిపోలేదు. 5వేల మంది స్వాతంత్ర్య సమరయోధులు ఇందులో షేర్ హోల్డర్లుగా ఉండేవారు. వారి స్థానంలో ఇవాళ నకిలీ గాంధీలు రాజ్యమేలుతున్నారని అపహాస్యం చేశారు. 90 కోట్లు నేషనల్ హెరాల్డ్ పత్రికకు కాంగ్రెస్ పార్టీ ఇస్తే, దీన్ని 50 లక్షలకే రాహుల్, సోనియాలు మెజారిటీ షేర్ హోల్డర్లుగా ఉన్న సంస్థకు కట్టబెట్టారు. దీన్ని బీజేపీ తెలంగాణ శాఖ కాంగ్రెస్ ప్రదర్శనలను ఖండిస్తోంది. రాజ్యాం గబద్ధ సంస్థలు ఇలాంటి ధర్నాలతో భయపడవని తెలుసుకోవాలి. న్యాయస్థానం ఆదేశాల మేరకు సమగ్రంగా విచారణ జరగాలని ఆయన కోరారు. మీరు చేసిన అవినీతి, అక్రమాలను విచారణ సంస్థలు చూస్తూ ఊరుకోవు. లక్నో, పట్నా, భోపాల్, ముంబై, ఢిల్లీ, ఇండోర్ లో ఉన్న ఆస్తులను సీజ్ చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఈడీ కోరింది. కాంగ్రెస్ సిగ్గుమాలిన చర్యలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.కంచ గచ్చిబౌలి విషయంఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం చేసిన దుందుడుకు చర్యలను, తప్పును ఒప్పుకుని కోర్టుముందు వితండవాదాలు చేయ వద్దు. అబద్ధాలు మాట్లాడకుండా ఆ భూమిలో సుప్రీంకోర్టు చెప్పినట్లు అక్కడ మొక్కలను నాటే పని చేపడితే బాగుంటుంది.అర్ధరాత్రి ఫ్లడ్ లైట్లు పెట్టి చెట్లను నరికిన ఘటనలు దేశ చరిత్రలో ఎక్కడా లేవు. పోలీసు బందోబస్తు పెట్టి వంద ఎకరాల్లో చెట్లు నరకడం పూర్తిగా కాంగ్రెస్ పార్టీ దుర్మార్గానికి అద్దం పడుతోంది. సుప్రీంకోర్టు ఇవాళ ఏం చెప్పిందో, ప్రధానమంత్రి కూడా ఇదే మాట చెప్పారని ఆయన అన్నారు. చెట్లు నరకడం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. బీజేపీ తరపున ఈ విషయంలో అన్నిరకాలుగా ప్రయత్నించామని తెలిపారు. విద్యార్థులకు అండగా నిలిచాం.యువమోర్చా, మహిళామోర్చా కార్యకర్తలు ఉద్యమాలు చేశారని జైలుపాల య్యారని ఆయన వివరించారు. వాల్టా చట్టం కింద చెట్టు నరకాలన్నా సర్కారరు అనుమతి తీసుకోవాలి. వంద ఎకరాల్లో చెట్లు నరికేందుకు ఎవరి అనుమతి తీసుకున్నారు. వాల్టా యాక్ట్ కింద ఏరకమైన చర్యలు తీసుకున్నారు అని మంత్రి కిషన్‌రెడ్డి నిలదీశారు. భూములు అమ్ము తున్నరా లేదా? ఉపాధికల్పన జరుగుతున్నదా అనేది కాదు. పర్యావరణ పరిరక్షణ విషయంలో రాజీ పడొద్దనది మా ఆలోచన అని చెప్పారు.బంజారాహిల్స్, జూబ్లీ హిల్స్ కాంక్రీట్ జంగల్ గా మారిన సందర్భంలోచుట్టుపక్కలనున్న ప్రాంతాల్లోని వన్యప్రాణులు, పక్షులు ఈ ప్రాం తంలోని చెట్లను తమ ఆవాసంగా మార్చు కున్నాయి.అటువంటి భూములను భావితరాల కోసం కాపాడుకోవడం మనందరి బాధ్యత. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా.. ఇలాగే భూములను అమ్ముకునేందుకు ప్రయత్నించింది. జింకలు చనిపోయిన మాట వాస్తవం కాదా? అని ఆయన ప్రశ్నించారు. పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడాల్సి న బాధ్యత సమాజానిదని కిషన్‌రెడినడ గుర్తుచేశారు.

# కోకాపేట్‌లోని రాజ్ తరుణ్ ఇంటి వద్ద హైడ్రామా

### కొడుకు ఇంట్లోకి వెళ్తామన్న రాజ్ తరుణ్ తల్లిదండ్రులు

### 15 మందితో వచ్చి నాపై దాడి చేశారన్న లావణ్య

### కోర్టు ఆదేశాల మేరకు నడుచుకుందామన్న లావణ్య



కోకాపేట్‌లోని ఇంటి ముందు ఆందోళన చేస్తున్న రాజ్ తరుణ్ తల్లిదండ్రులు

**నార్సింగి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :** కోకాపేట్‌లోని రాజ్ తరుణ్-లావణ్య ఇంటి వద్ద బుధవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం హైడ్రామా చోటు చేసుకుంది. కొన్నాళ్లు స్తబ్దుగా ఉన్న రాజ్ తరుణ్-లావణ్య గొడవ మళ్లీ తెరైపకి వచ్చింది. నా కొడుకు రాజ్ తరుణ్ ఇంట్లోకి మేము వెళ్తామంటే లావణ్య అడ్డుపడుతుందని, ఇంట్లోకి వెళ్లేందుకు మాకు అవకాశం కల్పించాలని కోరుతూ ఆ ఇంటి ముందే రాజ్ తరుణ్ తల్లిదండ్రులు, సహచరులు ఆందోళనకు దిగారు. ఈ ఇల్లు పూర్తి గా నా కొడుకు తరుణ్ కష్టార్జితంతో కొన్నాడని, దీనిపై సర్వ హక్కులు నా కొడుకుకు, మాకే ఉం టాయని రాజ్ తరుణ్ తల్లిదండ్రులు పేర్కొన్నారు. కొన్నాళ్లు కలిసి తిరిగినంత మాత్రాన మా ఇల్లు తనదైపోతుందా? అని వృద్ధ దంపతులు ప్రశ్నిం చారు. నా కొడుకు ఇంట్లోకి వెళ్తుంటే మమ్మల్ని అడ్డుకునే హక్కు లావణ్యకు ఎక్కడుందని పేర్కొన్నారు. ఇన్నాళ్లు నగరంలో అద్దె కొంపల్లో ఉన్నామని, జీవిత చరమాంకంలో, అనారోగ్య సమస్యలతో ఉన్న మేము మా సొంతింట్లో ఉండాలని కోరుకుంటున్నామని, అందుకే ఇక్కడికి వస్తే లావణ్య అడ్డు పడుతుందని మీడియా ముందు వృద్ధ దంపతులు వాపోయారు. లావణ్య తండ్రి మాట్లాడుతూ రాజ్ తరుణ్ హీరోగా ఎదిగేందుకు కావాల్సి న డబ్బులు దగ్గరుండి నేనే సర్దానని, కోకాపేట్‌లోని ఇల్లు కొనే సమయంలో కూడా సింహభాగం డబ్బులు నేనే ఇచ్చానని, అందుకు పూర్తి సాక్షాలు నా వద్ద ఉన్నాయని, కోర్టు ముందు చూపిస్తానని స్పష్టం చేశారు. నా కూతురి జీవితంతో రాజ్ తరుణ్, ఆయన కుటుం బ సభ్యులు ఆడుకున్నారని, ఆమెకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 15.మంది గూండాలతో వచ్చి నా బిడ్డపై దాడి చేసి, ఇంట్లో నుంచి గెంటేసేందుకు ప్రయత్నం చేశారని, చట్టపరంగా నా బిడ్డకు రక్షణ కల్పించాలని లావణ్య తండ్రి కోరారు. అనంతరం లావణ్య మీడియా ముందు మాట్లాడుతూ నేను రాజ్ తరుణ్ ప్రేమించి పెళ్లి చేసుకున్నామని, ఈ విషయం మా ఇరు కుటుంబ సభ్యులందరికి తెలుసన్నారు. గత 11.సంవత్సరాల నుంచి నేను ఇదే ఇంట్లో ఉంటున్నానని, ఈ ఇంటిపై నాకే హక్కుందని పేర్కొన్నారు. నన్ను శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా వాడుకొని ఇప్పుడు ఉన్న ఈ ఒక్క ఇంటిని కూడా నా నుంచి లాక్కునే కుట్ర చేస్తున్నారని, ఈ ఇంటి విషయంపై కూడా కోర్టులో కేసులు నడుస్తున్నాయని, న్యాయ స్థానంపై మాకు పూర్తి విశ్వాసం ఉందని, ఏ రకమైన తీర్పు ఇస్తే ఆ రకంగా నడుచుకుంటానని లావణ్య స్పష్టం చేశారు. ఈ విషయంలో రాజ్ తరుణ్‌ను కచ్చితంగా కోర్టుమెట్లు ఎక్కిస్తానని లావణ్య స్పష్టం చేశారు. పబ్లిక్‌గా నేను రాజ్‌కు క్షమాపణలు చెప్పిన తరువాత ఇప్పుడు వచ్చి ఈ రకమైన దాడికి పూనుకోవడం బాధగా ఉందన్నారు. 11.సంవత్సరాల నా విలువైన జీవితంను తిరిగి ఇస్తే వెళ్లిపోతానని, ఈ రోజు మా ఇంటి వద్ద జరిగిన విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. బుధవారం సాయంత్రం నా ఇంటికి రాజ్ తరుణ్ తల్లి దండ్రులు, సహచరులు పతకం ప్రకారం వచ్చి, వారి ఆగడాలు సీసీ కెమెరాల్లో కనిపించకుండా ఉండేందుకు ముందుగా సీసీ కెమెరాలను ధ్వంసం చేశారని పేర్కొన్నారు. నా జీవితంను నాశనం చేసింది సరిపోలేదా? ఇంకా నన్ను ఎందుకు వేటాడుతున్నారని లావణ్య ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టుల్లో కేసులు నడుస్తున్న సమయంలో ఇలా బలవంతంగా నా హక్కులకు భంగం కలిగించడం, కోర్టు ధిక్కరణ కిందకి వస్తుందని, దయచేసి మీరు ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని, కోర్టు తీర్పు వచ్చాక అప్పుడు ఆలోచిద్దామని లావణ్య పేర్కొంది. సాధారణంగా అత్తా, మామల్లాగా వచ్చి ఉంటే ఇంట్లోకి ఆహ్వానించి సపర్యాలు చేసే దాన్ని అని, కానీ 15.మంది గూండాలతో వచ్చి నా ఇంట్లోని సామాగ్రిని ధ్వంసం చేసి, నాపై దాడి చేశారని వాపోయింది. ఎవరు ఎవరిపై దాడి చేశారో సీసీపుటేజీల్లో, నా ఇంటింకి వచ్చిన వారి ఫోన్‌లలో రికార్డు అయిన వీడియోలను పరిశీలిస్తే వాస్తవాలు వెలుగు చూస్తా యని లావణ్య పేర్కొన్నారు. సమాచారం అందు కున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి గొడవ పెద్దది అవ్వకుండా ఇరువురినీ ఆపారు. ఐదారు గంటల పాటు కోకాపేట్‌లో హైడ్రామా కొన సాగింది. ఈ గొడవ విషయమై ఎవరూ నార్సింగి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయలేదని, ఎవరిని తాము అదుపులోకి తీసుకోలేదని అడ్మిన్ ఎస్.ఐ సుఖేందర్‌రెడ్డి వివరించారు.

# ఉద్యోగ సృష్టికర్తలుగా విద్యార్థులు ఎదగాలి

### కేఎస్ పీపీ పట్టాల ప్రదానోత్సవంలో కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు



కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు జ్ఞాపికను అందిస్తున్న ఎంపి భరత్

**పటాన్‌చెరు,ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీ చేసిన కౌటిల్యా విద్యార్థులంతా ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మో హన్ నాయుడు అభిలషించారు. ప్రతిష్టాత్మక కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) తృతీయ పట్టభద్రుల దినోత్సవాన్ని ఏప్రిల్ 16న (బుధవారం) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలోని కిన్నెర్ సెమినార్ హాలులో ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ అకడమిక్ ప్రొసెషన్ తో ప్రారంభమైన ఈ వేడుక జాతీయ గీతాలాపన, జ్యోతి ప్రజ్వలనతో శ్రీకారం చుట్టుకుంది. పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలను అందుకుంటున్న విద్యార్థులను ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అభినందించారు. జాతీయంగా, ప్రపంచ వ్యాప్తంగా ప్రజా విధాన రూపకల్పనలో వారు పోషించే కీలక పాత్రను తన స్ఫూర్తిదాయక ప్రసంగంలో ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. మీరు వాస్తవ ప్రపంచంలోకి అడు గుపెడుతున్నప్పుడు, సమాజంలో అర్థవంతమైన మార్పును సృష్టించే జ్ఞానం, విలువలు, ఉద్దే శ్యాన్ని మీతో తీసుకెళ్లండి అని ఆయన ఉద్బోధించారు. సాంప్రదాయ మార్గాలను మించి ఆలోచించమని గ్రాడ్యుయేట్లను ప్రోత్సహిస్తూ, ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండండి. విధాన వ్యవస్థాపకతను అన్వేషించండి. మిమ్మల్ని మీరు సవాలు చేసుకోండి. కొన్నిసార్లు మీరు ఉపరితలంపైకి ఏమి పెరుగుతుందో చూడటానికి నీటిని కదిలించాలి. త్వరగా నేర్చుకోండి, నడవండి, పరుగెత్తండి, ఎగరండి కానీ ఎల్లప్పుడూ మీ పాదాలను స్థిరంగా ఉంచండి అని ఉద్బోధించారు. గీతం అధ్యక్షుడు, విశాఖపట్టణం పార్లమెంటు సభ్యుడు ఎం.శ్రీభరత్ తన అధ్యక్షోపన్యాసంలో పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలు అందుకుంటున్న విద్యార్థులను అభినం దించారు. ముఖ్య అతిథి రామ్మోహన్ నాయు డును శ్రీభరత్ సత్కరించగా, కేఎస్ పీపీ సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ కన్వాల్ సభకు పరిచయం చేశారు. ఈ ఏడాది 30 మంది విద్యార్థులకు పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలను ప్రదానం చేశారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బంగారు పతకాలను ఇచ్చి సత్కరించారు. మాస్టర్స్ ప్రోగ్రామ్ లో అగ్రస్థానంలో నిలిచిన ఒయిషిక్ భట్టాచార్యను గీతం అధ్యక్షుడి పేరిట ఏర్పాటు చేసిన బంగారు పతకంతో సత్కరించారు. చెరుకూరి శ్రీహర్షకు యనమండ్ర మల్లికార్జునరావు బంగారు పతకాన్ని ప్రదానం చేశారు. రోహిత్ సింగ్ గౌతమ్ ఉత్తమ క్యాప్ స్టోన్ ప్రాజెక్టుకు గాను గౌరవనీయమైన డీన్ బంగారు పతకాన్ని అందుకున్నారు.

డిగ్రీ ప్రదానోత్సవాన్ని కేఎస్ పీపీ డీన్, ఐక్యరాజ్య సమితిలో భారతదేశ పూర్వ శాశ్వత ప్రతినిధి ప్రొఫెసర్ సయ్యద్ అక్బరుద్దీన్ నిర్వహించగా, ముఖ్య అతిథి డిగ్రీలు, సర్టిఫికెట్లను విద్యార్థులకు ప్రదానం చేశారు. గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, డిగ్రీ రికార్డులను అధికారికంగా గీతం ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజాకు అందజేశారు. గీతం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు కేఎస్ పీపీ విద్యార్థి వైభవి అవస్థికి ప్రతిజ్ఞ ప్రతిని అందజేయగా, ఆమె విద్యార్థులతో బిగ్గరగా ప్రతిజ్ఞ చేయించారు. మాస్టర్స్ పట్టాను అందుకున్న విద్యార్థి షితిజ్ ఝా, 2025 తరగతి సమిష్టి ప్రయాణం, వారి ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ గ్రాడ్యుయేషన్ ప్రసంగం చేశారు.

అధ్యాపకులు, యాజమాన్యాల అంకితభావం, మార్గదర్శకాలకు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. చివరిగా, కేఎస్ పీపీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వసుధ కట్జు వందన సమర్పణ, ఆ తరువాత జాతీయ గీతాలాపనతో ఈ పట్టాల ప్రదానోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ప్రశ్నిస్తే ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా?

### బిఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ అనుచరుల దాడిని ఖండించిన హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్16:** ప్రశ్నిస్తే ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా? అని మాజీ మంత్రి,బిఆర్ఎస్ సీనియర్ నేత టి.హరీశ్‌రావు మండిపడ్డారు. నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోని ఆర్మూర్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జరిగిన ఘర్షణపై ట్విట్టర్ వేదికగా స్పందించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు సంబంధించిన వీడియోలను పోస్ట్ చేశారు. కళ్యాణ లక్ష్మీ పథకం కింద ఇస్తానన్న తులం బంగారం ఏమైంది అని భీంగల్ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావును ప్రశ్నిస్తే ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా? అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ అను చరులు, పోలీసుల దాడిని తీవ్రంగా ఖండించారు. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ డీజిపి,నిజామాబాద్ సీపీని డిమాండ్ చేశారు.

## సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తాం: శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్16:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన పోస్టుపై చట్టప్రకారం తాము ముందుకు వెళతామని తెలంగాణ ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఫొటోను షేర్ చేసినందుకు పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేయడంపై ఆయన స్పందించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పకుండా పాటిస్తామని మంత్రి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.

## ఎక్సైజ్‌శాఖలో 116 సూపర్ న్యూమరీ పోస్టులు భర్తీ

**హైదరాబాద్, ఏప్రిల్ 16 ,ప్రభాతవార్త :** తెలంగాణ ఎక్సైజ్‌శాఖలో ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అకాడమీలో శిక్షణ పొందుతున్న కానిస్టేబుళ్ల పోస్టులకు సంబంధించి మొత్తం 116 సూపర్ న్యూమరరీ పోస్టులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం తెలంగాణ ఎక్సైజ్ అకాడమీలో 6 నెలల శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లను ఈ పోస్టుల్లో నియమించే అవకాశం ఉంది.

# దేవాదాయ శాఖ పెండింగ్ సమస్యలపై మంత్రి కొండా సురేఖ సమీక్ష

**హైదరాబాద్,ఏప్రిల్16,ప్రభాతవార్త:** రాష్ట్ర దేవా దాయశాఖ మంత్రి కొండా సురేఖ బుధవారం సెక్రటేరియట్‌లోని తన ఛాంబర్‌లో అధికారులతో సమీక్షా మావేశం నిర్వహించారు.దేవాదాయ శాఖలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న అంశాలపై చర్చించారు. పలు కీలక అంశాలపై మంత్రి సమగ్ర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.దేవాదాయ శాఖ భూములు న్యాయ సంబంధిత వివాదాల్లో ఉన్న వాటి వివ రాలు మంత్రి అడగ్గా ఎండోమెంట్ శాఖ అధికా రులు వివరాలు అందజేశారు. కోర్టు కేసుల్లో ఉన్నవాటికి పరిష్కారం దిశగా ముందుకు వెళ్ళాలన్నారు. ఇందుకు సంబంధించిన అంశంపై ఒక దఫా మీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలోని దేవాలయాల్లోని సేవలను డిజిటలైజ్ చేసేందుకు సంబంధించిన అంశాలపై అధికారుల నుంచి మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సాంకేతికత ఉపయోగించుకోని దేవాలయాల్లో సేవలను పారదర్శకంగా ఎలా చేయాలన్న దానిపై సుదీర్ఘంగా మంత్రి అధికారులను కసరత్తు చేయాలని ఆదేశం ఇచ్చారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీ శైలజా రామ య్యార్, కమిషనర్ శ్రీధర్, అడిషనల్ కృష్ణవేణి తదితర ఉన్నాధికారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కేసులో పట్టుబడ్డ యుపి మాజీ సిఎస్ కుమారుడు

**హైదరాబాద్, ఏప్రిల్ 16 ,ప్రభాతవార్త :** హైదరాబాద్ సిటీలో మరోసారి భారీగా డ్రగ్స్ ను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు గచ్చిబౌలి పరిధిలోని శరత్ సిటీ మాల్ దగ్గర పెద్ద ఎత్తున డ్రగ్స్ ను సీజ్ చేశారు రంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీ సులు. ఈ డ్రగ్స్ దందాలో పట్టుబడ్డది ఉత్తర ప్రదేశ్ మాజీ సీఎస్ కుమారుడు అని తెలుస్తోంది. అయితే అతను డ్రగ్స్ ను ఎక్కడి నుంచి తీసుకొ చ్చాడు. ఎవరికి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడన్నదానిపై సంబంధిత అధికారుల ఆరాదీస్తున్నారు.అతను మాజీ సీఎస్ కొడుకు కావడతో పోలీసులు విచారణను గోప్యంగా జరుపుతున్నారు. ఈ విషయంపై పోలీసులు ఎలాంటి అధికారిక ప్రకటన చేయడం లేదు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.ఈ మధ్య కాలంలో హైద రాబాద్‌లో విచ్చలవిడిగా డ్రగ్స్ పట్టుబడుతు న్నాయి. తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం మోపుతున్నారు. చెక్ పోస్టులు, రాష్ట్ర సరిహద్దుల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఎక్కడిక్కడ డ్రగ్స్ సరఫరాను కట్టడి చేస్తున్నారు. అయినా ఇలా అడపాదడపా డ్రగ్స్ పట్టుబడటం కలకలం రేపుతోంది.

**నాన్ డ్యూటీ లిక్కర్ పై దృష్టి సారించండి...రంగారెడ్డి ఎక్సైజ్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ దశరథ్ ఆదేశాలు.**

హైదరాబాదులో ఎక్కడన్నా డ్యూటీ పై లిక్కర్ కనిపించిన ఎక్సైజ్ సిబ్బంది కఠినంగా వ్యవహ రించాలని ఎక్సైజ్ సిబ్బందిని రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ పి. దశరథ్ ఆదేశించారు.బుధవారం అప్కారి భవన్లో రంగారెడ్డి డివిజన్ సమీక్ష సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా రంగారెడ్డి డివిజన్‌లో నాన్ డ్యూటీ పేడు లిక్కర్ డ్రగ్స్, గంజాయి అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎక్సైజ్ సూపర్డెంట్ లకు ఆయన ఆదేశించారు.వీటికితోడు ఎప్పటికప్పుడు ఎండిపిఎల్ నాన్ డ్యూటీ పైడ్ లిక్కర్ వినియోగించేటువంటి ఫామ్ హౌస్‌లు వాటిపై ప్రత్యేక నిగా ఉంచి దాడులు నిర్వహించి అక్రమ మద్యాన్ని అరికట్టాలని ఆయన సూచించారు.నమోదు చేసినటువంటి కేసుల్లో చార్ సీటు వెంటనే వేయాలని వాహనాలను వేలం వేయాలని పట్టుకున్నటువంటి కాంట్రా బ్యాండ్ కూడా వెంటనే కాల్చివేతకు ఆదేశాలను తీసుకొని కాల్చివేయాలని ఆయన సూచిం చారు.ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్‌తో పాటు అసిస్టెంట్ కమిషనర్ ఆర్ కిషన్, శంషాబాద్, సరూర్‌నగర్, మేడ్చల్, మల్కాజిగిరి, వికారాబాద్ ఎక్సైజ్ సూపర్ డెంట్లతో పాటు ఎస్టిఎఫ్ టీములు స్టేషన్ ఎస్‌హెచ్ఓలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

**రూ. 4.50 లక్షల గంజాయి పట్టివేత..ముగ్గురిపై కేసు నమోదు.. ఇద్దరి అరెస్ట్**

ఒడిస్సా మల్కాన్ గిరి జిల్లా ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు హైదరాబాద్ కు గంజాయిని తీసుకువచ్చి అమ్మకాలు జరుగుతుండగా హైదరా బాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బి టీం చంద్రశేఖర్ గౌడ్ సిఐ బృందం పట్టుకున్నారు.నాంపల్లి ఎక్రా యుని ఆటో గ్యాస్ సమీపంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు చంద్రశేఖర్ గౌడ్ టీం దాడి చేసి ఈ గంజాయిని పట్టుకున్నారు. పట్టుకున్న గంజాయి 8.44 కేజీలుగా ఉంటుందని తెలిపారు.ఒరిస్సా నుంచి గంజాయిని తీసుకువచ్చినటువంటి రాజా సరియా, మనోజ్ కుమార్ ఒరిస్సా మల్కాన్ గిరి జిల్లాకు చెందినటువంటి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. ఈ కేసులో మరో వ్యక్తి సికింద్రా బాద్‌కు చెందినటువంటి హమీద్ పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.పట్టుకున్న 8.44 కేజీల గంజాయి విలువ రూ.4.50 లక్షలుగా ఉంటుందని తెలిపారు.

# రాజీవ్ యువ వికాసం గేమ్ ఛేంజర్

### బ్యాంకర్లతో ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్16:** రాజీవ్ యువ వికాసం పథకంతో నిరుద్యోగుల జీవితాలు మారుతాయి, వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయి రాష్ట్రంలో ఈ పథకం ఒక గేమ్ ఛేంజర్ గా మిగులుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం జ్యోతిరావు పూలే ప్రజా భవన్లో యువ వికాసం పథకం అమలుపై బ్యాంకులతో ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం ఒక సాధారణ సంక్షేమ పథకం గా చూడవద్దని బ్యాంకర్లను కోరారు. మానవీయ కోణంలో రాష్ట్ర ప్రభుత్వంలోని సీనియర్ అధికారులు సుదీర్ఘ సమావేశాలు నిర్వహించి పథకానికి రూపకల్పన చేసినట్టు వివరించారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు ఇంత పెద్ద మొత్తంలో స్వయం ఉపాధి పథకాలకు ఏనాడు ఏ ప్రభుత్వం కేటాయింపులు చేయలేదని తెలిపారు. కొలువుల కోసం కోరి కొట్లాడి తెచ్చు కున్న తెలంగాణ రాష్ట్రంలో గత 10 సంవత్స రాలపాటు నిరుద్యోగుల ఆశలు నెరవేరలేదని అన్నారు. ఓవైపు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూనే మిగిలిపోయిన నిరుద్యోగుల కోసం స్వయం ఉపాధి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. రాజీవ్ యువ వికాసం ద్వారా ఆర్థికంగా సామాజికంగా రాష్ట్రంలోని యువతకు సహాయపడేందుకు బ్యాంకర్లు తోడ్పాటును అందించాలన్నారు. రాజీవ్ వికాసం ద్వారా రాష్ట్రంలో సంపద సృష్టించబడు తుంది అన్నారు. రాష్ట్ర చీఫ్ సెక్రటరీ మొదలు కమిషనర్ల వరకు ఈ పథకం రూపకల్పన, ఎంపికైన వారికి శిక్షణ పై తీవ్ర కసరత్తు చేసినట్టు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.6,000 కోట్లు ఖర్చు పెడుతుంది బ్యాంకర్లు రూ.1,600 కోట్లు లింకేజీ ఇచ్చేందుకు ముందుకు రావాలి అన్నారు. ఈ పథకంలో బ్యాంకర్లు ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా మీకు మంచి పేరు దక్కుతుందని, యువ వికాసం పథకం కింద లబ్ధి పొందే యువకులకు వ్యాపారం చేసు కోవడం, లాభాలు సాధించడం పైన అధికారులు కనీసం మూడు రోజుల నుంచి 15 రోజుల వరకు శిక్షణ ఇస్తారని, వ్యాపారంలో ఇబ్బందులు ఏర్పడితే శిక్షణ సంస్థలు మద్దతు ఇస్తాయని బ్యాంకర్లకు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో కమర్షియల్ బ్యాంకులు మాత్రమే ఉంటాయి మరికొన్ని ప్రాంతాల్లో రూరల్ బ్యాంకులు ఉంటాయి. ఈ పథకం విజయవంతం చేసేందుకు బ్యాంకర్లు పరస్పరం సహకరించుకోవాలని సూచించారు. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో కలెక్టర్లు బ్యాంకర్లతో త్వరలో సమావేశంలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.అర్హులకు సాంక్షన్ లెటర్లు అంద జేసిన తర్వాత రాష్ట్రస్థాయిలో మరోసారి ఎస్ ఎల్‌బిసి సమావేశం నిర్వహిస్తామన్నారు. రాజీవ్ యువ వికాసంలో లబ్ధిదారులకు ప్రభుత్వ వాటా విడుదల చేయగానే, బ్యాంకర్లు లింకేజీ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని కోరారు. సమావేశం లో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, ఎస్టి సంక్షేమ శాఖ సెక్రెటరీశరత్, బీసీ సంక్షేమ శాఖ సెక్రెటరీ శ్రీధర్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, అన్ని శాఖల బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# సాగులో సాంకేతికత, రైతులకు త్వరితగతిన సేవలు

### వ్యవసాయ మంత్రి తుమ్మల



**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** వ్యవసా యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఇందుకు వివిధ సంస్థల సహకారాన్ని తీసుకోనున్నట్లు వెల్లడించారు. తద్వారా రైతులకు త్వరితగతిన సేవలు అందించే అవకాశం ఉంటుందన్నారు. హైదరాబాద్ సచివాలయంలో బుధవారం సాగులో సాంకేతికతపై జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సాంకేతికతతో పంటలలో చీడపీ డలను ముందుగానే గుర్తించి, రైతులను ముం దుగానే అప్రమత్తం చేయడం, ప్రకృతి వైపరి త్యాలు సంభవించినప్పుడు జరిగే పంటనష్టంపై త్వరితగతిన అంచనావేయవచ్చన్నారు. అంతేకాకుండా పంటల కొనుగోళ్లకు సంబంధించి ముందుగానే దిగుబడులు అంచనావేయడంతో పాటు, సాగు విస్తీర్ణాన్ని ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా సరిపోల్చడం, ఇలా ప్రతీ అంశములోను సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకొనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచిస్తోందని వివరించారు. ఆ దిశగా సాంకేతికతను జోడించి రైతులకు మేలు చేసే సాంకేతిక కంపెనీలతో తమ ప్రభుత్వం కలిసి పనిచేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ఉపగ్రహ ఛాయాచిత్రాల డాటాను వివిధ అవస రాలకు వాడుకొనే విధంగా వ్యవసాయ మరియు ఉద్యాన విశ్వవిద్యాలయాలను కూడా భాగస్వా ములను చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి హాజరైన ఇక్రిశాట్ మరియు అగ్రివాస్ కంపెనీ ప్రతినిధులు వివిధ రాష్ట్రాలలో సాంకేతికతను వినియోగించి వారు అమలు చేస్తున్న పథకాలను తెలియజేశారు. ముఖ్యంగా చీడ పీడ లను ముందే గుర్తించి తద్వారా రైతులను అప్రమత్తం చేయడం, దిగుబడుల అంచనా, సర్వేనెంబర్ వారీగా సాగైన విస్తీర్ణం, మున్నగునవి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో వ్యవ సాయ కార్యదర్శి రఘునందన్‌రావు, డైరక్టర్ గోపీ తదితరులు పాల్గొన్నారు.

## కిచ్చా సుదీప్ 'బిల్లా రంగ బాషా' షూటింగ్ షురూ

వన్ అండ్ ఓన్లీ సూపర్‌స్టార్ బాద్‌షా కిచ్చా సుదీప్ హీరోగా, విజనరీ అనుప్ భండారి దర్శకత్వం వహించిన ఈ చిత్రం, 2209 ఎడి ఫ్యూచర్‌లో సెట్ చేయబడిన ఇంతకు ముందె న్నడూ చూడని సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించనుంది.



గ్రాండ్ స్కేల్ లో బిల్లా రంగ బాషా భారతీయ సినిమా నుంచి సైన్స్ ఫిక్షన్ కథ చెప్పడంలో ఒక అడ్వంచర్ జర్నీని సూచిస్తోంది. బ్లాక్‌బస్టర్ హనుమాన్ మేకర్స్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మాణంలో అద్భుతమైన స్టార్ పవర్, టెక్నికల్ వాల్యూస్ లో ఈ సినిమా న్యూ బెంచ్ మార్క్‌ని క్రియేట్ చేయనుంది.

# దిల్ రాజు కొత్త ఎఐ స్టార్టప్



ప్రముఖ చిత్ర నిర్మాత దిల్ రాజు క్వాంటం ఎఐ గ్లోబల్‌తో చేతులు కలిపి కొత్త ఎఐ ప్రొడక్ట్ కంపెనీని ప్రారంభించారు. ఈ కంపెనీ సినిమాలు, ఎంటర్టైమెంట్ ఇండస్ట్రీ కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని ఉపయోగించి స్మార్ట్ టూల్స్ రూపొందించడంపై దృష్టి పెడుతుంది. ఎఐ ఆధారిత సాధనాలు అందించడం ద్వారా కంటెంట్ క్రియేటర్స్, స్టూడియోలు, స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లకు సహాయం చేయడం, స్క్రిప్ డెవలప్మెంట్, ప్రీ విజువలైజేష్, ఎడిటింగ్, ప్రేక్షకులతో కనెక్ట్ అయ్యే క్రియేట్ ప్రోసస్‌లో ప్రతి భాగానికి మద్దతు ఇవ్వడం దీని లక్ష్యం, ఆటోమేషన్, స్మార్ట్ ఎఐ ఉపయోగించడం ద్వారా, ఈ కొత్త వెంచర్ కథలను సృష్టించడం, ఆస్వాదించడం విప్లవాత్మక మార్పుకు నాంది కానుంది. కంపెనీ పేరు, ప్రొడక్ట్స్ లిస్టు, లాంచ్ వివరాలు మే 4, 2025న తెలియ జేస్తారు. ఈ సందర్భంగా దిల్ రాజు తన ఆలో చనలు పంచుకు న్నారు. ఇది కేవలం మెరు గైన కంటెంట్ గురించి మాత్రమే కాదు, మొత్తం ఎంటర్టైమెంట్ వరల్డ్‌కి మద్దతు ఇచ్చే బలమైన ఎఐ వ్యవస్థ నిర్మాణం గురించి. క్వాంటం ఎఐ గ్లోబల్ సాంకేతిక నైపుణ్యాలతో, సృజనాత్మకత ఎలా పనిచేస్తుందో మార్చే శక్తివంతమైన, ఫ్యూచర్‌కి రెడీగా వున్న సొల్యుషన్స్ తీసుకు రావడానికి మేము సిద్ధంగా ఉన్నా మన్నారు.

# '45' టీజర్ లాంచ్

శివరాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "45". ఈ చిత్రాన్ని సూరజ్ ప్రొడక్షన్ బ్యానర్‌పై శ్రీమతి. ఉమా రమేష్ రెడ్డి, ఎం రమేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు అర్జున్ జన్యా "45" సినిమాతో దర్శకుడిగా మారుతున్నారు. భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా తెరకెక్కిన ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియే ట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా టీజర్ లాంచ్ కార్య క్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ఎం.రమేష్ రెడ్డి మాట్లాడుతూ, మా 45 మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఈసినిమాను మేమంతా ఇష్టపడి, కష్టపడి చేశాం. మీ సపోర్ట్ మా మూవీకి కావాలి. ఇలాంటి కాన్సెప్ట్ సినిమా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఇప్పటి దాకా రాలేదని చెప్పగలను. ఇప్పుడున్న సామాజిక పరిస్థితులకు 45 లాంటి మూవీ కావాలి. సనాతన ధర్మం గురించి ఈ చిత్రంలో అంశాలుంటాయి. ప్రేక్షకులకు కావాల్సిన అన్ని ఎలిమెంట్స్‌తో 45 మూవీ ఆకట్టుకుంటుంది. ట్రైలర్ లాంచ్‌లో మా మూవీ గురించి మరింత వివరంగా మాట్లాడుతాను. అన్నారు. దర్శకుడు అర్జున్ జన్యా మాట్లాడుతూ, 45 మూవీని శివరాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టితో చేయడం సంతో షంగా ఉంది. శివరాజ్ కుమార్‌కి కథ చెప్పినప్పుడు ఈ సినిమా కు నువ్వే డైరెక్షన్ చేయి అని ఎంకరేజ్ చేశారు. ఆయన మాటతోనే ఈ సినిమాకు దర్శకత్వం చేసే కాన్ఫిడెన్స్ వచ్చింది. శివరాజ్ కుమార్ ఈ సినిమాలో ఒక కొత్త తరహా పాత్రలో కనిపి స్తారు. ఆయనకు ఆరో గ్యం బాగా లేకున్నా, ఎంతో సపోర్ట్ చేసి సినిమాలో నటిం చారు. ఉపేంద్రని ఎలాంటి పాత్రలోనైనా డైరెక్టర్స్ చూపించగలరు. ఆయన దర్శకులకే దర్శ కుడు. 45 మూవీని మూవీని ముందుగా సీజీ, డైలాగ్స్, బీజీఎంతో సహా విజువలైజ్‌చేసి, ఆ తర్వాత షూటింగ్ చేశాం. ఈ పద్ధతి వల్ల ఒక్క సీన్ కూడా వేస్టేజ్ ఉండదు, ప్రొడ్యూసర్స్‌కు బడ్జెట్ ఆదా అవు తుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా గొప్ప దర్శకులు ఉన్నారు. వారు కూడా ఇలాంటి ప్రయత్నం చేస్తారని కోరుకుంటున్నా. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో స్క్రీన్ ప్లే పరంగా కొత్తదనంతో ఉండే చిత్రమిది అన్నారు. హీరో ఉపేంద్ర మాట్లాడుతూ, 45 మూవీలో నన్ను చాలా కొత్తగా చూపించారు దర్శకుడు అర్జున్ జన్యా. ఆయన కథ చెప్పేందుకు వచ్చినప్పుడు నేను ఇంట్లో కాజువల్‌గా ఉన్నా ను. అది చూసి ఈ మూవీలో నా గెటప్ అలాగే ఉండాలని డైరెక్టర్ చెప్పారు. ఈ చిత్రంలో ఓం సినిమాకు సంబంధించిన ఓ డైలాగ్ ఉంటుంది. ఆ డైలాగ్‌ను ఎంతో క్రియేటివ్‌గా ఈ మూవీలో ఉపయోగించారు దర్శకుడు అర్జున్ జన్యా. ఆయన వందకు పైగా చిత్రాలకు సంగీతాన్ని అందించారు.



## 'అగ్రహారంలో అంబేద్కర్' ఫస్ట్ లుక్

మన రాజ్యాంగ రూపశిల్పి బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా, "అగ్రహారంలో అంబేద్కర్" సినిమా ఫస్ట్ లుక్ లాంచ్ చేశారు. తెలంగాణ అధికారపక్ష ఎమ్.ఎల్.సి అద్దంకి దయాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇప్పటికే పలు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ చలనచిత్రోత్స వాలలో పురస్కారాలు అందుకున్న ఈ చిత్రాన్ని రామోజీ లక్ష్మోజీ ఫిల్మ్స్ పతాకంపై మంథా కృష్ణచైతన్య స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. హీరో కూడా ఆయనే కావడం విశేషం. మెల్లగా మరుగున పడుతున్న అంబేద్కర్ భావజాలాన్ని విశ్వవ్యాప్తం చేయ డమే లక్ష్యంగా తెరకెక్కిన ఈ చిత్రం విడుదలకు పూర్తి సమయ సహకారాలు అందిస్తామని, "మన దేశ రాజ్యాంగ సృష్టికర్త అయిన అంబేద్కర్‌ను ప్రతిఒక్కరూ గౌర వించాలని, ప్రతి స్కూల్‌లో ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించా లని" ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ పిలుపునిచ్చారు. ఇంకా ఈ వేడుకలో ప్రముఖ దర్శకులు చంద్రమహేష్, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారా యణ, సంతోషం సురేష్, సీనియర్ హీరో రాంకి, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ చైర్మన్ హరి గోవింద ప్రసాద్, మేకర్స్ ఆఫ్ మిల్క్ షేక్స్ సి.యి.ఓ రాహుల్, రాయల్ రిడ్జ్ ప్రాపర్టీస్ సి.యి.ఓ శ్రీవికాస్, సివిల్ కోర్ట్ జడ్జి సురేష్, అంబేద్కర్ యాక్టివిస్ట్ అనిత, సినిటేరియా మీడియా వర్క్స్ అధినేత వెంకట్ బులెమాని పాల్గొని, "అగ్రహారంలో అంబేద్కర్" అసాధారణ విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ చిత్రాన్ని సినిటేరియా మీడియా వర్క్స్ ద్వారా ప్రపంచవ్యాప్తం గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నా మన్నారు.



# 'భరత్ అనే నేను' రీరిలీజ్

రాజకీయాలు ఎలా ఉండాలి? ఎలా ఉండకూడదు? అన్న సందేశాన్ని ఆవిష్కరిస్తూ, దానికి చక్కటి ఫ్యామిలీ డ్రామా, ప్రేమ, వినోదం వాటి అంశాలను మేళవించి రూపొందించిన "భరత్ అనే నేను" చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో వేరుగా చెప్పనక్కరలేదు. సూపర్ స్టార్ మహేష్ బాబు కథానాయకుడిగా తన పాత్రకు ప్రాణ ప్రతిష్ట చేయగా, అందాల భామ కైరా అద్వాణీ జోడీగా నటించింది. కొరటాల శివ దర్శకత్వంలో డీవీవీ దానయ్య నిర్మించిన ఈ చిత్రం 2018 ఏప్రిల్ 20న ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. సరిగ్గా ఏడేళ్ల కిందట ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన ఈ చిత్రం ఈ నెల 26న ప్రపంచవ్యాప్తంగా రీరిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 19న ఉదయం గం.11-11 నిమి. అడ్వాన్స్ బుకింగ్ ఓపెన్ చేస్తున్నారు. కాగా ఈ రీరిలీజ్‌లో కూడా ఈ చిత్రం అద్భుతమైన ప్రేక్షకుల, అభిమానుల ఆదరణను చూరగొంటుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ఈ చిత్రంలో ముఖ్యమంత్రి పాత్రలో మహేష్ బాబు తన నటనలోని మరో కొత్త కోణాన్ని ఆవిష్కరించారు. నేటి రాజకీయ వ్యవస్థ ఎలా ఉంటోంది, ఎలాంటి రాజకీయ నాయకుల వల్ల వ్యవస్థ ఎలాంటి పరిణామాలకు దారితీస్తోంది అన్న అంశాలను అన్ని తరగతుల ప్రేక్షకు లకు అర్థమయ్యేలా చూపించారు. సినిమా ఆద్యంతం అందులో లీనమయ్యేలా చేస్తుంది. ప్రకాష్ రాజ్, శరత్ కుమార్, దేవరాజ్ నటన అదనపు ఆకర్షణ. రవి కె. చంద్రన్ ఛాయా గ్రహణం, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అలరింప జేస్తాయి.



## మతిపోగొడుతున్న 'మేఘా ఆకాష్'



మేఘా ఆకాష్ ప్రధా నంగా తెలుగు, తమిళ చిత్రాలలో నటిస్తుంది. ఆమె 1995 అక్టోబర్ 26న చెన్నైలో జన్మించింది. తండ్రి తెలుగు, తల్లి మలయాళీ, ఇద్దరూ ప్రకట నల రంగంలో పనిచేస్తారు. మేఘా చెన్నైలోని లేడీ ఆండల్ స్కూల్, మహిళా క్రిస్టియన్ కాలేజీలో విజువల్ కమ్యూనికేషన్స్ లో బీ.ఎస్సీ పూర్తి చేసింది. మేఘా ఆకాష్ ప్రధానంగా తెలుగు, తమిళ చిత్రాల లో నటిస్తుంది. ఆమె 1995 అక్టోబర్ 26న చెన్నైలో జన్మించింది. తండ్రి తెలుగు, తల్లి మల యాళీ, ఇద్దరూ ప్రకటనల రంగంలో పనిచేస్తారు. మేఘా చెన్నైలోని లేడీ ఆండల్ స్కూల్ మరియు మహిళా క్రిస్టియన్ కాలేజీలో విజువల్ కమ్యూ నికేషన్స్‌లో బీ.ఎస్సీ పూర్తిచేసింది. మేఘా ఆకాష్ ప్రధానంగా తెలుగు, తమిళ చిత్రాలలో నటిస్తుంది. ఆమె 1995 అక్టోబర్ 26న చెన్నైలో జన్మిం చింది. తండ్రి తెలుగు, తల్లి మలయాళీ, ఇద్దరూ ప్రకటనల రంగంలో పనిచేస్తారు. మేఘా చెన్నైలోని లేడీ ఆండల్ స్కూల్ మరియు మహిళా క్రిస్టియన్ కాలేజీలో విజువల్ కమ్యూనికేషన్స్‌లో బీ.ఎస్సీ పూర్తిచేసిం ది. 2017లో నితిన్‌సరసన "లై" అనే తెలుగు చిత్రంతో సినీ రంగం లో అడుగుపెట్టింది. ఈచిత్రం విజయం సాధించకపోయినా, ఆమె నటనకు మంచిగుర్తింపులభించింది. ఎస్ఐఐఎంఎ అవార్డు ఉత్తమ తొలినటిగా నామినేషన్ అందుకుంది. 2017లో నితిన్ సరసన "లై" అనే తెలుగు చిత్రంతో సినీ రంగంలో అడుగుపెట్టింది. ఈ చిత్రం విజయం సాధించకపోయినా, ఆమె నటనకు మంచిగుర్తింపు లభించింది. ఎస్ఐఐఎంఎ అవార్డు ఉత్తమ తొలి నటిగా నామినేషన్ అందుకుంది. ఆ తర్వాత "ఛల్ మోహన్ రంగ" (2018), "రాజ రాజ చోర" (2021), "డియర్ మేఘా" (2021)వంటి తెలుగుచిత్రాలతో పాటు తమిళంలో "పెట్టా" (2019), "ఎన్నై నోక్కి పాయుమ్ తోట" (2019), హిందీలో "సాటిలైట్ శంకర్" (2019) చిత్రాలలో నటించింది. ఆ తర్వాత "ఛల్ మోహన్ రంగ" (2018), "రాజ రాజ చోర" (2021), "డియర్‌మేఘా" (2021) వంటి తెలుగు చిత్రాలతో పాటు తమిళంలో "పెట్టా" (2019), "ఎన్నై నోక్కి పాయుమ్ తోట" (2019), హిందీలో "సాటిలైట్ శంకర్" (2019) చిత్రా లలో నటిం చింది.



మాళవిక మోహన్ నయా లుక్

# 'మధురం' ట్రైలర్ విడుదల

యంగ్ హీరో ఉదయ్ రాజ్, వైష్ణవి సింగ్ జంటగా శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్ పతాకంపై టాలెంటెడ్ డైరెక్టర్ రాజేష్ చికిలే దర్శకత్వంలో అభిరుచి గల నిర్మాత యం.బంగార్రాజు నిర్మించిన చిత్రం మధురం. ఎ మెమొరబుల్ లవ్ అనేది ట్యాగ్ లైన్. టీనేజ్ లవ్ స్టోరీగా తెరకెక్కిన ఈ చిత్రం.. ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను సక్సెస్ ఫుల్ మాస్ డైరెక్టర్ వీవీ వినాయక్ విడుదల చేశారు. అనంతరం డైరెక్టర్ వీవీ వినాయక్ మాట్లాడుతూ, ట్రైలర్ చాలా ప్లెజెంట్‌గా ఉంది. మంచి ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో బంగార్రాజు ఈ చిత్రాన్ని రూపొందించారు.ఈ మధు రం చిత్రం మధురమైన విజయం సాధించి హీరోగా ఉదయ్ రాజ్‌కి, దర్శకుడిగా రాజేష్‌కి, మంచి భవిష్యత్తు రావాలని కోరుకుంటూ టీమ్ అందరికీ ఆల్ ద బెస్ట్ అని చెప్పారు. ఈ సందర్భంగా అంగరంగ వైభవం గా ప్రిరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, రఘు కుంచె, దర్శకులు విజయ్ కుమార్ కొండా ముఖ్య అతిథులుగా హాజర య్యారు. సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ మధురం ట్రైలర్ చాలా బాగుంది. టీనేజ్ లవ్ స్టోరీ చూడగానే నా ఫ్లాష్బ్యాక్ గుర్తొ చ్చింది. 2008లో నేను ఫస్ట్ డైరెక్షన్ చేసిన సినిమా అందమైన మనసులో. అది పదమూడేళ్ల అమ్మాయి లవ్ స్టోరీ. ఆటైమ్‌లో సినిమా చూసినవాళ్లంతా పదేళ్ల తర్వాత రావా ల్సిన సినిమా అన్నారు. అలాంటి కాన్సెప్ట్‌తోనే ఇప్పుడు ఈ సినిమా రావడం ఆనందంగా ఉంది. ఇలాంటి ప్రయోగాత్మక ప్రేమకథలు రూపొందించడం కత్తిమీద సాములాంటిది. కానీ ట్రైలర్ చూశాక ఎమోషన్ బాగా వర్కవుట్ అయ్యిందని అనిపించింది. ఈ సినిమా పెద్ద సక్సెస్ అవుతుందని నమ్ముతున్నా. ఇలాంటి చిత్రాలను ఎంకరేజ్ చేస్తే బంగార్రాజు లాంటి కొత్త ప్రొడ్యూసర్స్ ఇండస్ట్రీకి వస్తారు. టీమ్ అందరికీ గుడ్ లక్ అని అన్నారు. రఘుకుంచె మాట్లాడుతూ, ఈ చిత్రంలోని పాటలన్నీ మధురాతి మధురంగా ఉన్నాయి. ట్రైలర్ కూడా చాలా బాగుంది. 90స్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన చిత్రాలన్నీ పెద్ద హిట్ అయ్యాయి. ఈ సినిమా కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నా. ప్రతి ఒక్కరి జీవితంలో ఫస్ట్ లవ్ స్టోరీకి ఒక ప్రత్యేకత ఉంటుంది. అలాంటి కంటెంట్ తో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఉదయ్ రాజ్ హీరోగా మరిన్ని పెద్ద సినిమాలు చేయాలి. తనతోపాటు టీమ్ అందరికీ మంచి బ్రేక్ రావాలని కోరుకుంటున్నా అని అన్నారు. దర్శకులు విజయ్ కుమార్ కొండా మాట్లాడుతూ, ఈ టైటిల్ ఎంత మధురంగా ఉందో సినిమా కూడా అంతే మధురంగా ఉంటుంది. తొంభైల కాలంలోని స్వచ్ఛమైన ప్రేమను ఇందులో చూపిస్తున్నారు. ప్రేక్షకులకు చక్కని అనుభూతిని కలిగిస్తుంది. పాటలన్నీ చాలా వినసొంపుగా ఉన్నాయి. హీరో హీరోయిన్స్ బాగా పెర్ఫార్మ్ చేశారు. టీమ్ అందరికీ ఈ చిత్రం మధురమైన హిట్ ఇవ్వాలని కోరుకుంటున్నా అని అన్నారు. హీరో ఉదయ్ రాజ్ మాట్లాడుతూ మా ట్రైలర్ రిలీజ్ చేసిన వినాయక్‌కి ధన్యవాదా లు. ఆయన సపోర్ట్ మర్చిపోలేనిది. ఇక ఈ సినిమా పూర్తి చేయడానికి బంగార్రాజు చాలా సపోర్ట్ చేశారు. బడ్జెట్ విషయంలో కాంప్రమైజ్ కాకుండా మంచి అవుట్‌పుట్ రావాలనుకున్నారు. డైరెక్టర్ రాజేష్ వెరీ హార్డ్ వర్కర్. నైంటీస్ కథ కావడంతో చాలా కేర్ తీసుకుని రూపొందించారు. మ్యూజిక్ డైరెక్టర్ వెంకీ వీణ అద్భుతమైన సంగీతం అందించారు. డీవోపీ మనోహర్ గారు చక్కని విజువల్స్ ఇచ్చారు. ఈ చిత్రం ఆడియెన్స్ అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది"అని చెప్పారు. దర్శకుడు రాజేష్ చికిలే మాట్లాడుతూ, ఈ కథను ఎంత బాగా రాసుకున్నానో.. అంతే చక్కని టీమ్ కుదిరింది. హీరో ఉదయ్, హీరోయిన్ వైష్ణవి చాలా బాగా నటించారు. కెమెరామేన్ మనోహర్ మంచి విజువల్స్ అందించారు. వెంకీ వీణ సంగీతం అందర్నీ అలరిస్తుంది. ప్రొడ్యూసర్ బంగార్రాజు చేసిన సపోర్ట్‌తో బెస్ట్ అవుట్‌పుట్ వచ్చింది.



# 'డిఫరెంట్' ట్రైలర్ లాంచ్

వండర్ బ్రదర్స్ ఇంటర్నేషనల్ ఫిలిమ్స్ ప్రవేట్ లిమిటెడ్ బ్యానర్ లో జి. ఎన్.నాష్, అజీజ చీమరువ, ప్రట్టీ జో, సన, రోబర్ట్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం డిఫరెంట్ ఎస్.ఎస్.వి.డి శంకరరావు నిర్మాతగా డ్రాగన్ (ఉదయ భాస్కర్) దర్శకత్వంలో లియోన్ ఆర్ భాస్కర్ కెమెరామెన్‌గా చేస్తున్నా ఈ సినిమాకు నిహాల్ సంగీతం అందించారు. అందరూ మంచి టెక్నీషియన్స్ వర్క్ చేసిన బెస్ట్ ఫిలిం ఇది. ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్ చాలా బాగుంది, ఒక సస్పెన్స్ థ్రిల్లర్ జోనల్ లో ఈ సినిమా ఏప్రిల్ 18న థియేటర్స్ లో విడుదల కాబోతోంది. ఇంటర్నేషనల్ స్టాండెడ్స్‌తో, సూపర్బ్ విజువల్స్ ఈ మూవీ ఉంటుందని ట్రైలర్ చేస్తుంటే తెలుస్తోంది. తెలుగు నిర్మాత ఎస్.ఎస్.వి.డి శంకర్రావు చేసిన ఈ హాలీవుడ్ చిత్రం డిఫరెంట్. మంచి సినిమాలు చెయ్యాలనే ఆలోచనతో ఈ ప్రాజెక్ట్ స్టార్ట్ చెయ్యడం జరిగింది. కథ, కంటెంట్ బాగుంటే ఏ సినిమా అయినా సరే ప్రేక్షకులు ఆధరిస్తారు, అదే తరహాలో ఈ డిఫరెంట్ సినిమా రాబోతోంది. ఏప్రిల్ 18న విడుదల కాబోతున్న ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే విధంగా ఉంటుందని చిత్ర యూనిట్ నమ్మకంగా ఉంది. ఎస్ కే ఎమ్ ఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా ఏప్రిల్ 18వ తారీఖున ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతుంది.



# ఫలితాల సాధనకు లక్ష్యాలు

మనం రోజు వారీ చేసే పనుల్లో 40 నుంచి 50 శాతం పనులు ఒక అలవాటుగానే చేస్తామని పరిశోధనలు చెబుతున్నాయి. అంటే ఒక విషయాన్ని అలవాటుగా మార్చుకోవడం ద్వారా ప్రత్యేక శ్రద్ధ పెట్టకుండానే సులభంగా దాన్ని పూర్తి చేస్తామన్నమాట! అందుకే జీవితంలో అలవాటుకు అంత ప్రాధాన్యం ఉంటుంది. మన అలవాట్లు వ్యక్తిగత అభివృద్ధికి చక్రవడ్డీ లాంటివంటారు. విజయం రోజువారీ అలవాట్ల ఫలితమే తప్ప ఒక్క రోజులో అందుకునేది కాదు. రోజువారీ మన అలవాట్లలో ఒక శాతం మార్పు సాధించగలిగితే చాలు ఏడాదిలో మనం ఆశించినదానికన్నా ఎన్నో రెట్లు మెరుగవుతాం. వినేప్పుడు ఇది వింతగానే అనిపిస్తుంది. కానీ ఆ ఒక్కశాతం మార్పుతో విజయం ఎలా సాధ్యమవుతుందన్న విషయం కాస్త ఆలోచిస్తే ఇట్టే అర్థమవుతుంది. వరుసగా మూడు రోజులు జిమ్ చేసినా శరీరాకృతిలో ఏం మార్పు గమనించలేం. పది రోజులపాటు రోజూ అరగంట ఇంగ్లీష్ సాధన



చేసినా అంత పెద్ద ప్రభావం ఏం ఉన్నట్లు కనిపించదు. కానీ ఇవే పనులు నిత్యం చేస్తూ ఉంటే అలాగే, ఒకరోజు మసాలాలు అధికంగా ఉండే ఆహారం తిన్నా సమస్యగా అనిపించదు. ఒకసారి ప్రాజెక్టును చివరి రోజు వరకు ఇవ్వలేకపోయినా తీవ్రమైన ప్రభావం ఏం ఉండదు. కానీ ఇవే అలవాటుగా మళ్లీ మళ్లీ చేస్తే తప్పకుండా మన జీవితం మీద వాటి ప్రభావం ఉంటుంది. మంచి అలవాటుకు మంచి ప్రభావం, చెడు అలవాటుకు దానికి తగ్గ ప్రభావం. ఒక్కశాతం మార్పులో వచ్చే తేడా మనకు నిజంగానే వెనువెంటనే కనిపించదు. అది మన మీద ప్రభావం చూపించడంలేదని నిరాశకు గురవుతాం. కానీ ఆ మార్పు కనిపించడానికి ఒక బ్రేక్ ఈవెన్ పాయింట్ కావాలి. అందరికీ కొన్ని లక్ష్యాలుంటాయి. వాటిని అందుకునే దిశగా ప్రయాణించాలనన ఆశా ఉంటుంది. దీనికి ఒక మంచి వ్యవస్థ అవసరం ఉంటుంది. లక్ష్యాలు అన్నవి సాధించాలకున్న ఫలితాలు. వ్యవస్థ అన్నది ఫలితాలను సాధించే ప్రక్రియ. అయితే కేవలం లక్ష్యాల దృష్టిలోనే ప్రక్రియ సాగితే వ్యక్తిత్వ వికాసం అన్నది కొరవడుతుంది. లక్ష్యాన్ని చేరాక ఒకరకమైన స్తబ్ధత ఆవరిస్తుంది. అందుకోలేకపోతే నిస్తేజమూ వస్తుంది. కానీ లక్ష్యాన్ని చేరే ప్రక్రియను ఆస్వాదించగలిగితే వాటిని అందుకోగలడంతో పాటు మనల్ని మనం తీర్చిదిద్దుకోవచ్చు. అలవాట్లు అనేవి ఫలితాలు కాదు, ప్రారంభాలు అంటూ చెబుతారు. పనిని అలవాటుగా మార్చుకోవాలనుకుంటే ముందు దాన్ని అత్యావశ్యకం చేయాలి. అంటే లేచి పక్క సర్దగానే నోట్సును దిండు మీద పెట్టాలి. ఇక పక్క దగ్గరికి రాగానే అది తప్పకుండా కనిపిస్తుంది. నచ్చినది రాసే ప్రయత్నం చేస్తే రాయాలన్న ఆసక్తి పెరుగుతుంది. రోజువారీ చేసే మంచి పనులు, సరైన అలవాట్లు మార్పుకు కారణం అవుతాయి. ఆ అనుభూతి చెందాలనుకుంటే అణువంత మారడం ప్రారంభించడి మరి!

## చెలి చిట్కా

★ కర్పూరం దగ్గుకు, కలరాకు బాగా పనిచేస్తుంది.

★ గాట్లు, దెబ్బలు, కోతలకు తేనె పూస్తే త్వరగా గాయాలు నయమవుతాయి.

# భక్త విజయం

భక్త విజయం భగవంతునికి భక్తునికి మధ్య మధ్యవర్తులుండరు. భగవంతునికి భక్తునికి మధ్య అడ్డంకులు ఉండవు. హేమాడ్‌పంత్ రచించిన శ్రీ సాయి సచ్చరితలో మద్రాసు రాష్ట్రం నుండి ఒక కుటుంబం వచ్చి సాయిని దర్శించినట్టుంది. ఆ కుటుంబంలోని భార్య పేరు ఆదిలక్ష్మీ అమ్మాళ్, భర్త పేరు గోవింద స్వామి.



ఆదిలక్ష్మీ అమ్మాళ్, తన భర్త, ఇద్దరు పిల్లలతో తీర్థయాత్రలకు బయలుదేరారు. నాసిక్ చేరారు. అక్కడ నర్సింగ్ మహారాజ్ ఆ కుటుంబాన్ని సాయి దర్శనం గావించుకొనుమని ఆదేశించాడు. వారు సాయి సన్నిధిలో నెలన్నర పైగా ఉన్నారు. సాయిబాబా ప్రతి దినం మిఠాయి, రెండు రూపాయలు ఇచ్చేవాడు. ఆదిలక్ష్మీ అమ్మాళ్ రామ భక్తురాలు. అప్పుడప్పుడు ఆమెకు రామ దర్శనం కూడా అయ్యేది. కాని ప్రాపంచిక వ్యామోహం భక్తి స్థానాన్ని ఆక్రమించటం వలన ఆమెకు తరచు రామ దర్శనం కలిగెడిది కాదు. ఆమె షిరిడీకి చేరి, సాయిని సందర్శించిన అనంతరం ఆమె భక్తి మరల పూర్వ స్థాయికి చేరింది. ఆగస్టు 30, 1915న ఆమె స్వయంగా సాయిబాబాకు బజ్జీలు, పాయసం తయారు చేసింది. ఆ నైవేద్యమును అత్యంత భక్తితో ద్వారకామాయిలో కొలువైన సాయి సన్నిధి చెంత నుంచినది. అంతకంటె ఎవరు ఏమి చేయగలరు. ఆమె సాయి ముందు ఉంచిన నైవేద్యపు పళ్లెమును దుర్గాబాయి అనే మరో భక్తురాలు సాయికి దూరంగా జరిపింది. అయితే సాయిబాబా కొంచెం కొంచెం కదులుతూ ఆదిలక్ష్మీ నైవేద్యం పళ్లెం వద్దకు వచ్చి, దానినే స్వీకరించారు. ఆ నైవేద్యాన్ని అక్కడున్న శ్యామా మొదలైన భక్తులకు పంచిపెట్టి పళ్లాన్ని ఖాళీ చేశారు. సాయి అలా చేయటం ఆదిలక్ష్మీకి ఎంతో సంతసమును కలిగించింది. 'సాయికి మా హృదయాలు తెలుసు, మా ప్రేమకు స్పందించారు' అన్నది ఆదిలక్ష్మీ. భగవంతునికి భక్తునికి మధ్య ఉండవలసినది భక్తి మాత్రమే గాని వేరేది కాదు. భగవంతునకు భక్తితో అర్పించిన దానియందే ప్రీతి. భగవంతునికి ఆడంబరాలతో పనిలేదు. పంచభక్ష్య పరమాన్నాలు అసలే అవసరం లేదు. భక్తితో సమర్పించినది పట్టెడైనను చాలు. మనం భగవంతునికి ఏమి సమర్పించినను అది భక్తి, శ్రద్ధలతో కూడినదై ఉండాలి. అప్పుడే భగవంతుడు దానిని స్వీకరిస్తాడని మనం గ్రహించాలి.

- ఎం.పి.సాయినాథ్

# మందు కాదు, మోహామే కారణం



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న :** మా సమస్య ఎవరికైనా చెప్పాలన్నా సిగ్గుగా ఉంది. ఎంబిఎ చదివే మా అబ్బాయి వరుసకు అక్క అయిన ఆమెను పెళ్లి చేసుకోవడానికి సిద్ధం అయ్యాడు. మా అబ్బాయికి 22 ఏళ్లు. ఆమెకు 34 సంవత్సరాలు. ఏడాది క్రితం ఆమె భర్త ఒక ప్రమాదంలో చనిపోయారు. వారికి అయిదేళ్ల కూతురు కూడా ఉంది. ఆమె మాకు దగ్గరి బంధువు. ఆమె కూడా బిటెక్ చదివింది. ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. చదువు, ఉద్యోగం, ఒక కూతురు ఉన్న ఆమె మా అబ్బాయిని వలలో వేసుకున్నది. నెల క్రితం ఇద్దరు కలసి హైదరాబాద్ వెళ్లి పోయారు. అక్కడ ఒక గుడిలో పెళ్లి చేసుకోవాలని ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే అతని ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా పోలీసుల సాయంతో పట్టుకున్నాము. అందరూ కలసి ఇద్దరిని మందలించి హితవు చెప్పి విడదీశాము. ఆమెను తన పుట్టింటి వారు తీసుకుని వెళ్లారు. మేము మా అబ్బాయిని మా ఇంటికి తీసుకుని వచ్చాము. అయితే మా వాడు ఎవరితోనూ కలవకుండా, మాట్లాడకుండా మౌనంగా ఉంటున్నాడు. తన గదిలో కూర్చుని స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్‌తో కాలక్షేపం చేస్తున్నాడు. కాలేజికి పంపడానికి భయపడి ఇంటిలోనే ఉంచుకున్నాము. ఈ నెల రోజుల్లో దాదాపు అయిదు కిలోల బరువు తగ్గాడు. అన్నం తినడం తగ్గించేశాడు. ఎప్పుడూ ఏదో పోగొట్టుకున్న వాడిలా దిగులుగా ఉంటున్నాడు. మా వాడిని ఆమె వలలో వేసుకున్నదని తెలిసింది. ఆమె భర్త వ్యసనపరుడు కావడంతో తరచు గొడవపడేవారు. వారిద్దరి మధ్య సఖ్యత కూడా చెడింది. దీనితో ఆమె మావాడిపై కన్నేసింది. ఏదో మందువేసి మచ్చిక చేసుకుని ఉంటుందని మా బంధువులు అంటున్నారు. కాబట్టే మా వాడు పిచ్చివాడిలా ఆమె వశం అయ్యాడని అంటున్నారు. కాబట్టి అతనికి ఆమె పెట్టిన మందు తీయించమని సలహా ఇస్తున్నారు. మందు ప్రభావం వల్లేనే బక్కచిక్కిపోతున్నాడని అనుభవజ్ఞులు చెపుతున్నారు. ఈ దశలో మా అబ్బాయిని మామూలు మనిషిగా మార్చడానికి తగిన సలహా ఇవ్వండి.

ఒక సోదరి, అనంతపురం

- ఒక సోదరి ,విశాఖపట్నం.

**జవాబు :** అమ్మా! మీ సమస్య అర్థం అయింది. మీ వాడు తనకంటే 12 ఏళ్ల పెద్దది పైగా భర్త చనిపోయిన మహిళను పెళ్లి చేసుకోవాలని భావించడం విడ్డూరంగా కనిపిస్తుంది. ఇలాంటి వివాహేతర లేదా ఇతర శారీరక సంబంధాలు ఏర్పడినపుడు ఆడవారిని అనుమానించడం జరుగుతుంటుంది. పైగా వారు మందు పెట్టారని భావించి నాటు వైద్యుల ద్వారా తీయించడం (కక్కించడం) జరిగేది. ఇప్పటికీ కొందరు మందుపెట్టారని నమ్మి, తీయించే ప్రయత్నం చేస్తుంటారు. నిజానికి అలాంటి మందు ఎక్కడా లేదు. అయితే నాటు వైద్యులు ఎప్పుడో, ఏదో ఆహారపదార్థంలో మందు కలిపి పెట్టారని చెపుతుంటారు. కషాయం లాంటి ఒక ద్రవాన్ని తాగించి, వాంతులు, విరేచనాలు చేయించి, అందులో మందు బయటపడినట్లు భ్రమ కల్పిస్తారు. అయితే దీనివల్ల వ్యక్తిలో మార్పు కనిపించడంలో నిజమని నమ్ముతాము. నిజానికి ఏ పదార్థం రోజుల తరబడి కడుపులో ఉండదు. అయితే ఈ అన్ని ప్రక్రియలు పరోక్షంగా వ్యక్తి మనసుపై ప్రభావం చూపి మార్పుకు దోహదం చేస్తాయి. కాగా నాటువైద్యులు ఇచ్చే కషాయంలో హార్మోన్ల ప్రభావాన్ని తగ్గించే గుణం కూడా ఉంది. అయితే ఈ ప్రక్రియ అశాస్త్రీయం. మీ అబ్బాయికి ఆమె మందు పెట్టింది అన్నది అవాస్తవం. అయితే ఆమెలో ఉన్న మోహం మీ అబ్బాయిని ఆకర్షించేలా చేసింది. మీ అబ్బాయి కూడా మోహానికి గురయ్యాడు. తీవ్రమైన వ్యామోహం వల్ల వివేకం కోల్పోయి ప్రవర్తించారు. ప్రస్తుతం మీ అబ్బాయి డిప్రెషన్‌లో ఉన్నట్లు భావించక తప్పదు. సైకాలజిస్టు ద్వారా కౌన్సిలింగ్ చేయిస్తే మార్పు వస్తుంది.



వ్యథ

- ఎన్.బి.సుధాకర్‌రెడ్డి

# బి12 విటమిన్‌కు ఆహారం

శాఖాహారులు ఎదుర్కొనే ప్రధాన సమస్య బి12 లోపం. కొన్ని స్పష్టమైన లక్షణాల రూపంలో ఈ లోపం బయట పడుతూ ఉంటుంది. వాటిని గమనిస్తూ వైద్యుల సూచన మేరకు బి12ను భర్తీ చేస్తూ ఉండాలి. నాడుల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. భిన్నమైన లక్షణాలు, మూలకారణాన్ని కచ్చితంగా కనిపెట్టే వీలు లేకుండా, అయోమయానికి గురి చేస్తాయి. కాబట్టి బి12 లోపంతో తలెత్తే లక్షణాల మీద అవగాహన ఏర్పరుచుకోవడం అవసరం. చేతుల్లో, పాదాల్లో సూదులతో పొడుస్తున్నట్లు అనిపిస్తుంది. ఈ చిత్రమైన లక్షణానికి మూలకారణం బి12 లోపం మూలంగా నాడీ కణాలు సమర్థంగా పని చేయకపోవడమే ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే, నాడులకు మరింత నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది. కాబట్టి చేతుల్లో, పాదాల్లో సూదులతో గుచ్చుతున్నట్లు అనిపిస్తే, వెంటనే వైద్యుల దృష్టికి తీసుకు వెళ్లాలి.

గుండె దడ దడ: విటమిన్ బి12 తగ్గితే, రక్తంలో ఆక్సిజన్ మోతాదు కూడా తగ్గుతుంది. దాంతో రక్తాన్ని సరఫరా చేయడం కోసం గుండె అవసరానికి మించి కష్టపడవలసి వస్తుంది. దాంతో గుండె దడ పెరుగుతుంది. అకస్మాత్తుగా గుండె వేగంగా కొట్టుకోవడం మొదలు పెట్టినా గుండె వేగంలో హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నా బి12 లోపంగా భావించాలి.



పాలిపోయిన చర్మం నవనవలాడే చర్మం ఆరోగ్య లక్షణం. కానీ బి12లోపంతో బాధపడే వ్యక్తుల చర్మం పాలిపోయి, జీవం కోల్పోతుంది. ఇందుకు కారణం ఎర్ర రక్తకణాల ఉత్పత్తి తగ్గడమే రక్తకణాల ఉత్పత్తికి బి12 దోహదపడుతుంది. ఈ విటమిన్‌లోపిస్తే రక్తలేమి తలెత్తి, చర్మం పాలిపోతుంది. ఈ విటమిన్ లోపంతో ఎర్రరక్త కణాలు చిద్రమైపోతూ ఉంటాయి. దాంతో చర్మం లేదా పసుపు రంగులోకి మారుతుంది. ఇలా చర్మం అకారణంగా రంగుమారితే, విటమిన్ బి12 లోపంగా గ్రహించాలి. నోట్లో పుండ్లు విటమిన్ బి12 ఆరోగ్యకరమైన కణ నిర్మాణానికి సహాయపడుతుంది. ఈ విటమిన్ లోపం నోట్లో తరచూ పుండ్లు ఏర్పడుతూ, తగ్గడానికి ఎక్కువ తరచు తిరగబెడుతూ ఉంటాయి.

ఇలా పెడి ఆ పెదవులు, బుగ్గల లోపల పుండ్లు తలెత్తుతూ ఉంటే, విటమిన్ బి12 లోపంగా పరిగణించాలి. రక్తంలో ఆక్సిజన్ మోతాదు తగ్గడం వల్ల చర్మంలోని రక్తనాళాలకు సరిపడా ఆక్సిజన్ అందక చలి పెరుగుతుంది. ఇతరులకు సౌకర్యంగా ఉన్న తాపమానం మనల్ని అసౌకర్యానికి గురి చేస్తోందంటే విటమిన్ బి12లోపంగా భావించాలి. చల్లదనాన్ని తట్టుకోలేకపోవడం, తక్కువ తాపమానాలను ఏమాత్రం తట్టుకోలేకపోవడం బి12 లోపంతో కనిపించే ప్రధాన లక్షణం.

# పాలనపై అధికారులు 'పట్టు' తప్పుతున్నారా?

- టిటిడిలో కీలక పోస్టుల్లో పాతవారే కొనసాగింపు
- అంతర్గత సమాచారం బయటకు చేరుతున్నా మౌనమే!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలనలో ఉన్నతాధికారులు పదినెలలు పదవీకాలం పూర్తిచేసుకున్నా పాలనపై "పట్టు" కలిగించుకోలేకపోతున్నారనే విమర్శలు ఉద్యోగుల్లో గుప్పుమంటోంది. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో టిటిడిలో తిరుమల, తిరుపతిలో వివిధ హోదాల్లో, పలు విభాగాల్లో కీలక స్థానాల్లో కొనసాగుతున్న అధికారులు, ఉద్యోగులు నేటికీ తిష్టవేసుకుని ఉండటమే ఇటీవల పుణ్యక్షేత్రం తిరుమలలో వరుస వివాదాలకు కారణమని ఉద్యోగసంఘాల నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. ఇందుకు నిదర్శనంగా తిరుపతిలోని ఎస్వీగోశాలలో వంద గోవులు మృతి చెందాయని వైసిపినేత, ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలు వాస్తవమేనని, తనవద్ద ఆధారాలు కూడా ఉన్నాయని సవాల్ విసరడం విస్తుబోయే పరిస్థితి. అంతేగాక తనకు టిటిడిలో ఉన్న చాలామంది ఉద్యోగులు అక్రమాలపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నారనే వ్యాఖ్యలు ఇప్పుడు టిటిడి పాలకమండలి పెద్దలను, టిటిడి ఉన్నతాధికారులను ఆలోచన చేసే దిశగా తీసుకొచ్చింది. గత మూడునెలల కాలంలో ఎస్వీగోశాలలో 43 గోవులు వయోభారం, అనారోగ్యం కారణంగా సహజమరణం చెందినా టిటిడి అధికారులు ఎందుకు బహిరంగ పరచలేదనేది అటు ఇప్పుడు శ్రీవారి భక్తుల్లో, ఇటు దాతల్లోనూ వ్యక్తమవుతున్న అనుమానాలు. టిటిడిలో తప్పిదాలపై వైసిపి నేతలు బహిరంగంగా వెల్లడించేవరకు అధికారులకు కనీస సమాచారం కూడా లేదా?అనేది ఇప్పుడు పెద్దదుమారం రేపుతోంది. ఎంతో పవిత్రమైన ఎస్వీ గోశాలలో గత రెండేళ్ళ క్రిందట స్వదేశీ గోవులను కూడా విరాళంగా అందజేశారు. వీటినుండి సేకరించే పాలను ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి నైవేద్యంగా, నవనీతసేవకు, నెయ్యి వినియోగిస్తున్నారు. అంతటి అవసరాలున్న గోవులను ప్రత్యేక శ్రద్ధతోనే గోశాల సిబ్బంది కూడా సంరక్షణ భాధ్యత తీసుకున్నారు. అయినా మూడునెలల్లో 43గోవులు మృత్యువాతపడినా గోప్యంగా వుంచడం వెనుక ఆంతర్యం మాత్రం వైసిపిని, ప్రజాసంఘాలు విమర్శలకు అవ కాశంగా మారింది. మరీ గత ఏడాది 2024 లో 179 గోవులు మరణించినా అప్పటి ట్రస్ట్ బోర్డు పెద్దలు గానీ, అధికారులుగానీ సమా చారం బయటకు పొక్కనీయలేదు. ఉన్నఫళంగా గోశాలపై వైసిపి ఫోకస్‌చేసే వరకు ట్రస్టుబోర్డు గానీ, అధికారులుగానీ చర్యలకు ఉపక్రమించ లేదు. రాష్ట్రప్రభుత్వం పాలనవిభాగంలో కీలక మైన అనేక విభాగాలు, వేలసంఖ్యలో ఉన్న తాధికారులు, కీలక ఉద్యోగులు ఉండే సచివా లయం తరహాలో ప్రసిద్ధ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలనలోనూ 7వేలమంది వరకు శాశ్వత ఉద్యోగులు, 12వేలమందిపైగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో మినీసచివాలయంగా పరిపాలన భవనం ఖ్యాతిచెందింది. అంతటి ప్రాధాన్యత ఉన్న, భక్తులు మొక్కుబడులుగా హుండీకి సమర్పించే కానుకల ద్వారానే అధికారులు, ఉద్యోగుల జీతాలు అందుకుంటున్నారు. తిరుమల, తిరుపతిలో సేవాభావంతో ఉద్యోగులు సేవలం దిస్తున్నారు. అయితే గత ఐదేళ్ళ వైసిపి ట్రస్ట్ బోర్డుల హయాంలో కొన్ని విభాగాల్లో సూపరింటెండెంట్‌లు, సీనియర్ అసిస్టెంట్‌లు, జూనియర్ అసిస్టెంట్‌లు, చివరకు క్రిందిస్థాయి ఆఫీస్‌సబార్డినేట్‌లు కూడా ఆయా విభాగాల్లో ఏళ్ళతరబడి తిష్టవేసి పాతవారే కొనసాగుతుండటం విశేషం. వీరిలో చాలావరకు ఉద్యోగులు వైసిపికి అనుకూలురుగానే వ్యవహరిస్తున్నారనేది ఉద్యోగవర్గాల్లోనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ విషయంగా కొందరు ఉద్యోగ సంఘాల నేతలు కూడా ఉన్నతాధికారులను కలసి విన్నవించినా స్పందించకపోవడం విశేషం. అంతేగాక పాలనపై పట్టుకలిగిఉండాలంటే ఖచ్చితంగా ఉన్నతాధికారులు బాధ్యతలు చేపట్టిన తరువాత ఉద్యోగుల స్థానచలనం జరగాలి. కానీ గత పదినెలలుగా టిటిడిలో తిరుమల, తిరుపతిలో పాతవారే కీలక విభాగాల్లో కొనసాగుతున్నారనేది ప్రధాన ఆరోపణ. ఏకంగా గత వైసిపి పాలనలో జెఇఒగా వచ్చిన అధికారి ఇప్పటికీ కొనసాగుతున్నారనేది ఉద్యోగుల్లో బహిరంగ చర్చ. ఆయన గత వైసిపి ట్రస్ట్‌బోర్డు పెద్దల అడుగులకు మడుగులు వత్తారనే ఆరోపణలు, భారీగా నిధులకు ఆయన సహకరించారని విమర్శిస్తున్నారు.

# సీమలో రైలు మార్గం పనులు

## - తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్లు దారిమళ్లింపు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 16,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుంతకల్లు/గుత్తి-ధర్మవరం సెక్షన్‌లో జరుగుతున్న రెండో దశ భద్రత, సాంకేతిక పనుల కారణంగా రాయలసీమ మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే అనేక రైలు సర్వీసులను దారిమళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ముంబై నుంచి తిరువనంతపురంకు మే 4,11న బయలుదేరే నెంబర్ 16331త్రివేంద్రం ఎక్స్‌ప్రెస్‌ను తిరువనంతపురం నుంచి ముంబైకు మే 10న బయలుదేరే నెంబర్ 16332ముంబై ఎక్స్‌ప్రెస్‌లను గుత్తి, రేణిగుంటల మీదుగా మళ్లించారు. మే 9,16తేదీల్లో తిరుపతి నుంచి అకోల, మే 4,11తేదీల్లో అకోల నుంచి తిరుపతిలకు బయలుదేరే నెంబర్ 07605/06ఎక్స్‌ప్రెస్‌లను రేణిగుంట, గుత్తి మీదుగా, మే 6,9,13,16తేదీల్లో సికింద్రాబాద్ నుంచి తిరుపతికి బయలుదేరే, మే 5,9,12,16తేదీల్లో తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు బయలుదేరే నెంబర్ 12770/69సెవెన్ హిల్స్ ఎక్స్‌ప్రెస్‌లను, మే 8,11,15తేదీల్లో తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు, మే 7,10,14తేదీల్లో బయలుదేరే నెంబర్ 12731/32 పద్మావతి ఎక్స్‌ప్రెస్‌లను గుత్తి, రేణిగుంటల మీదుగా మళ్లించారు. మే 5,12తేదీల్లో కాచిగూడ నుంచి మధురైకు బయలుదేరే, మే 7,14 తేదీల్లో మధురై నుంచి కాచిగూడకు బయలుదేరే నెంబర్ 07191/92ఎక్స్‌ప్రెస్‌లను గుత్తి, రేణిగుంట, తిరుపతి, పాకాల మీదుగా, మే 6,7,8,10,13,14,15తేదీల్లో ముంబై నుంచి నాగర్ కోయిల్‌కు బయలుదేరే నెంబర్ 16339ఎక్స్‌ప్రెస్‌ను గుంతకల్లు, గుత్తి, రేణిగుంట, తిరుపతి, పాకాల మీదుగా, మే 5,6,7,9,12, 13,14,16 తేదీల్లో నాగర్ కోయిల్ నుంచి ముంబైకు బయలుదేరే నెంబర్ 16340 ఎక్స్‌ప్రెస్‌ను తిరుపతి, రేణిగుంట, గుత్తి మీదుగా, మే 10,17తేదీల్లో కాచిగూడ నుంచి మధురైకు బయలుదేరే, మే 4,11తేదీల్లో మధురై చేరుతుంది.



# రైతులు వేసిన ఉచ్చులో చిక్కుకొన్న చిరుతపులి

## అధికారుల నిర్లక్ష్యంతో మృతి అంటూ నిరసనలు

**మదనపల్లె ఏప్రిల్ 16 ప్రభాతవార్త :** అడవి జంతువుల నుండి వ్యవసాయ పంట పొలాల సంరక్షణకోసం రైతులు వేసిన కంచె, వేటగాళ్ళు వేసిన ఉచ్చులో చిరుతపులి చిక్కుకొంది. గంటల తరబడి ఉచ్చులోనే చిరుతపులి కొట్టుమిట్టాడుతూ మృత్యువాత పడింది. సుమారు 7గంటల పాటు చిరుత ఉచ్చులోనే ఉండి ఆహారం, నీరు లేక మృత్యువాత పడిందని గ్రామస్థులు చెబుతున్నారు. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే చిరుత మృతి చెందిందని గ్రామస్థులు, సిపిఎం నాయకులు ఘటనా స్థలం వద్ద నిరసనలు వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలిలావున్నాయి. మదనపల్లె రూరల్ మండలం పొన్నూటి పాలెం వ్యవసాయ పొలాల వద్ద రైతులు వేసిన ఉచ్చులో బుధవారం తెల్లవారుజామున చిరుతపులి చిక్కుకొంది. హార్సిలీహిల్స్ నుంచి ఆహారం కోసం చిరుత ఈ ప్రాంతానికి వచ్చి ఉచ్చులో చిక్కుకొన్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ విషయాన్ని ఉదయాన్నే గ్రామస్థులుసంబంధిత అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. చిరుత చేసిన భీకరమైన గాండ్రింపులు, అరుపులతో గ్రామస్థులు భయాందోళన చెందారు. వెంటనే అటవీశాఖ అధికారులు అన్నమయ్య జిల్లా సబ్‌డిఎఫ్ శ్రీనివాసులు, ఫారెస్టు రెయింజ్ అధికారి జయప్రదరావు, డిఆర్ఓ మదన్‌మోహన్, ఎస్ఎస్ఓ సుధాకర్‌లు స్థానిక పోలీసులు, రెవెన్యూ, పశుసంవర్థకశాఖ అధికారులతో చిరుత చిక్కుకొన్న సంఘటన స్థలం వద్దకు వెళ్ళారు. ఉచ్చువద్ద నుంచి చిరుతను ప్రాణాలతో కాపాడేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. తిరుపతి నుంచి చిరుతను భంధించే నిపుణులు వచ్చినా కనీసం తన ప్రాణాలను కాపాడేందుకు ప్రయత్నాలు చేయలేదని పలువురు చెబుతున్నారు. తుపాకిలో మత్తు ఇంజక్షన్ ఇచ్చి స్పృహలోకి నింపాలని అధికారులు చేసిన ప్రయత్నం ఫలించలేదు. మత్తు ఇంజక్షన్ పంపకముందే ఉచ్చులో చిక్కుకొన్న చిరుత విలవిలలాడుతూ మృత్యువాతపడింది. చిరుత గంటల తరబడి ఉచ్చులో ఇరుక్కోవడం వల్ల దాహంతో విలవిలలాడి మృతి చెందిందని గ్రామస్థులు చెబుతున్నారు. మృతి చెందిన చిరుత నిండు గర్భిణీగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతిచెందిన చిరుత మృతదేహాన్ని ప్రత్యేకవాహనంలో మదనపల్లె అటవీశాఖ కార్యాలయానికి తీసుకువచ్చారు. అక్కడ నుంచి పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లెలోని వెటనరి ఆసుపత్రికి తీసుకువచ్చారు. పోస్టుమార్టం చేసిన డాక్టర్లు చిరుత కడుపులో రెండు పిల్లలు ఉన్నట్లు గుర్తించారు. చిరుత పిల్లలను కూడా పోస్టుమార్టంలో చిరుత కడుపులోనుంచి బయటకు తీశారు. సకాలంలో అటవీశాఖ అధికారులు చిరుతను ప్రాణాలతో కాపాడి ఉంటే చిరుతతో పాటు పిల్లలు కూడా సురక్షంగా ఉండేవన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే చిరుత ఘటనాస్థలంలోనే మృతి చెందిందని గ్రామస్థులతో పాటు సిపిఎం జిల్లాకార్యదర్శి శ్రీనివాసులు ఘటనా ప్రాంతంలో నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్బంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అటవీప్రాంతంలో సంచరిస్తున్న చిరుత ఉచ్చుకు చిక్కుకుంటే దానిని కాపాడడంలో అధికారుల వైఫల్యం కళ్ళకు కట్టినట్లు కనపడుతోందని ఆరోపించారు. చిరుతను కాపాడలేకపోయిన అధికారులు అదే చిరుత జనవాసాల్లోకి వచ్చి ఉంటే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇటీవల పొన్నేటిపాళెం, చీకలుబైలు తదితర ప్రాంతాల్లో చిరుతబారిన పడి గొర్రెలు, ఆవులు, మేకలు చనిపోయిన విషయం అధికారుల దృష్టికి వచ్చినా, చిరుత సంచారం ఉందని తెలిసినా ఏ మాత్రం చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి

## బిసి సంక్షేమ మంత్రి సవిత

**విజయవాడ,ఏప్రిల్16,ప్రభాతవార్తప్రతినిధి:** కందుకూరి వీరేశలింగం పంతులు సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి అని, సమాజంలోని దురాచారాలు, మూఢ విశ్వాసాలపై పోరాడిన విప్లవ యోధుడని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. స్త్రీ అభ్యున్నతికి, మహిళా విద్యకు విశేష కృషి చేశారన్నారు. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు వీరేశలింగం పంతులన్నారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాజమండ్రిలో 1848 ఏప్రిల్ 16న జన్మంచిన కందుకూరి వీరేశలింగం గొప్ప సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. స్త్రీ విద్యకు అధిక ప్రాధాన్యమిచ్చారని, బాలికలకు పాఠశాలను ప్రారంభించారని తెలిపారు.

అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడుతూ, అణగారిన పిల్లలను అగ్రవర్ణాల పిల్లలతో కలిపి ఉచితంగా విద్యాబోధన చేసేవారన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడుతూ, వితంతు పునర్వివాహాలను జరిపించారన్నారు.

తెలుగు సాహిత్యానికి కందుకూరి వీరేశలింగం పంతులు ఎనలేని సేవ చేశారని మంత్రి కొనియాడారు. యువజన సంఘాల స్థాపన కూడా వీరేశలింగం తోనే మొదలయిందన్నారు. సమాజ సేవ కోసం హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్తిని ఆ సంస్థకు రాసిచ్చారన్నారు. కందుకూరి వీరేశలింగం పంతులు 130 కి పైగా గ్రంథాలు రాశారన్నారు. వాటిలో రాజశేఖర చరిత్ర , సత్యరాజా పూర్వ దేశయాత్రలు ఎంతో ముఖ్యమైనవన్నారు. తెలుగు జాతి నవయుగ వైతాళికుడిగా కందూరి వీరేశలింగం పంతులు పేరుగాంచారన్నారు. కందుకూరి ఆశయ సాధనే లక్ష్యంగా అందరమూ కృషి చేద్దామన్నారు. నేటి యువతకు కందుకూరి వీరేశలింగం పంతులు మార్గదర్శులని, ఆయన ఆశయాలే వారికి లక్ష్యం కావాలని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

### మహిళల గ్రాండ్‌ప్రిక్స్‌లో..
## రెండో రోజూ దివ్య విజయ పరంపర



**న్యూఢిల్లీ:** పూణేలో జరిగిన ఎఫ్ఐడిఇ మహిళల గ్రాండ్ ప్రిక్స్‌లో రెండో రోజు ఐఎం దివ్య దేశ్‌ముఖ్ తన విజయ పరంపరను కొనసాగించింది. దివ్య మరియు చైనాకు చెందిన ఝు జైనర్ మాత్రమే నిర్ణయాత్మక మ్యాచ్‌లకు అర్హత సాధించారు. ఐదు ఆటల్లో మూడు డ్రాగా ముగిశాయి. గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక తమ ప్రత్యర్థులతో ఆడిన మ్యాచ్‌లో డ్రాగా ముగించారు. ఇటీవల ప్రపంచ ర్యాపిడ్ ఛాంపియన్‌గా నిలిచిన హంపి, జార్జియా గ్రాండ్ మాస్టర్ మెలియా సలోమ్‌ను ఓడించగా, హారిక ఐఎమ్ అలీనా కాష్లిన్‌స్కయాతో డ్రాగా ముగించారు. తెల్ల పావులతో ఆడుతున్న దివ్య, గ్రాండ్ మాస్టర్ వైశాలి రమేష్ బాబుపై విజయం సాధించడానికి కేవలం 26 ఎత్తుగడలు మాత్రమే అవసరం అయింది. మొత్తం భారతదేశ పోటీలో, దివ్య దూకుడుగా ఆడింది. 17వ మూవ్ నుండి 22వ మూవ్ వరకు వైశాలిపై ఒత్తిడి తెచ్చింది. డబ్ల్యూజిపి సిరీస్‌లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన వారు ఎఫ్ఐడిఇ ఉమెన్ క్యాండిడేట్స్ టోర్నమెంట్ 2026కి చేరుకుంటారు. ఇప్పటివరకు, రష్యాకు చెందిన అలెగ్జాండ్రా గోరియాచ్కినా 308 పాయింట్లతో గ్రాండ్ ప్రిక్స్ స్టాండింగ్స్‌లో అగ్రస్థానంలో ఉంది. పోటీలో ఉన్న భారతీయులలో, హంపి మహిళల గ్రాండ్ ప్రిక్స్ స్టాండింగ్స్‌లో రెండు ఈవెంట్ల నుండి 161 పాయింట్లతో ఆరో స్థానంలో ఉంది. హారిక (12వ స్థానం), దివ్య (14వ స్థానం) మరియు వైశాలి (18వ స్థానం) కూడా తమ ర్యాంకింగ్‌ను మెరుగుపరచుకోవడానికి పాయింట్లు సేకరించాలని చూస్తున్నారు.

### ఆస్ట్రేలియా పర్యటనకు భారత్ హాకీ
## అమ్మాయిల టీమ్ ఖరారు



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాలో పర్యటించేందుకు గాను భారత్ మహిళల హాకీ జట్టు ఖరారైంది. ఈ నెల 21 నుండి జరగనున్న ఈ మ్యాచ్‌కు 26 మంది సభ్యులతో కూడిన భారత్ బృందానికి సలీమా టెటె కెప్టెన్‌గా వ్యవహరించనుంది. ఈ జట్టులో తొలిసారి కొత్తగా ఐదుగురు ఆటగాళ్లకు చోటు దొరికింది. వీరిలో జ్యోతి సింగ్, సుజాత కుజుర్, అజ్మీనా కుజుర్, పూజా యాదవ్, మమిమా టెటె తొలిసారి భారత్ సీనియర్ హాకీ జట్టులోకి వచ్చారు.. బన్సారీ సోలంకి, అంజన డుంగ్‌డుంగ్, లాల్ థంట్లాంగే, సాక్షి శుక్లా, ఖైదెమ్ షిలీమ్ చాను, దీపి మోనికా టొప్పో, సోనమ్‌లను స్టాండ్ బై ప్లేయర్లుగా ఎంపికయ్యారు. ఈ నెల 21 నుండి మే 4వ తేదీ వరకూ జరిగే ఈ టోర్నమెంట్‌లో భారత్ జట్టు ఐదు మ్యాచ్‌లు ఆడనుంది. ఇక భారత్ మహిళల హాకీ జట్టులో సలీమా టెటె (కెప్టెన్), సవితా పూనియా, బిచ్చూ దేది ఖరబమ్ (గోల్ కీపర్లు), జ్యోతి సింగ్, ఇషికా చౌదరి, సుశీలా చాను, సుజాత కుజుర్, సుమన్ దేవి తోడమ్, జ్యోతి, అజ్మీరా కుజుర్, సాక్షి రాణా (డిఫెండర్లు), వైష్ణవి ఫాలేక, నేహా, షర్మిలా దేవి, మనీషా చౌహాన్ సునెలిటా టొప్పో, మహిమా టెటె, పూజా యాదవ్, లాల్‌రెమ్‌నియామి (మిడ్ ఫీల్డర్లు), నవనీత్ కౌర్, దీపికి, రుతుజా పిసాల్, ముంతాజ్ ఖాన్, బల్జీత్ కౌర్, దీపిక సారెంగ్, బ్యూటీ డుంగ్‌డుంగ్‌లు ఉన్నారు.

### కెరీర్ బెస్ట్ ర్యాంక్‌కు
## క్రాస్టో-కపిల జోడీ
### పడిపోయిన సింధు, లక్ష్యసేన్

**న్యూఢిల్లీ:** బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ ర్యాంకింగ్స్‌లో భారత్ మిక్స్‌డ్ డబుల్స్ జోడీ బెస్ట్ ర్యాంకుకు దూసుకొచ్చింది. ఫెడరేషన్ విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో తనీషా క్రాస్టో-ధ్రువ్ కపిల జంట కెరీర్‌లో అత్యుత్తమ 17వ స్థానానికి ఎగబాకింది. గత వారం జరిగిన 2025 బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో క్రాస్టో మరియు కపిల క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్న తర్వాత ఈ పరిణామం జరిగింది. దీంతో ఈ జంట తమ స్థానాన్ని ఒక స్థానం మెరుగు పరుచుకుని ఇప్పుడు 13 టోర్నమెంట్లలో 46,229 పాయింట్లతో ఉన్నారు. మరోవైపు గాయాల కారణంగా బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్‌కు దూరమైన భారత మహిళల డబుల్స్ జోడీ ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్, పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి తాజా ర్యాంకింగ్స్‌లో ఒక స్థానం పడిపోయారు. ట్రీసా-గాయత్రి ప్రపంచంలో 10వ స్థానంలో ఉండగా, సాత్విక్-చిరాగ్ ఇప్పుడు 11వ స్థానంలో ఉన్నారు. ఇక సింగిల్స్‌లో టాప్ 10లో భారత్ ప్లేయర్లు ఎవరూ లేకపోవడంతో, ప్రపంచంలో టాప్ 10లో స్థానం సంపాదించిన ఏకైక షట్లర్లుగా ట్రీసా-గాయత్రి జోడీ రికార్డు సాధించారు. నిజానికి, మొదటిసారి భారతదేశంలో అత్యధిక ర్యాంక్ పొందిన ముగ్గురు షట్లర్లు డబుల్స్‌లోనే ఉన్నారు. కాగా దేశం నుండి అత్యధిక ర్యాంక్ పొందిన సింగిల్స్ షట్లర్లు లక్ష్య సేన్ మరియు పివి సింధు, ఇద్దరూ పురుషులు మరియు మహిళల విభాగాలలో వరుసగా 18వ స్థానంలో ఉన్నారు. 2025 బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో సేన్ మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించడంతో రెండు స్థానాలు పడిపోయగా, రెండవ రౌండ్‌కు చేరుకున్న తర్వాత సింధు ఒక స్థానాన్ని వదులుకుంది. హెచ్ఎస్ ప్రణయ్ కూడా ఒక స్థానం దిగజారి ఇప్పుడు పురుషుల సింగిల్స్‌లో ప్రపంచ ర్యాంక్ 30లో ఉన్నాడు. అయితే యువ ప్రియాంషు రాజవత్ మరియు కిరణ్ జార్జ్ పురుషుల సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో సానుకూల పురోగతి సాధించారు. రాజావత్ రెండు స్థానాలు ఎగబాకి 36వ స్థానంలో ఉండగా, కిరణ్ ఒక స్థానం మెరుగుపరుచుకుని ఇప్పుడు 35వ స్థానంలో ఉన్నాడు.






## మారిన ఆట
### రికార్డులు తారుమారు
### ఐపిఎల్‌లో టాపర్స్ ఛేంజింగ్

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 18 సీజన్ రసవత్తరంగా సాగుతోంది. ఎవరూ ఊహించని జట్లు ఈ సీజన్‌లో దూసుకుపోతున్నాయి. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ ఐదు స్లార్లు ట్రోఫీ నెగ్గిన టీమ్స్ మాత్రం ఐపీఎల్ టేబుల్‌లో చివరికి చేరాయి. ఆయితే తాజాగా జరిగిన మ్యాచ్‌తో ఐపీఎల్ టాపర్స్ లిస్ట్‌లో పెనుమార్పులు వచ్చాయి. ఐపీఎల్ 2025లో నిన్నటి వరకు జరిగిన మ్యాచ్‌ల ప్రకారం చూసుకుంటే అత్యధిక వికెట్లు తీసిన జాబితాలో కొత్త ప్లేయర్స్ వచ్చి చేరారు. దీంతో పాటు ఎక్కువ పరుగులు, ఎక్కువ సిక్సర్స్, ఫోర్స్ కొట్టిన వారి జాబితాలో కూడా మార్పులు వచ్చాయి. అటువంటి వాటిలో ఐపీఎల్ 2025లో ఎక్కువ రన్స్ చేసిన వారి జాబితాలో ప్రస్తుతం లక్నో ప్లేయర్ నికోలస్ పురాన్ టాప్ రన్ స్కోరర్‌గా ఉన్నారు. 6 మ్యాచ్‌లలో 349 రన్స్, 215.43 స్ట్రైక్ రేట్‌లో టాప్‌లో ఉన్నాడు. అతని స్థిరమైన బ్యాటింగ్, కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 36 బంతుల్లో 87 చేసి నాటౌట్‌గా నిలవడం అతన్ని ఆరెంజ్ క్యాప్ రేసులో ముందంజలో ఉంచింది. ఇక 329 పరుగులతో గుజరాత్ టైటాన్స్ ప్లేయర్ సాయి సుదర్శన్ రెండో ప్లేస్‌లో ఉన్నాడు. ఇక 265 పరుగులతో లక్నో ప్లేయర్ మిచెల్‌మార్ష్ 3వ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. ఆ తర్వాతి ర్యాంకుల్లో సన్‌రైజర్స్ ప్లేయర్ హెడ్ ఉండగా, తాజా మ్యాచ్‌లో పంజాబ్‌పై 40 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేయర్ అభిషేక్ శర్మ రన్‌స్కోరర్స్ లిస్ట్‌లో పైకి దూసుకొచ్చాడు. ఇక ఈ సీజన్‌లో అత్యధిక వికెట్లు తీసిన వారి జీబితా చూసుకుంటే ఐపీఎల్ పాయింట్ల పట్టికలో లాస్ట్ ప్లేస్‌లో ఉన్న చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్ నూర్ అహ్మద్ ఎక్కువ వికెట్లు తీసిన జాబితాలో మాత్రం ముందున్నాడు. ఈ సీజన్‌లో ఆడిన ఆరు మ్యాచుల్లో 12 వికెట్లు తీసిన నూర్ అహ్మద్ టాప్ ప్లేస్‌లోకి వచ్చాడు. తర్వాత 11 వికెట్లతో లక్నో ప్లేయర్ శార్దూల్ ఠాకూర్ రెండో ప్లేస్‌లో ఉండగా, 10 వికెట్లతో గుజరాత్ ప్లేయర్ ప్రదీప్ కృష్ణ 3వ స్థానంలో ఉన్నాడు. కాగా ఈ సీజన్‌లో అత్యధిక సిక్సర్ కొట్టిన జాబితాను చూసుకుంటే ఇందులోనూ టాప్ స్కోరర్ నికోలస్ పూరన్ ఏ టాప్‌లో ఉన్నాడు. ఈ సీజన్ మొత్తం పూరన్ 31 సిక్సర్లు కొట్టాడు. ఇక రెండో ప్లేస్‌లో పంజాబ్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ ఉన్నాడు.

ఇతను ఈ సీజన్ మొత్తంలో ఇప్పటి వరకు 20 సిక్సర్స్ కొట్టాడు. ఆ తర్వాత స్థానంలో 15 సిక్సర్లతో లక్నో ప్లేయర్ మిచేల్ మార్ష్ ఉన్నాడు. ఇక ఐపీఎల్ 2025లో ఎక్కువ బౌండరీలు కొట్టిన వారి జాబితా చూసుకుంటే. ఈ కేటగిరీలో గుజరాత్ ప్లేయర్ సాయి సుదర్శన్ టాప్‌లో ఉన్నారు. ఇతను ఈ సీజన్ మొత్తంలో 31 బౌండరీలు కొట్టాడు. ఆ తర్వాత 30 బౌండరీలతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు చెందిన ట్రావిస్ హెడ్ రెండో ప్లేస్ లో ఉన్నాడు. ఇక 28 బౌండరీలతో లక్నో ప్లేయర్ మిచేల్ మార్ష్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.

### వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయింగ్‌లో..
## బంగ్లా హ్యాట్రిక్ విజయం
### 34 పరుగుల తేడాతో స్కాట్లాండ్ ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల వన్డే ప్రపంచ కప్ క్వాలిఫయింగ్ టోర్నమెంట్‌లో బంగ్లాదేశ్ జట్టు హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసింది. లాహోర్‌లో స్కాట్లాండ్‌తో జరిగిన పోరులో బంగ్లాదేశ్ 34 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బంగ్లాదేశ్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 276 పరుగులు చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, కెప్టెన్ నిగార్ సుల్తానా 59 బంతుల్లో 83 పరుగులు, 11 ఫోర్లుతో అజేయ అర్ధ శతకం చేసి



ఆకట్టుకుంది. ఇక మిగిలిన బ్యాటర్లు ఫర్జాన 57 పరుగులు, 6 ఫోర్లు, షర్మిన్ అక్తర్ 57 పరుగులు, 7 ఫోర్లు కొట్టి హాఫ్ సెంచరీలతో పరుగుల వరద పారించారు. స్కాట్లాండ్ బౌలర్లలో క్యాథరిన్ బ్రైస్ 2 వికెట్లు పడగొట్టింది. అనంతరం 277 పరుగుల లక్ష్య ఛేదనలో స్కాట్లాండ్ మహిళల జట్టు పట్టుదలతో పోరాట పటిమను ప్రదర్శించింది. అయినా ఓటమి తప్పలేదు. స్కాట్లాండ్ మహిళల జట్టు 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 242 పరుగులకే పరిమితమై ఆటను ముగించింది. ప్రియనాజ్ 63 బంతుల్లో 61 పరుగులు, 7 ఫోర్లు, రాచెల్ 73 బంతుల్లో 61 పరుగులు, 5 ఫోర్లుతో నాటౌట్‌గా రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో నహిదా 4 వికెట్లు, జన్నతుల్ 2 వికెట్లు తీశారు. కాగా.ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన బంగ్లాదేశ్ 6 పాయింట్లతో పట్టిక అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇదే టోర్నమెంట్‌కు సంబంధించి జరిగిన మరో మ్యాచ్‌లో ఐర్లాండ్ 46 పరుగుల తేడాతో థాయ్‌లాండ్ జట్టుపై గెలుపొందింది.

## వాణిజ్యం

# చైనాపై 245% అమెరికా సుంకాలు!



**వాషింగ్టన్, ఏప్రిల్ 16:** అమెరికా-చైనా మధ్య వాణిజ్యపరంగా తీవ్రస్థాయి ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ తరుణంలో చైనాకు చెందిన కొన్ని ఉత్పత్తులపై యూఎస్ సుంకాలను 245 శాతం పెంచే అవకాశాలున్నట్లు వార్తలు వస్తున్నాయి. చైనా ప్రతీకార చర్యల ఫలితంగా ఆ దేశ ఉత్పత్తులు ఆ స్థాయి వరకు సుంకాన్ని ఎదుర్కోవచ్చని వైట్ హౌస్ ఫ్యాక్ట్ షీట్‌ను ఉటంకించాయి. అయితే ఇంత భారీగా టారిఫ్‌ల పెంపు ఉన్నప్పుడు ట్రంప్ మీడియా ఎదుట ప్రకటన చేస్తుంటారు. అయితే ఈసారి అలాంటి హడావుడి ఏదీ కనిపించ లేదు. అమెరికా 145 శాతం నుంచి 245 శాతానికి నిజంగానే సుంకాలు పెంచిందా లేక టైపింగ్ తప్పిదమా..? పలువురు నెటిజన్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తాజాగా వస్తోన్న వార్తలపై డ్రాగన్ స్పందించింది. అసలు సుంకాలు ఎంత అనే విషయాన్ని అమెరికానే అడగాలని విదేశాంగ శాఖ కౌంటర్ ఇచ్చింది. వాణిజ్య యుద్ధంలో విజేతలు ఉండరు. మా దేశం ఇలాంటి యుద్ధాలు చేయాలని కోరుకోవడం లేదు. అలాగే వాటికి భయపడటం లేదు అని తేల్చిచెప్పింది. ఇప్పటికే అమెరికా నుంచి దిగుమతి అవుతోన్న ఉత్పత్తులపై చైనా 125 శాతం సుంకం విధించిన సంగతి తెలిసిందే. ఇకనుంచి యూఎస్ వేసే టారిఫ్‌లను తాము పట్టించుకోబోమని స్పష్టం చేసిన విషయం విదితమే. ఇదంతా ఒకనంబర్ గేమ్‌గా అభి వర్ణించిన చైనా.. ఈ తతంగమంతాఆచరణాత్మక ప్రాముఖ్యత లేనిదని, దీర్ఘకాలంలో రెండు దేశాలపైనా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని చెప్పింది.

### లగ్జరీ బ్రాండ్ల మోసాన్ని బయటపెట్టిన చైనీయులు..

**చైనా, ఏప్రిల్ 16:** ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం రోజు రోజుకీ తారాస్థాయికి చేరుతోంది. ఒక దేశంపై మరో దేశం భారీగా సుంకాలు విధించుకుంటూ తగ్గేదేలే అంటున్నాయి. అయితే తయారీ రంగానికి పెద్దన్నగా ఉన్న చైనా నుంచి అమెరికన్లకు పెద్ద ఎత్తున వస్తువులు ఎగుమతి అవుతాయి. ఈ క్రమంలో సోషల్ మీడియాలో అమెరికా బ్రాండ్లపై చైనా జోరుగా ట్రోల్స్ చేస్తోంది. ప్రస్తుతం ఈ ట్రోల్స్ నెట్టింట విపరీతంగా వైరల్ అవుతోన్నాయి. టారిఫ్‌లు పెంచడంతో ధరలు కూడా భారీగా పెరుగుతాయి. తక్కువ ధరకు లభించే వస్తువు కూడా రెట్టింపు ధర చెల్లించి కొనాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ నేపథ్యంలోనే చైనీయులు అమెరికన్ బ్రాండ్ల ధరల అసలు మతలబుని బయటపెడుతున్నారు. చైనాలో తక్కువ ధరకే లగ్జరీ వస్తువులు తయారవుతున్నాయని, కానీ అమెరికాలో అవే వస్తువులు



ఖరీదైన ధరలకు అమ్ముడవుతున్నాయని వెల్లడిస్తున్నారు. ఉదాహరణకు వెయ్యి డాలర్ల విలువైన వస్తువు అమెరికాలో 38వేల డాలర్లకు అమ్ముడవుతోందని పేర్కొన్నారు. ఈ విషయంపై చైనీయులు పలు విడియోలు రూపొందించారు. అలాగే ట్రంప్ నినాదం 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్'ని వ్యంగ్యంగా చూపిస్తూ విడియోలు చేస్తున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 16:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన మన సూచీలు.. తర్వాత రాణించాయి. బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీలను ముందుకు నడిపించాయి. దేశీయంగా రిటైల్ ద్రవ్యోల్బణం ఆరేళ్ల కనిష్ఠానికి చేరడంతో ముున్ముందు ఆర్‌బీఐ రెపో రేటును మరింత తగ్గించొచ్చన్న అంచనాలు బ్యాంక్ స్టాక్స్ రాణించడానికి కారణమయ్యాయి. మరో వైపు అమెరికా-చైనా వాణిజ్యంపై అనిశ్చితి నెలకొనడంతో ఇతర ఆసియా మార్కెట్లు మాత్రం నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 76,996.78 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై, తర్వాత ఫ్లాట్‌గానే కదలాడింది. ఇంట్రాడేలో 77,110.23 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచి, చివరికి 309.40 పాయింట్ల లాభంతో 7,044.29 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 119.05 పాయింట్ల లాభంలో 23,447.60 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.67గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, యాక్సిస్



బ్యాంక్, అదానీ పోర్ట్స్, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్ టెల్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మారుతీ సుజుకీ, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టీ, ఎన్టీపీసీ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ధర మరింత పెరిగింది. ఔన్సు 3,300 ఔన్సు డాలర్లు దాటి 3,317 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

### బోయింగ్‌పై చైనా నిర్ణయం భారత్‌కు మేలు?

**ముంబై, ఏప్రిల్ 16:** బోయింగ్ విమానాల డెలివరీలను స్వీకరించకూడదంటూ తమ దేశ సంస్థలను చైనా ఆదేశించడం భారత్‌కు కలిసొచ్చేలా ఉంది. ఇప్పటికే పంపిణీ వ్యవస్థల్లోని ఇబ్బందుల వల్ల భారత్‌లోని వైమానిక రంగ సంస్థలు విమానాల కొరతతో ఇబ్బందిపడుతున్న వేళ.. బీజింగ్ నిర్ణయం సరికొత్త ఆశలు రేపుతోంది. ప్రస్తుతం చైనా సంస్థలు 100 బోయింగ్ బీ737 మ్యాక్స్ విమానాల డెలివరీల కోసం ఎదురుచూస్తున్నాయి. ఇదే మోడల్‌ను భారత్‌కు చెందిన ఎయిర్ ఇండియా, ఆకాశ్ ఎయిర్ సంస్థలు ఇప్పటికే ఆర్డర్లు ఇచ్చాయి. వీటితోపాటు 11 బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్లను కూడా ఎయిర్ ఇండియా ఇప్పటికే ఆర్డర్ పెట్టింది. ఈ నేపథ్యంలో చైనాకు డెలివరీకి సిద్ధమైన వాటిల్లో కొన్ని విమానాలు భారత్‌లోని కస్టమర్లకు మళ్లించవచ్చని వైమానిక రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గతేడాది కూడా బోయింగ్ విషయంలో ఇలానే జరిగింది. ఒకరికని తయారుచేసిన రెండు విమానాలను చివరికి ఎయిర్ ఇండియా, ఆకాశ్‌లకు డెలివరీ చేయాల్సి వచ్చిందన్నారు. ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థ మొత్తం గతేడాది 25బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలను కొనుగోలు చేసింది. మరో 25 విమానాల కోసం షెడ్యూల్ చేసింది. తాజాగా అమెరికాచైనా ట్రేడ్ వార్ నేపథ్యంలో అదనపు డెలివరీలను భారతీయ సంస్థలు పొందే అవకాశం ఉంది. ఇక ఇప్పటికే చైనా కోసం మ్యాక్స్ విమానాలను ఉత్పత్తి చేసేందుకు సియాటెల్‌లో అసెంబ్లీ యూనిట్‌లో ఏర్పాటుచేసిన అదనపు సామర్థ్యం మొత్తం నిరుపయోగంగా మిగిలిపోనుంది. ఈ నేపథ్యంలో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ్ సంస్థలు చైనా కోసం తయారుచేసిన విమానాలను, ఈ సంస్థలు ప్రత్యేకంగా ఆర్డర్ చేసిన లోహ విహంగాలను అందు కోనున్నాయి. మరోవైపు బోయింగ్‌కు ప్రత్యర్థి అయిన ఎయిర్‌బస్ సంస్థ రెండు అసెంబ్లింగ్ లైన్లను నిర్వహిస్తోంది. వీటిల్లో ఏ320 రకాలను నిర్మిస్తోంది. ఈ నేపథ్యంలో తమకు విమానాల డెలివరీలను పెంచాలని బీజింగ్ ఈ సంస్థను కోరనుంది. ఇంతకాలం బోయింగ్ విమానాల డెలివరీల్లో జాప్యం ఆకాశ్ ఎయిర్‌పై ప్రతికూల ప్రభావం చూపిస్తోంది. ఆ సంస్థ ప్రస్తుతం, తమ సమీప భవిష్యత్తు అవసరాలకు మించి పైలట్లను నియమించుకొంది. దీంతో కొంత మేరకు సిబ్బందికి పని లేకుండా పోతోంది. ఇక ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ్ సంస్థలకు అదనపు విమానాలను కొనుగోలు చేయగల ఆర్థిక సామర్థ్యం ఉంది.



### ఎన్‌సిఎస్ పోర్టల్‌తో స్విగ్గీ జోడి..

**ముంబై, ఏప్రిల్ 16:** దేశంలోనే అతి పెద్ద ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫాంలలో ఒకటైన స్విగ్గీతో కేంద్రకార్మిక, ఉపాధిమంత్రిత్వ శాఖ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యాల ద్వారా ఉపాధి అవకాశాలను బలోపేతం చేసే విస్తృత చొరవలో భాగంగా ఈ అవగాహనా ఒప్పందం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా 500కి పైగా నగరాల్లో స్విగ్గీ సేవలు అందిస్తుంది. పలు రంగాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధిని సృష్టించడంలో స్విగ్గీ కీలక పాత్ర పోషిస్తోంది. దాదాపు 5 కోట్ల ఉద్యోగాలు ఈ ప్లాట్‌ఫామ్ అందిస్తుంది. లేబర్ మార్కెట్‌లో డిమాండ్, సరఫరా మధ్య అంతరాన్ని తగ్గించడానికి మంత్రిత్వ శాఖ ప్రైవేట్ ఏజెన్సీలతో కుదుర్చు కుంటున్న ఒప్పందాల శ్రేణిలో భాగంగా ఈ అవగాహన ఒప్పందం చేసుకుంది. దీనిపై కేంద్ర కార్మిక, పర్యావరణ మంత్రి మన్సుఖ్ మాండవీయ మాట్లాడుతూ, నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్ ఉద్యోగార్థులకు సింగిల్‌విండో వ్యవస్థగా అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుతం శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న 31 కోట్లకుపైగా వ్యక్తుల డేటా ఇందులో ఉంది. కంపెనీల యజమానులు బాహ్యంగా ఉద్యోగ ప్రకటనలు చేయాల్సిన అవసరం లేకుండా లేబర్ కోసం ఇందులో నేరుగా ఎంపికలు చేసుకునే వెసులుబాటు కల్పిస్తుంది. ఎన్‌సిఎస్ పోర్టల్ నియామక ప్రక్రియను క్రమబద్ధీకరిస్తుంది. నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలకు సమగ్ర వేదికగా పనిచేస్తుందని మంత్రి మాండవీయ పేర్కొన్నారు. ఆయా కంపెనీల యజమానులు ఎన్‌సిఎల్ పోర్టల్‌ను యాక్సెస్ చేయవచ్చు. తద్వారా వారికి అవసరమైన అర్హతకలిగిన అభ్యర్థులను తక్షణమే గుర్తించడానికి అవకాశంఉంటుంది. ఇది దేశంలో ఉద్యోగ ఎంపికలు, నియామకాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకువస్తుందని ఆయన అన్నారు. రాబోయే రెండు మూడు సంవత్సరాలలో స్విగ్గీ ఒక్కటే 10నుంచి 12లక్షల కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుందని అంచనా వేశారు.




ఇలాంటి అవగాహన ఒప్పందాలపై సంతకం చేయడానికి మరిన్ని సంస్థలు సిద్ధంగా ఉన్నాయన్నారు. దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఎన్‌సిఎస్‌పోర్టల్ ప్రముఖ వేదికగా మారుతుందని, లక్షలాదిమంది యువతకు ఉపాధిని అందిస్తూనే యజమానులు తమ శ్రామికశక్తి అవసరాలను తీర్చడంలో ఈ పోర్టల్ సహాయపడుతుందని మంత్రి మాండవీయ తెలిపారు.

### 'ఎక్స్'కు పోటీగా ఓపెన్‌ఏఐ సోషల్ మీడియా..

**వాషింగ్టన్, ఏప్రిల్ 16:** చాట్‌జీపీటీ మాతృ సంస్థ ఓపెన్‌ఏఐ త్వరలో సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌ను తీసుకురావాలని చూస్తోంది. ఎక్స్ లాంటి సామాజిక మాధ్యమ వేదికను పరిచయం చేయాలని చూస్తోందని సమాచారం. దీనికోసం ఇప్పటికే కసరత్తులు మొదలయ్యాయి. సంబంధిత వ్యక్తులు ఈ విషయాన్ని వెల్లడించినట్లు పలు మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఓపెన్‌ఏఐ కొత్త సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ ఇంకా అభివృద్ధి దశలోనే ఉందని తెలుస్తోంది. కంపెనీ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ ఈ ప్రాజెక్ట్ కోసం బయటివ్యక్తుల నుంచి అభిప్రాయాల్ని ప్రైవేట్‌గా కోరుతున్నట్లు సమాచారం. అయితే ఈ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌ను స్వతంత్రంగా తీసుకొస్తారా? లేదా చాట్‌జీపీటీలో విలీనం చేస్తారా? అనే విషయం తెలియలేదు.



శామ్ ఆల్ట్‌మన్, ఎలాన్ మస్క్‌ల మధ్య గత కొంతకాలంగా విభేదాలు ఉన్న సంగతి తెలిసిందే. లాభాపేక్ష లేని సంస్థను తీర్చిదిద్దుతామని చెప్పి మాట తప్పారంటూ శామ్ ఆల్ట్‌మన్‌పై విమర్శలు చేసిన మస్క్, ఈ వ్యవహారంలో దావా కూడా వేశారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌కు పోటీగా కొత్త వేదికను తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.